అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
శనివారం 06-4-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 | సంచిక : 96 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

పేద మహిళలకు ఏటా రూ. లక్ష
రైతులకు కనీస మద్దతు ధర



- ఉపాధి హామీ రోజువారి వేతనం రూ.400కు పెంపు
- యువతకు 30 లక్షల ఉద్యోగాల కల్పన
- రూ.5 వేల కోట్లతో యువతకు స్టార్టప్ ఫండ్
- అగ్నివీర్ పథకం రద్దు
- రైల్వేల ప్రయివేటీకరణ నిలిపివేత
- రైల్వే చార్జీల తగ్గింపు, వృద్ధులకు రాయితీ
- పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపు : కాంగ్రెస్ న్యాయ్‌పత్ర-2024 ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల

3లో..

నేడు కాంగ్రెస్ భారీ బహిరంగ సభ

- పది లక్షల మందితో తుక్కుగూడ జన జాతర
- ఐదుగ్యారంటీలతో దేశ ప్రజలకు భరోసా 13లో..



కవితపై సీబీఐ
విచారణకు రౌస్ అవెన్యూ కోర్టు అనుమతి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ప్రశ్నించేందుకు అనుమతి కోరుతూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో సీబీఐ పిటిషన్ దాఖలు చేయగా.. అందుకు న్యాయస్థానం సమ్మతించింది. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా కవిత తీహార్ జైలులో ఉన్నందున ఆమెను ప్రశ్నించే ఒక రోజు ముందు జైలు అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించింది. ప్రశ్నించే సమయంలో ...6లో



'హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం ఐపీఎల్ మ్యాచ్‌లో సీఎం రేవంత్ రెడ్డి నటుడు వెంకటేష్ పలకరింపు'

పోలింగ్ శాతాన్ని పెంచండి
గతంలో తక్కువ పోలింగ్ నమోదైన 266 స్థానాల గుర్తింపు

- ప్రత్యేక చర్యలతో ఓటింగ్ శాతం పెంచాలని నిర్దేశం




న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని మరింత పెంచేందుకు కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే గత లోక్‌సభ ఎన్నికల్లో తక్కువ ఓటింగ్ నమోదైన 266 స్థానాలను గుర్తించింది. తెలంగాణ సహా ఆయా రాష్ట్రాల్లోనూ జాతీయ సగటు (67.40) కంటే తక్కువ పోలింగ్ నమోదైంది. దీంతో ఈసారి అక్కడ ఓట్ల శాతాన్ని పెంచడమే లక్ష్యంగా ఈసీ ముందడుగు వేస్తోంది. సంబంధిత నియోజకవర్గాల సిబ్బందితో శుక్రవారం ఢిల్లీలో సమావేశమైన ఈసీ అధికారులు.. ఓటరు భాగస్వామ్యాన్ని పెంచేందుకు వ్యూహరచన చేశారు. 2019లో తెలంగాణ, బీహార్, ఉత్తర్‌ప్రదేశ్, ఢిల్లీ, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, గుజరాత్, పంజాబ్, రాజస్థాన్, జమ్మూ-కశ్మీర్, ఝార్ఖండ్‌లో పోలింగ్ శాతం.. జాతీయ సగటు 67.40 శాతంతో పోలిస్తే తక్కువగా నమోదైంది. మొత్తం 266 నియోజక వర్గాల్లో తక్కువ ఓటింగ్ నమోదు కాగా.. వాటిలో 215 గ్రామీణ, 51 పట్టణ ప్రాంత స్థానాలు ...13లో

తెరపై కాషాయం
సినిమాలే ప్రచారాస్త్రాలు

కొన్ని రోజుల్లో లోక్‌సభ ఎన్నికలు ప్రారంభం కానున్నాయి. అధికారంలో ఉన్న పార్టీ.. ప్రజలకు ఏం చేసిందో, ఏమి చేయబోతుందో చెప్పి, మ్యానిఫెస్టోలో హామీల ఆధారంగా ప్రజల ఓట్లను పొందే ప్రయత్నం చేయాలి. కానీ బీజేపీ ఇందుకు పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తున్నది. విద్వేషాన్ని, విషాన్ని చిమ్మే చలనచిత్రాలపై ఆధారపడుతున్నది. తనకు ప్రధాన ఆయుధమైన 'హిందూత్వ' అంశానికి 'జాతీయత' అనే భావోద్వేగాన్ని ముడిపెట్టి, చరిత్రను, వాస్తవాలను వక్రీకరిస్తూ సినిమాలను నిర్మించి ప్రజల్లోకి ఒదులుతున్నది.

- బీజేపీ నాయకులు, సంబంధిత వ్యాపారుల ఫండింగ్
- విషం చిమ్ముతున్న 'హిందూత్వ' చిత్రాలు
- కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం యాక్టింగ్ కూడా వారే
- ప్రజల మెదళ్లలో విష బీజాలు నాటే ప్రయత్నాలు
- లోక్‌సభ ఎన్నికల్లో లబ్ది పొందే కుయుక్తులు
- వివాదాస్పద అంశాలే ముడిసరుకుగా సినిమాలు
- అలాంటి సినిమాలకు బీజేపీ ప్రభుత్వాల ప్రచారాలు.. రాయితీలు



న్యూఢిల్లీ : బీజేపీ ప్రాయోజిత వివాదాస్పద చిత్రాలు గత 2019 లోక్‌సభ ఎన్నికల ముందు నుంచీ ఉన్నాయి. 2021 నుంచి ఈ ట్రెండ్ మరింత ఎక్కువైంది. ఈ చిత్రాలకు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, యాక్టింగ్‌తో పాటు నిధులను సమకూర్చి నిర్మాతలుగా మారుతున్నదీ బీజేపీ, దాని అనుకూల నాయకులే కావటం గమనార్హం. దేశంలోని అన్ని సమస్యలకు కాంగ్రెస్, లెఫ్ట్ వంటి పార్టీలు, వాటి అనుబంధ సంఘాలే కారకులుగా, విలన్లుగా చూపించి.. బీజేపీని పరోక్షంగా 'హీరో'గా చిత్రీకరిస్తున్నాయి ఈ వివాదాస్పద ...6లో

కష్టజీవుల గొంతుకనవుతా
పోరాడే చేతికే ఓటు ఆయుధం ఇవ్వండి

ఆమరణ నిరాహార దీక్ష చేసైనా మూసీని శుద్ధి చేయిస్తా : భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్

నవతెలంగాణ-నకిరేకల్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే వారి చేతికే ఆయుధం ఇవ్వాలని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్ ప్రజలను కోరారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణ కేంద్రంలోని నర్రా రాఘవరెడ్డి భవనంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థుల చరిత్రను చూసి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇతర పార్టీలకు చెందిన అభ్యర్థులు డబ్బు విషయంలో మెరిట్‌గా ఉంటారని, సీపీఐ(ఎం) అభ్యర్థిగా తాను నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై అవగాహనతోపాటు వాటి పరిష్కారం కోసం పోరాడేతత్వంలో మెరిట్‌గా ఉంటానని అన్నారు. 35 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ప్రజాసమస్యలపై పనిచేసిన అనుభవం తనకుందని తెలిపారు. తనను గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం లో దశాబ్దాలుగా ఇరిగేషన్ సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. ప్రభుత్వాలు



మాట్లాడుతున్న ఎండీ. జహంగీర్

మారినా.. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పనులు మాత్రం ముందుకు సాగడం లేదన్నారు. జిల్లాకు చెందిన మంత్రి కోమటిరెడ్డి బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును పూర్తి చేస్తామంటున్నారు కానీ.. ఎప్పటిలోగా చేస్తారో చెప్పగలరా అని ప్రశ్నించారు. పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఎందుకు పెండింగ్‌లో ఉందో చెప్పాలన్నారు. జనగామ దేవాదుల కాలువ నిర్మాణం 30 ఏండ్లు గడుస్తున్నా పూర్తి కాలేదన్నారు. 23 ఏండ్లు గడుస్తున్నా బస్వాపూర్ ప్రాజెక్టు పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలేరు గంధమల్ల ప్రాజెక్టు ఎటు పోయిందని ప్రశ్నించారు. పరిశ్రమల కాలుష్యంతో ...3లో



అమెరికాలో భూకంపం
వణికిన భవనాలు

- న్యూజెర్సీలో రిక్టర్ స్కేల్‌పై 4.8 తీవ్రతగా నమోదు

వాషింగ్టన్: అమెరికా లో భూకంపం సంభవించింది. స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం 10.30 గంటలకు న్యూజెర్సీ లో రిక్టర్ స్కేలుపై 4.8 తీవ్రతతో భూమి కంపించినట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. పొరుగున ఉన్న న్యూయార్క్ నూ ప్రకంపనలు తాకినట్లు తెలిపింది. న్యూజెర్సీలోని వైట్‌హౌస్ స్టేషన్‌కు 7 కిలోమీటర్ల దూరంలో భూఉపరితలానికి 4.6 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. ఈ ప్రాంతంలో భూకంపాలు అరుదని యూఎస్‌జీఎస్ పేర్కొంది. న్యూయార్క్‌లోని బ్రూక్లిన్‌లో భవనాలు కంపించాయని ఓ వార్తాసంస్థ పేర్కొంది.

సర్కారు అసమర్థత వల్లే కరువు
పంటలు ఎండుతున్నయ్..గొంతులు తడారుతున్నాయ్

- తొండిపెట్టి కొద్దిపాటి రైతులకే సాయం
- తప్పించుకుందామంటే.. మీ వీపులు విమానం మోతమోగిస్తరు
- చేనేతలకు క్షమాపణలు చెప్పాలే.. లేకుంటే వారితో చెప్పుదెబ్బలు తప్పవు
- ఎన్నికల తరువాత 10వేల మందితో మేడిగడ్డ ముట్టడి : ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆగ్రహం
- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎండిన పంటల పరిశీలన



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / సిరిసిల్ల / బోయిన్‌పల్లి

'నిండు జలాలతో కళకళలాడిన రాష్ట్రంలో ఎందుకు ఈ పరిస్థితులు వచ్చినయ్? కాంగ్రెస్ ప్రభుత్వం తెలివి తక్కువ, అసమర్థ, అవివేక, చవట విధానాల వల్ల ఈ దరిద్రం వచ్చింది. 2014కు ముందు తెలంగాణలో ఏ గోస, ఏ ఏడుపు, ఏ బాధ, ఏ ...13లో

నేనే చెబుతా.. 6లో..

కేసీఆర్ వ్యాఖ్యలపై దర్యాప్తు అధికారుల దృష్టి

ఫోన్‌ట్యాపింగ్‌లో రెండోరోజూ రాధాకిషన్‌రావు విచారణ

తొలితరం న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ కన్నుమూత
సంతాపం తెలిపిన సీఎం రేవంత్, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, తదితరులు



(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలుగు ప్రజలందరికీ సుపరిచితులైన తొలి తరం న్యూస్ రీడర్‌గా శాంతి స్వరూప్ తుదిశ్వాస విడిచారు. రెండు రోజుల క్రితం గుండెపోటుకు గురైన ఆయన్ను హైదరాబాద్ యశోదా ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం ఉదయం ఆయన ...6లో

ఏడోసారి వడ్డీ రేట్లు యథాతథం

రెపోరేటు 6.5 శాతంగా కొనసాగింపు

ఆర్బీఐ ఎంపీసీ భేటీలో నిర్ణయం 6లో..

త్వరలో నేతన్న భరోసా
వారి దీర్ఘకాలిక ప్రయోజనాలే లక్ష్యం ప్రభుత్వ ఆర్డర్లన్నీ టెస్కో ద్వారానే...

- బతుకమ్మ చీరలకు నిధులివ్వని బీఆర్ఎస్ సర్కార్
- 30 శాతం బోగస్ సొసైటీలకే బిల్లులు చెల్లింపు
- గత నవంబర్ నాటికే రూ.488 కోట్ల బకాయిలు
- ప్రాథమిక విచారణలో గత ప్రభుత్వ నిర్వాకాలు వెలుగులోకి..

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

నేత కార్మికుల స్వయం సమృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 'నేతన్న భరోసా' అనే కొత్త విధానానికి రూపకల్పన చేస్తున్నది. చేనేత, మరమగ్గాల కార్మికులకు దీర్ఘకాలిక లబ్ది చేకూరేలా కొత్త పథకం ఉండాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ఇప్పటికే అధికారుల్ని ఆదేశించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఏర్పాటు, హ్యాండ్లూమ్ పార్క్ పునరుద్ధరణ, కొత్త పవర్ లూమ్ క్లస్టర్ల అభివృద్ధి, మైక్రో హ్యాండ్లూమ్ క్లస్టర్స్ ఏర్పాటు, నేషనల్ సెంటర్ ఫర్ డిజైన్స్ ఏర్పాటు, స్టేట్ టెక్నికల్ టెక్స్‌టైల్ పాలసీ తీసుకురావాలని భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ పథకాలను ఈ కొత్త విధానానికి అనుసంధానం చేస్తూ, పాత బకాయిలు కూడా వసూలు చేసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో బతుకమ్మ చీరల పథకాన్ని వ్యాపారంగా మార్చిందనే అభిప్రాయం ఉంది. ఈ వ్యాపారంలో 2023 నవంబర్ నాటికే దాదాపు రూ.488.38 కోట్లు బకాయిలను టెస్కోకు చెల్లించాల్సి ఉంది. వీటిలో గత ఏడాది అక్టోబర్‌లో పంపిణీ చేసిన బతుకమ్మ చీరలకు సంబంధించి రూ. 351.52 కోట్ల బకాయిలు కూడా ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం




అధికారంలోకి రాగానే గడిచిన మూడు నెలల్లో సమగ్ర శిక్షా అభియాన్ యూనిఫామ్స్ సరఫరా కోసం దాదాపు రూ. 47 కోట్లు అడ్వాన్సుగా చెల్లించింది. నూలు కొనుగోలు, సైజింగ్‌కు అవసరమైన నిధులు విడుదల చేసింది. మాక్స్, ఎస్ఎస్ఐ యూనిట్లు, సైజింగ్ యూనిట్లకు అడ్వాన్సులు చెల్లించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేనేత సహకార సంఘాలను విస్మరించి మాక్స్ సహకార సంఘాలను ప్రోత్సహించిన విషయం తెలిసిందే. దీనివల్ల అసలైన కార్మికులకు లబ్ధి చేకూరలేదనీ,. వ్యాపారులు, దళారుల జోక్యం మితిమీరిందనే ఆరోపణలు వెల్లువెత్తాయి. రాష్ట్రంలో 393 చేనేత సహకార సంఘాలు ఉంటే, కేవలం 105 చేనేత సహకార సంఘాలకు మాత్రమే పని కల్పించినట్టు ప్రస్తుత ప్రభుత్వ విచారణలో వెల్లడైంది. ఇందుకు భిన్నంగా అన్ని చేనేత సంఘాలకు పనికల్పించాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు దాదాపు రూ. 53 కోట్ల విలువైన వస్త్రాలను కొనుగోలు చేసి, గతంలో చేనేత సహకార సంఘాలకు పెండింగ్‌లో ఉన్న రూ.8.81 కోట్ల బకాయిలను కూడా విడుదల చేశారు. అన్ని ప్రభుత్వ శాఖలు టెస్కో ద్వారానే వస్త్రాలు కొనుగోలు చేయాలని పేర్కొంటూ మార్చి 11వ తేదీ జీవో నెం.1 ని ...6లో

సంక్షోభంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ

కార్మిక కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ డిమాండ్

వివరాలు 6లో..

ఎల్లో అలర్ట్
మధ్యాహ్నం వేళ బయటకు రావద్దు



- నేడు, రేపు వడగాలులు
- ఏడో తేదీ నుంచి 11 వరకు అక్కడక్కడా మోస్తరు వానలు : వాతావరణశాఖ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వడగాల్పుల హెచ్చరికల నేపథ్యంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 3గంటల ప్రాంతంలో పౌరులు బయటకు రావద్దని తెలంగాణ ఆరోగ్యశాఖ హెచ్చరించింది.అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల సెల్సియస్‌గా నమోదవుతున్నాయి. వాతావరణం పొడిగా ఉంటోంది. ఈ నేపథ్యంలో వాతావరణశాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. దీంతో ఎండ సమయంలో బయటకు రావద్దని పౌరులను అప్రమత్తం ...13లో

అక్రమంగా నగదు తరలింపు

- మూడు వేర్వేరు ప్రాంతాల్లో ఐదుగురు నిందితుల అరెస్ట్
- రూ. 75లక్షలకుపైగా స్వాధీనం



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలో అక్రమంగా నగదు తరలిస్తున్న నిందితులపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు ప్రత్యేక నిఘా వేశారు. అబిడ్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు రూ.40లక్షలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే, పాతబస్తీలో మరో వ్యక్తి నుంచి రూ.14.97లక్షలు, ఎంజేఎం మార్కెట్ సమీపంలో ఇద్దరి నుంచి రూ.21లక్షలను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి శుక్రవారం టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మి పెరుమాళ్ తెలిపిన వివరాల ప్రకారం..

సంగారెడ్డికి చెందిన కె.రాజేష్, నిజాంపేట్‌కు చెందిన డి.ముత్యాలు హాఫీజ్‌పేట్‌లోని రియల్‌ఎస్టేట్ వ్యాపారి వద్ద పని చేస్తున్నారు. కారులో డబ్బులను తరలిస్తున్నట్టు సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు అబిడ్స్‌లోని రామకృష్ణా సినిమా థియేటర్ వద్ద వారిని అడ్డుకుని తనిఖీ చేశారు. రూ.40లక్షలను గుర్తించిన పోలీసులు వాటిని, కారును స్వాధీనం చేసుకున్నారు. ఆసిఫ్‌నగర్‌లో గోబల నాగరాజుని అరెస్టు.. రూ.14.97లక్షలు, ద్విచక్ర వాహనం, సెల్‌ఫోను స్వాధీనం చేసుకున్నారు.

ఇదిలావుండగా, మల్లేపల్లికి చెందిన నూర్‌మహ్మద్, ఫైజల్ మాలిక్ అక్రమంగా నగదును తరలిస్తుండగా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆబిడ్స్‌లోని ఎంజేఎం మార్కెట్ వద్ద వారు ప్రయాణిస్తున్న కారును తనిఖీ చేసి రూ.21లక్షలను స్వాధీనం చేసుకున్నారు.

వాటర్ అకౌంటింగ్‌లో పారదర్శకతకు టెలిమెట్రీ విధానం

- తెలుగు రాష్ట్రాల్లో అమలు

రూ.6.25 కోట్ల విడుదలకు

కేఆర్‌ఎంబీ విజ్ఞప్తి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలుగు రాష్ట్రాల్లో వాటర్ అకౌంటింగ్ విధానాన్ని మరింత పారదర్శకంగా నిర్వహించాలని కృష్ణానది యాజమాన్య బోర్డు (కేఆర్‌ఎంబీ) నిర్ణయించింది. టెలిమెట్రీ వ్యవస్థ ఇప్పటికే అమల్లో ఉన్నప్పటికీ, మరికొన్ని కొత్త పరికరాలను ఆయా ప్రాజెక్టుల వద్ద అమర్చాలని భావిస్తున్నది. ఈ మేరకు నిధులు విడుదల చేయాలంటూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలను కోరింది. ప్రత్యేకంగా లేఖలు రాస్తూ వెంటనే నిధుల విడుదలకు చర్యలు తీసుకోవాలని సూచించింది. 2018, 2020 సంవత్సరాల్లో బోర్డు సమావేశాల్లో చేసిన నిర్ణయాలను అమలుచేయడానికి సహకరించాలని విజ్ఞప్తి చేసింది. రెండో దశ కింద టెలిమెట్రీ పరికరాలను అమర్చనున్నట్టు తెలియజేసింది.

సైడ్‌లుకింగ్ డాప్లర్ కరెంటు ప్రొఫైల్లర్(ఎస్ఎల్‌డీసీపీ) టెలిమెట్రీ వ్యవస్థ కేంద్రాలను కేఆర్‌ఎంబీ ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం రెండు రాష్ట్రాల్లో ఎనిమిది చోట్ల టెలిమెట్రీ కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయి. ఇందుకోసం రూ. 6.25 కోట్లు అవసరమని లేఖలో పేర్కొన్నది. శ్రీశైలం ఆర్‌ఎంసీ, కేసీ కెనాల్, నాగార్జునసాగర్ ఎడమ ప్రధాన కాలువ, నాగార్జునసాగర్ కుడి ప్రధాన కాలువ, ప్రకాశం బ్యారేజీ తూర్పు ప్రధాన కాలువ, ప్రకాశం బ్యారేజీ పశ్చిమ ప్రధాన కాలువ, పోలవరం కుడి కాలువ వద్ద ఎస్ఎల్‌డీసీపీ పరికరాలను అమర్చేందుకు కేఆర్‌ఎంబీ చర్యలు తీసుకుంటున్నది. నీటి లెక్కింపులో పారదర్శకత కోసమే టెలిమెట్రీ వ్యవస్థను అమలుచేయనున్నట్టు కేఆర్‌ఎంబీ తెలిపింది. ఈ మేరకు కేఆర్‌ఎంబీ సభ్యకార్యదర్శి ఆర్.ఎన్.శంఖువా ఇరు ప్రభుత్వాలకు లేఖ రాశారు.

అవినీతిని చట్టబద్ధం చేసేందుకు బీజేపీ యత్నం

- ఎలక్టోరల్ బాండ్లు...బీజేపీ విధానాలకు తార్కాణం:కె.వేణుగోపాల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎలక్టోరల్ బాండ్లు బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు తార్కాణమని 10 టీవీ మాజీ ఎండీ కె.వేణుగోపాల్ విమర్శించారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా అవినీతిని చట్టబద్ధం చేసిన బీజేపీకి సీపీఐ(ఎం), ఇతరులు చేసిన న్యాయపోరాటంతో చెక్ పడిందని తెలిపారు. నవతెలంగాణ హెచ్ఆర్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని ఎమ్‌హెచ్ భవన్‌లో ఎన్నికల బాండ్లు-సుప్రీంకోర్టు తీర్పు-పరిణామాలు అనే అంశంపై నిర్వహించిన స్టడీ సర్కిల్‌కు పత్రికా సంపాదకులు ఆర్.సుధాభాస్కర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ ఎలక్టోబర్ బాండ్లను రాజకీయ పార్టీలు తీసుకునేందుకు బీజేపీ చేపట్టిన సవరణల క్రమం పరిశీలిస్తే, ఆ పార్టీ ఎవరి ప్రయోజనాల కోసం పని చేస్తుందో అర్థమవుతుందని విమర్శించారు. ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్య చట్టం, ఐటీ చట్టానికి సవరణలు చేసి, సమాచార హక్కు చట్టం ద్వారా కూడా తెలుసుకునేందుకు వీలు లేకుండా ఎలక్టోరల్ బాండ్లను రాజకీయ పార్టీలు తీసుకునే అవకాశం కల్పించందని తెలిపారు. దీంతో ఈ బాండ్ల రూపంలో డబ్బుల ఎవరు



ఇస్తున్నారు? ఎవరికి ఇస్తున్నారు? ఏ ప్రయోజనాన్ని ఆశించి ఇస్తున్నారు? తదితర విషయాలను ప్రజలు తెలుసుకునే అవకాశం లేకుండా పోయిందని వివరించారు. 2017లో ఫైనాన్స్ బిల్లును ప్రవేశపెట్టే సమయంలో అనుమతించిన తర్వాత, ఇటీవల సుప్రీంకోర్టు వాటిని రద్దు చేసేంత వరకు వివిధ కంపెనీలు, వ్యక్తిగత హెూదాలో రాజకీయ పార్టీలకు రూ.16,500 కోట్ల వరకు ఎలక్టోరల్ బాండ్ల రూపంలో అందాయని తెలిపారు. వీటిలో 54 శాతమంటే దాదాపు రూ.8 వేల కోట్లకుపైగా బీజేపీకే ముట్టాయని చెప్పారు. ఆ పార్టీకి డబ్బులు ఇచ్చిన కంపెనీలు ఏదో ఒక రూపంలో ప్రభుత్వం నుంచి ప్రయోజనాన్ని పొందాయని చెప్పారు. మరి కొంత మంది ఈడీ, ఐటీ దాడుల తర్వాత బాండ్లు ఇచ్చారంటే ఎందుకిచ్చారో అర్థం చేసుకోవాలని సూచించారు. అవినీతిని చట్టబద్ధం చేసేందుకు బీజేపీ చేసిన ప్రయత్నానికి సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకగ్రీవంగా ఇచ్చిన తీర్పు చెంపపెట్టులాంటిదని తెలిపారు. బీజేపీ, ప్రధాని నరేంద్రమోడీ అంటే అవినీతి మచ్చలేదంటూ ప్రచారం చేస్తున్న కమలం నేతలు ఎలక్టోరల్ బాండ్ల విషయంలో ఏం చెబుతారని ఆయన ప్రశ్నించారు. బీజేపీ ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చిన కంపెనీలు, కార్పొరేట్లు, వ్యక్తులకు అనుకూలంగా విధానాలు అమలు చేసిందని చెప్పారు. అందుకే ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు, రాజకీయ నాయకులకు వచ్చే నిధుల గురించి తెలుసుకునే ప్రజలకున్న హక్కును కూడా హరించివేసేందుకు ప్రయత్నించిందని చెప్పారు. బీజేపీ చేసిన ఈ అవినీతిని ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు.

దళితులను అవమానిస్తున్న కాంగ్రెస్

- బీఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను అవమానిస్తున్నదని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లో ని తెలంగాణ భవన్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం దళితులను ఆకాశమంత ఎత్తుకు ఎత్తిందని తెలిపారు. జగ్జీవన్‌రామ్ దళితుల అభ్యున్నతి కోసం పనిచేశారని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు . కనీసం సాంఘీక సంక్షేమ శాఖకు మంత్రిని కూడా నియమించలేని దౌర్భాగ్య పరిస్థితిలో సర్కారు ఉందని ఎద్దేవా చేశారు. సబ్ ప్లాన్ నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం వేరే శాఖలకు మళ్లిస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం వాటిని ఆయా శాఖల్లోనే ఉంచి లక్ష కోట్లు ఖర్చు చేసినందని తెలిపారు. దళితబంధు 12 లక్షలు ఇస్తామంటూ కాంగ్రెస్ ప్రకటిం చిందనీ, ఇప్పటి వరకు దాని ఊసే ఎత్తటం లేదని విమర్శించారు.

పేద మహిళలకు ఏటా రూ.లక్ష

కాంగ్రెస్ న్యాయ్‌పత్ర-2024 ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సార్వత్రిక ఎన్నికల మ్యానిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ విడుదల చేసింది. శుక్రవారం నాడిక్కడ ఏ ఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మ్యానిఫెస్టో కమిటీ చైర్మెన్ చిదంబరం, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ విడుదల చేశారు. న్యాయ్‌పత్ర-2024తో పేరుతో 48 పేజీలతో కూడిన ఈ మ్యానిఫెస్టోలో 5 న్యాయ పథకాలు, 25 గ్యారంటీలను పొందుపరిచారు. యువత, మహిళలు, రైతులు, కూలీలపై కాంగ్రెస్ ప్రత్యేక దృష్టి సారించింది. ముఖ్యంగా రైతులకు మద్దతు ధర, నిరుద్యోగంపై దష్టి పెట్టింది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కుల గణనను నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఈ హామీలే తమను ఎన్నికల్లో విజయం సాధించేలా చేస్తాయని, అధికారాన్ని కట్టబెడతాయని కాంగ్రెస్ విశ్వసిస్తోంది.

మ్యానిఫెస్టోలో ముఖ్యాంశాలు

- విద్యా రుణాల వడ్డీ రేటు తగ్గింపు
- విద్యార్థులకు రూ. లక్ష ఆర్థిక సాయం
- ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సుల మేరకు రైతులకు కనీస మద్దతు ధర
- రైతులకు కేంద్రాలలో నేరుగా కనీస మద్దతు ధర
- రైతు రుణాలకు ప్రత్యేక కమిష
- వ్యవసాయ పరికరాలకు జీఎస్టీ మినహాయింపు
- రైతులను ఆదుకునేందుకు రుణమాఫీ
- నూతన వ్యవసాయ చట్టాలు రద్దు
- ఉపాధి హామీ రోజు వారి వేతనం రూ.400కు పెంపు
- సామాజిక ఆర్థిక సమానత్వం కోసం చర్యలు
- రైల్వేల ప్రయివేటీకరణ నిలిపివేత
- రైల్వే చార్జీల తగ్గింపు, వృద్ధులకు టికెట్లలో రాయితీ
- దేశవ్యాప్తంగా 8 కోట్ల కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుల పంపిణీ



- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు
- సెంట్రల్ ఆర్మీడ్ పోలీస్ ఫోర్స్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు
- దేశవ్యాప్తంగా కులగణన
- కులగణన తర్వాత రిజర్వేషన్ల పరిమితి పెంపునకు రాజ్యాంగ సవరణ
- 50 శాతం రిజర్వేషన్లపై పరిమితి ఎత్తివేత
- పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపు
- కార్మికుల ఆరోగ్యంపై హక్కుల కల్పన
- ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా
- పుదుచ్చేరికి రాష్ట్ర హెూదా
- జమ్మూకాశ్మీర్ రాష్ట్ర హెూదా పునరుద్ధరణ
- పట్టణాలలో అర్బన్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాం
- రూ.5 వేల కోట్లతో యువతకు స్టార్టప్ ఫండ్
- అగ్నివీర్ పథకం రద్దు. పాత పద్ధతిలోనే ఆర్మీ ఎయిర్ ఫోర్స్, నావి నియామకాలు
- మహాలక్ష్మి పథకంతో పేద మహిళలకు ఏడాదికి రూ.లక్ష ఆర్థిక సాయం
- మూడేండ్లలో సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో ఖాళీల భర్తీ పూర్తి
- నేషనల్ జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్, ప్రతినెలా రూ. పది వేలు
- డిజిటల్ విద్య కోసం తొమ్మిదో తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు సెల్‌ఫోన్లు
- పాఠశాల ఫీజు నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహం
- రూ.450కే వంట గ్యాస్ సిలిండర్ పంపిణీ
- ఆశా, మధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీలకు వేతనాలు పెంపు
- అంగన్‌వాడీల సంఖ్య రెట్టింపు, 14 లక్షలకు పైగా ఉద్యోగాల సృష్టి
- బస్సు ప్రయాణంలో మహిళలకు రాయితీ
- మహిళలకు విద్య, వారి చట్టపరమైన హక్కుల అమలులో సహాయానికి ప్రతి పంచాయతీలో ఒక అధికార మైత్రి నియామకం
- రూ.లక్ష (నెలకు రూ.8,500)తో చదువుకున్న యువతీ, యువకులందరికీ ఒక సంవత్సరం అప్రెంటిస్ షిప్
- ప్రభుత్వ ఉద్యోగాలకు పరీక్ష ఫీజులు రద్దు
- ఏడాదిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వ్ పోస్టుల భర్తీ
- దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రభుత్వ మెడికల్ కాలేజీతో హాస్పిటల్ ఏర్పాటు
- యూనివర్శిటీలో వివక్షకు గురవుతున్న విద్యార్థులకు న్యాయం చేసేందుకు రోహిత్ వేముల చట్టం
- దేశవ్యాప్తంగా నవోదయ, కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు, కస్తూర్బా గాంధీ పాఠశాలల పెంపు
- సామాజిక న్యాయం కింద వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్ రూ.1,000కి పెంపు

ఇండియా ఫోరమే గెలుస్తుంది

ఎన్నికల తరువాతే ప్రధాని అభ్యర్థి ఎంపిక

రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్న శక్తులకు, వాటిని పరిరక్షించే శక్తులకు మధ్యే పోటీ

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

చేయగలిగిందే చెబుతున్నాం: ఖర్గే

గత పదేండ్ల మోడీ పాలనలో అన్ని రంగాల్లోనూ విధ్వంసమే : చిదంబరం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మీడియా ప్రచారం చేస్తున్నట్లు కాకుండా పోటాపోటీగా ఈ ఎన్నికలు ఉండనున్నాయని, ఎన్నికల్లో తాము (ఇండియా ఫోరమే) గెలుస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాతే 'ఇండియా' ఫోరం ప్రధానమంత్రి అభ్యర్థి ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయాలనుకుంటున్న శక్తులకు, వాటిని పరిరక్షించేందుకు నడుం బిగించిన శక్తులకు మధ్య జరుగుతున్న పోరాటమే 2024 లోక్‌సభ ఎన్నికలని అన్నారు. శుక్రవారం లోక్‌సభ ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేసిన అనంతరం రాహుల్ గాంధీ మీడియా మాట్లాడుతూ 2004లోనూ వాజ్‌పేయి హయాంలో "ఇండియా షైనింగ్ (భారత్ వెలిగిపోతోంది)" అంటూ వాళ్ల ప్రచారం చేశారని, అయితే అప్పటి ఎన్నికల్లో ఎవరు గెలిచారో అందరికీ తెలిసిందేనని అన్నారు.



బీజేపీ ఓటమి చవిచూస్తే యూపీఏ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. సైద్ధాంతిక పరమైన ఎన్నికలు గానే 'ఇండియా' ఫోరం ఈసారి ఎన్నికల బరిలోకి దిగుతోందని తెలిపారు. రాజకీయ పరిశీలకుల తరహాలో తాను భవిష్యత్‌ను ఊహించలేనని, మీడియా అంచనాలకు అందని విధంగా ఈసారి ఎన్నికల్లో నువ్వా నేనా అనేలా పోటీ ఉంటుందని చెప్పగలనని అన్నారు.

బీజేపీ చేతిలో సీబీఐ, ఈడీ, ఐటీ ఉన్నాయని ఆయన విమర్శించారు. కేంద్ర సంస్థలతో బెదిరించి నేతలను బీజేపీలో చేర్చుకుంటున్నారని, కేంద్ర సంస్థలను ప్రయోగించి పార్టీకి నిధులు సమకూర్చు కుంటున్నారని ధ్వజమెత్తారు. ఆర్థికంగా బీజేపీ తమను తాము పరిపుష్టం చేసుకుందని అన్నారు.

బీజేపీ మ్యానిఫెస్టోలో 1-2 శాతం ఉన్న అదానీ వంటివారు కోరుకున్నవి ఉంటాయని, తమ మ్యానిఫెస్టోలో మాత్రం మిగతా 98-99 శాతం ప్రజలు కోరుకునేవే ఉన్నాయని అన్నారు. నాలుగు పెద్ద కార్పొరేట్ సంస్థల కోసం దేశం కాదని, వ్యాపారస్తుల మధ్య పారదర్శక పోటీ ఉండేలా చూస్తామని తెలిపారు. కాంగ్రెస్ గ్యారంటీలంటే.. కాంక్రీట్ గ్యారంటీలేనని స్పష్టం చేశారు.

చేయగలిగిందే చెబుతున్నాం: ఖర్గే

దేశానికి సరికొత్త దశా దిశా నిర్దేశించేలా ఈ మ్యానిఫెస్టో ఉందని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ భూమి మీదే నడుస్తుంది తప్పా.. ఆకాశానికి నిచ్చెన వేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు వాస్తవికతకు చాలా దగ్గరగా ఉందన్నారు. సాధ్యం కానీ లక్ష్యాలు నిర్దేశించుకోలేదని, అలాగే మేము మోసపూరితంగా వ్యవహరించలేదని అన్నారు. అయితే చేయగల్గిందే చెప్పామని, చెప్పిందే చేసి చూపించామని, ప్రస్తుతం చేయగల్గిందే మేము ఈ మ్యానిఫెస్టోలో పొందుపరిచామని పేర్కొన్నారు. వంచిత వర్గాలు, పీడిత, పేద, మహిళ, యువ వర్గాలకు అందకుండా పోయిన న్యాయాన్ని అందిస్తామని, పదేండ్ల కాలంలో పేదలకు అందకుండా పోయిన ఫలాలు సైతం అందిస్తామని, ఇదే తమ హామీ అని ఆయన స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మ్యానిఫెస్టోను పేదలకు అంకితం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ నిర్వహించిన జోడో యాత్రలో ఐదు స్తంభాలపై దృష్టి పెట్టామని చెప్పారు. అవి యువ న్యాయ్, కిసాన్ న్యాయ్, శ్రామిక న్యాయ్, నారీ న్యాయ్, హిస్సేదారీ న్యాయ్ అని ఆయన వివరించారు. వాటి ఆధారంగా 25 గ్యారంటీలు పొందుపరిచామన్నారు. యువ న్యాయ్‌లో భాగంగా అప్రెంటిస్‌షిప్ తప్పనిసరి చేస్తామన్నారు. అప్రెంటిస్ చేసేవారికి ఏడాదికి కనీసం రూ.1 లక్ష లభించేలా పథకాన్ని రూపొందించామని తెలిపారు. ఇక కిసాన్ న్యాయ్‌లో భాగంగా కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామన్నారు. శ్రామిక్ న్యాయ్‌లో భాగంగా రూ.400 కనీస వేతనం నిర్ణయిస్తామని చెప్పారు. హిస్సేదారీ న్యాయ్‌లో భాగంగా కులాల వారీగా జన గణన చేస్తామని, అయితే ఎవరు ఎంత సంఖ్యలో ఉంటే వారికి అంత వాటా దక్కేలా చూస్తామని ఆయన స్పష్టం చేశారు. కులగణన ఏ ఒక్క వర్గానికి వ్యతిరేకంగా జరిగేది కాదన్నారు. అన్ని వర్గాల్లోని పేదలకు న్యాయం అందించడమే తమ ముందున్న లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇక ఆర్థిక న్యాయ్‌లో భాగంగా ఆర్థిక న్యాయం, నిరుద్యోగం, పన్నుల సంస్కరణలు ఉన్నాయన్నారు. పరిశ్రమలు, మౌలిక వసతులు సైతం పెంపొందిస్తామని చెప్పారు. రాజ్య న్యాయ్‌లో భాగంగా రాష్ట్రాలకు న్యాయం చేస్తామని, అందులో భాగంగా ఈశాన్య రాష్ట్రాలపై ప్రత్యేక శ్రద్ధ పెడతామని అన్నారు.

రాష్ట్రాలు ఎదుర్కొనే ప్రకృతి వైపరీత్యాల్లో చట్ట ప్రకారం కేంద్రం అందించే మద్దతు అందేలా చూస్తామని ఆయన స్పష్టం చేశారు. అలాగే దేశ అంతర్గత భద్రతను దృష్టిలో పెట్టుకుని రక్షా న్యాయ్ ఏర్పాటు చేశామని, అందులో విదేశీ విధానం కూడా ఉందని అన్నారు. పర్యావరణ్ న్యాయ్ అంశాన్ని కూడా అందులో పొందుపరిచామని, అయితే దీన్ని పూర్తిగా అధ్యయనం చేయాల్సిందిగా కోరుతున్నామని అన్నారు.

ఇక కాంగ్రెస్ పార్టీపై మోడీ అనుసరించిన దుష్టనీతి గురించి మీకు వివరించాలన్నారు. తమ పార్టీకి రూ.3వేల కోట్లకుపైగా ట్యాక్స్ పెనాల్టీ విధించారని గుర్తు చేశారు. ఇది లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ అవుతుందా? ఇది ప్రజాస్వామ్య విధానమా? అని ఆయన ప్రశ్నించారు. మోడీ అంటే నిరంకుశం, నియంతృత్వమని ధ్వజమెత్తారు. వాటిని వదిలించుకోవాలంటే మోడీని గద్దె దించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారంటీలను ప్రతి ఇంటికీ చేర్చాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. ఈ గ్యారంటీలను ఇంటింటికీ తీసుకెళ్లినప్పుడే మార్పు అనేది సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. చందా తీసుకురా? కాంట్రాక్టు తీసుకో అన్నదే బీజేపీ విధానమని, ఆ పార్టీ వాషింగ్ మెషీన్‌లా మారిందని ఎద్దేవా చేశారు. ఆ పార్టీలో చేరగానే ఎన్ని కేసులున్నా సరే క్లీన్ అయిపోతారని అన్నారు. ఇటు దర్యాప్తు సంస్థలతో బెదిరించి, అటు దొంగలను పార్టీలో చేర్చుకుంటు న్నారంటూ బీజేపీపై మల్లికార్జున ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు.

గత పదేండ్ల మోడీ పాలనలో అన్ని రంగాల్లోనూ విధ్వంసమే : చిదంబరం

గత పదేండ్ల మోడీ పాలనలో అన్ని రంగాల్లోనూ విధ్వంసమేనని కాంగ్రెస్ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ చిదంబరం అన్నారు. బీజేపీ గత పదేండ్ల పాలనలో ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. నిరుద్యోగం పెరిగిపోయిందని విమర్శించారు. గడిచిన ఐదేళ్లలో ప్రజాస్వామ్యం బలహీనపడిందని విమర్శలు గుప్పించారు. మోడీ ప్రభుత్వం ధనవంతుల ప్రభుత్వమని, దేశంలో ఉన్న ఒక్క శాతం ధనికుల కోసమే బీజేపీ పాలన సాగిందని, నిరుపేదలను మోడీ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. ప్రభుత్వ సంస్థలను పనిచేయనీయకపోవడం, బలహీన వర్గాల అణచివేత కొనసాగుతోందని అన్నారు. పార్లమెంట్ వ్యవస్థను కూడా బలహీనపరి చారని చిదంబరం ధ్వజమెత్తారు. 'గత పదేండ్లలో దేశానికి జరిగిన నష్టాన్ని పూడ్చేలా మ్యానిఫెస్టోను సిద్ధం చేశాం. ఉద్యోగాలు, సంపద, సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తాం. గత పదేండ్లలో దేశం 5.9 శాతం మాత్రమే వృద్ధి సాధించింది. యూపీఏ తొలి విడత పాలనలో దేశం 8.5 శాతం వృద్ధి సాధించింది. 24 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చాం. 2024లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేదల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తాం. అధికారం చేపట్టగానే మరో 23 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పిస్తాం' అని చిదంబరం వెల్లడించారు.



దేశ సమైక్యతను దెబ్బతీస్తున్న బీజేపీ

నవతెలంగాణ - భువనగిరి

ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ ప్రయివేటుపరం చేస్తూ, దేశ సమైక్యత, సమగ్రతను దెబ్బ తీస్తూ భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ అన్నారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ పిలుపునిచ్చారు. శుక్రవారం యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్ ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్‌లో సీపీఐ(ఎం) భువనగిరి నియోజకవర్గ స్థాయి సమావేశం జిల్లా కమిటీ సభ్యులు సిరిపంగి స్వామి, దయ్యాల నర్సింహ, మాయ కృష్ణ, పగిళ్ల లింగారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ.. ప్రభుత్వరంగ సంస్థలు ఉంటేనే అభివృద్ధిలో దేశం ముందుకెళ్తుందని, ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందని అన్నారు. ఈ ఐక్యతను దెబ్బతీయడానికి మోడీ, బీజేపీ ప్రభుత్వం మొత్తం ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ శక్తులకు కారుచౌకగా కట్టబెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పదేండ్ల కాలంలో దళితులు, గిరిజనులు, మహిళలు అనేక దాడులకు గురవుతున్నారన్నారు. ధరలు విపరీతంగా పెరిగి నిత్యావసర వస్తువులు సామాన్య ప్రజలు కొని తినే పరిస్థితిలో లేకుండా పోయిందని చెప్పారు. రోజు రోజుకూ ఆకలి దారిద్ర్యం పెరిగిపోతోందని, ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో రైతులు, వ్యవసాయ కూలీల ఆత్మహత్యలు పెరిగాయన్నారు.

దేశవ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వం అవినీతిని చట్టబద్ధత చేసిందన్నారు. అవినీతి చేసిన వారు బీజేపీలో చేరితే నీతిమంతులు అవుతున్నారని.. ఇది ఎలా సరైందని ప్రశ్నించారు. మరో పక్క ప్రశ్నించే వారిని, ఎదిరించే వారిని, హక్కులను అడిగే వారిపై నిర్బంధాలు వేస్తూ.. తప్పుడు కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తూ జైల్లో పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నింటి నుంచి బయట పడాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా నిత్యం ప్రజల కోసం పనిచేస్తూ.. ప్రజల మధ్యే ఉంటున్న సీపీఐ(ఎం) అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నా.. ప్రజల పక్షాన నిలబడాలంటే జహంగీర్‌ను పార్లమెంట్‌కు పంపించాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు జె.వెంకటేష్, పగిళ్ల ఆశయ, కొండమడుగు నర్సింహ, నారి అయిలయ్య, జగదీష్, బట్టుపల్లి అనురాధ, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆశాలత, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్ నాయక్, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరపాటి రమేష్, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి పాల్గొన్నారు.

కష్టజీవుల గొంతుకనవుతా

(మొదటి పేజీ తరువాయి)

జీవనధార మూసీ నది డంపింగ్ యార్డ్‌గా మారినా ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ నదిలో సుమారు 70 కిలోమీటర్ల మేర విష జలాలు ప్రవహిస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కల్పించుకుని.. ప్రథమంగా మూసీ శుద్ధీకరణ చేయాలని కోరారు. మూసీ శుద్ధీకరణకు సుమారు రూ.58 వేల కోట్లు అవసరం కాగా.. బడ్జెట్‌లో రూ.1000 కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. మూసీ నదిని మూడు జోన్లుగా విభజించారని, ఏ జోన్‌ను మొదట సుందరీకరిస్తారో చెప్పాలన్నారు. మూసీ నది ప్రక్షాళనపై ప్రభుత్వం ప్రణాళికను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తనను పార్లమెంటు సభ్యునిగా గెలిపిస్తే ఆమరణ నిరాహార దీక్ష చేసైనా మూసీని శుద్ధీకరణ చేయిస్తానని హామీ ఇచ్చారు.

ప్రజలకు వైద్య సదుపాయాలు అందుబాటులో లేవని, బీబీనగర్‌లో ఎయిమ్స్ మూడేండ్ల నుంచి పూర్తి కావడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతోందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిధులు కేటాయించడం లేదన్నారు. వీటన్నింటిని పరిష్కరించేందుకు, కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చేందుకు వచ్చే ఎన్నికల్లో తనకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందాల ప్రమీల, నాయకులు రాచకొండ వెంకట్‌గౌడ్, బొజ్జ చిన్న వెంకులు, వంటేపాక వెంకటేశ్వర్లు, లకపాక రాజు, ఆకుల భాస్కర్, సాకుంట్ల నరసింహ, ఒంటెపాక కృష్ణ, బాలస్వామి పాల్గొన్నారు.

భారత తొలి ప్రధాని బోస్ అట..!

బీజేపీ అభ్యర్థి కంగనా వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : హిమాచల్ ప్రదేశ్‌లోని మండి లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాలీవుడ్ నటి, కంగనా రనౌత్ మరోమారు వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. భారత తొలి ప్రధానమంత్రి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ఆమె పేర్కొన్నారు. ఒక ఇంటర్వ్యూలో కంగనా మాట్లాడుతూ.. 'మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పుడు తొలి ప్రధాని బోస్ ఎక్కడికి వెళ్లారు..?' అని వ్యాఖ్యానించారు. దేశం కోసం పోరాడిన ఆయన్ను దేశంలోకి అడుగుపెట్టనివ్వలేదని ఇష్టారీతిన చెప్పుకుంటూ వెళుంటే సదరు కార్యాక్రమ వ్యాఖ్యాత ఆమె మాటలను సరిచేశారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అని గుర్తు చేశారు. కంగనా ప్రకటనపై సామాజిక మాధ్యమాల్లో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి వారి మాటలు తేలిగ్గా తీసుకోవద్దని, వీరంతా ఎక్కడ చదువుకున్నారంటూ విపక్ష నేతలు, నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె విద్యాశాఖ మంత్రి అయితే పరిస్థితి ఏంటో..? అంటూ కామెంట్లు పెట్టారు. గతంలోనూ ఆమె ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. 2014లో నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాతే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందంటూ వ్యాఖ్యలు చేసి, విమర్శల పాలయ్యారు. ఆమెపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని అప్పట్లో పలువురు నేతలు డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే.. మండి నియోజకవర్గానికి జూన్ ఒకటిన ఓటింగ్ జరగనుంది.

10 నిమిషాల్లో 45 వేల టికెట్లు ఎలా అమ్మారు..?

- హెచ్‌సీఏపై చర్యలు తీసుకోవాలి
- హైదరాబాద్ ఆటగాళ్లు లేకుండా సన్ రైజర్స్ జట్టు : ఎమ్మెల్యే దానం నాగేందర్

నవతెలంగాణ - బంజారాహిల్స్

"హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో జరిగే క్రికెట్ మ్యాచ్‌లకు టికెట్లు దొరక్కపోవడం దారుణం.. 10 నిమిషాల్లో 45వేల టికెట్లు ఎలా అమ్ముడయ్యాయ్..? సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టులో హైదరాబాద్ క్రీడాకారులు లేకపోవడం అన్యాయం.. మళ్లీ మ్యాచ్‌లో ఇలా జరిగితే.. ఉప్పల్‌లో మ్యాచ్‌లు జరక్కుండా అడ్డుకుంటాం" అని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఐపీఎల్ టికెట్లు మొత్తం బ్లాక్‌లో అమ్ముతున్నారని ఆరోపించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. తాను డీఎస్ఆర్ అకాడమీని నడుపుతున్నానని.. బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశానని చెప్పారు. అయితే ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌లకు టికెట్లు దొరకడం లేదన్నారు. అందుకు ప్రధాన కారణం హెచ్‌సీఏ అన్నారు. కాంప్లిమెంటరీ పాస్‌లు బ్లాక్‌లో అమ్ముతున్నారన్నారు. హెచ్‌సీఏ తీరుపై చర్యలు తీసుకోవాలని ముఖ్య మంత్రికి ఫిర్యాదు చేస్తానని తెలిపారు. టికెట్ల అమ్మకాలు పారదర్శకంగా జరగాలన్నారు. రానున్న మ్యాచ్‌లకు బ్లాక్ టికెట్ల దందా జరగకుండా చూడాలని కోరారు. ఇక.. సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టులో హైదరాబాద్ క్రీడాకారులు ఒక్కరూ లేకపోవడం దారుణమన్నారు. కనీసం ఇంపాక్ట్ ప్లేయర్‌గా కూడా హైదరాబాద్ ఆటగాడు లేడన్నారు. సన్ రైజర్స్ ఫ్రాంచైజీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వచ్చే ఏడాది నుంచి సన్ రైజర్స్ జట్టులో ఒక్క హైదరాబాద్ ఆటగాడైనా లేకపోతే ఉప్పల్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడనివ్వమన్నారు. అవసరమైతే స్టేడియం వద్ద ధర్నా చేస్తానని.. కేసులు నమోదు చేసుకున్నా పర్వాలేదన్నారు.

సీపీఎస్ రద్దుపై రాజకీయ పార్టీలు స్పష్టతనివ్వాలి

- పాత పెన్షన్ పునరుద్ధరణపై మ్యానిఫెస్టోలో చేర్చాలి : ఎన్ఎంఓపీఎస్ సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశవ్యాప్తంగా ఉన్న జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దుపై స్పష్టమైన హామీ ఇచ్చి పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్) పునరుద్ధరణపై మ్యానిఫెస్టోలో చేర్చాలని నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీం (ఎన్ఎంఓపీఎస్) సెక్రెటరీ జనరల్ స్థితప్రజ్ఞ, సీపీఎస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. అన్ని రాజకీయ పార్టీలూ సీపీఎస్ రద్దు-పాత పెన్షన్ పునరుద్ధరణ అంశాన్ని ఎన్నికల మ్యానిఫెస్టోలో స్పష్టంగా ప్రకటించాలని వారు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

పాత పెన్షన్ విధానం అమలు కోసం దేశంలో ఉన్న 84 లక్షల సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు, తెలంగాణలో 2.30 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలు వేయి కండ్లతో ఎదురుచూస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు సరైన విధంగా చేర్చి వారికి లబ్ధి చేకూర్చేలా చేసేది ఉద్యోగులేనని పేర్కొన్నారు.

2004 తర్వాత ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ వ్యతిరేకిస్తున్న సీపీఎస్ విధానాన్ని ప్రభుత్వాలు ఎందుకు రద్దు చేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటి వరకు రూ.పది లక్షల కోట్లు ఉద్యోగుల, ప్రభుత్వ గ్రాంటు షేర్ మార్కెట్లో పెట్టుబడులుగా వెళ్లాయని వివరించారు. 84 లక్షల కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించలేని పీఎఫ్ఆర్డీఏ చట్టం నుంచి ప్రభుత్వ ఉద్యోగులను మినహాయించాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు ఈ చట్టంపై నిర్ణయం తీసుకుని మ్యానిఫెస్టోలో స్పష్టంగా ప్రకటించాలని కోరారు.

సంపాదకీయం

చొరబడుతున్నారు..



మెదడు గుడ్డిదైపోయాక కళ్లుండీ ప్రయోజన ముండదు. ఆ ప్రమాదం ముదరకముందే సమాజంలో వివేకం మేల్కోవాలి. ఏలినవారి తీరుకు బుద్ధిజీవులెవరికైనా ఈ అభిప్రాయం రాకమానదు. ఇప్పటికే ఈ ప్రభుత్వం నూతన విద్యావిధానం పేరుతో విద్యరంగంలో ఆధునిక భావాలకు, శాస్త్రీయ ఆలోచనలకు పాతరేస్తోంది. ప్రయివే టీకరణకు తలుపులు బార్లా తెరుస్తోంది. క్రమేణా పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయాల సిలబస్‌లోంచి అనేక శాస్త్రీయ, చారిత్రక అంశాలను తొలగించి తమ హిందూత్వ భావజాలాన్ని చొప్పిస్తోంది. తద్వారా దేశంలో వైజ్ఞానిక స్పృహకు తలుపులు మూస్తోంది. ఇప్పుడు కొత్తగా సైనిక పాఠశాలలను సైతం సంఘ్‌పరివార్‌కు అప్పగిస్తూ తన కాషాయీకరణను మరింత వేగవంతం చేస్తోంది.

> ఇప్పటికే రామాయణ కాలంలోనే విమానాలున్నాయి అంటాడొకడు. మహాభారతంలోనే టెస్టుట్యూబ్ బేబీలున్నాయంటాడు ఇంకొకడు. అది తాజ్‌మహల్ కాదు తేజోమహల్ అనీ, ఇది ఇండియా కాదు భారత్ అని, ప్యారిస్‌ను పురుషోత్తమ పట్టణమనీ, ఆస్ట్రేలియాను అస్త్రాలయ అనీ ఆధారాలు లేని విశ్వాసాలను తాము నమ్మడమేగాక దేశాన్నీ నమ్మమని శాసించజూస్తున్నారు. ఇలాంటి శక్తుల చేతులకు విద్యారంగాన్ని అప్పగిస్తే ఇక దేశంలో వైజ్ఞానిక స్పృహకు ఆస్కారముంటుందా?

"ది రిపోర్టర్స్ కలెక్టివ్" నివేదిక ప్రకారం కొత్తగా ఏర్పాటు చేయబోయే సైనిక్ స్కూళ్లలో అత్యధికం ఆర్‌ఎస్‌ఎస్, దాని అనుబంధ సంస్థలకు, బీజేపీ నేతలకు, హిందూమత ప్రచారకులకు ఈ ప్రభుత్వం కట్టబెడుతోంది. "ఇప్పటివరకు జరిగిన ఒప్పందాలలో 62 శాతం సైనిక పాఠశాలలు సంఘ్‌పరివార్, దాని అనుబంధ హిందూత్వ సంస్థలు, వ్యక్తులకు అప్పగించబడ్డాయి. కేంద్ర ప్రభుత్వ ప్రకటనలు, సమాచారహక్కు చట్టం ద్వారా అందిన వివరాలు దీనిని ధృవీకరిస్తున్నాయి." అని రిపోర్టర్స్ కలెక్టివ్ వివరించింది. ఈ రకమైన చర్య సైనిక్ స్కూళ్ల చరిత్రలో ఇదే మొదటిసారి అని ఈ నివేదిక పేర్కొనడం గమనార్హం.

రక్షణ మంత్రిత్వశాఖ పర్యవేక్షణలో, స్వయంప్రతిపత్తి కలిగిన "సైనిక్ స్కూల్ సొసైటీ" ఆధ్వర్యంలో నడిచే ఈ పాఠశాలల్లో ప్రయివేటు భాగస్వామ్యానికి ప్రవేశం లేదు. కానీ 2021లో బీజేపీ ప్రభుత్వం ఇందుకు తలుపులు తెరిచింది. ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యం నిధుల సమీకరణకు, మౌలిక వనరుల కల్పనకు ఉపయోగకరమని ఆనాడు ప్రభుత్వ పెద్దలు ప్రవచించారు. తీరాచూస్తే ఇది కేవలం ఒక ముసుగనీ, ఈ ముసుగులో సైనిక్ స్కూళ్లను కూడా కాషాయీకరించడమే వీరి ఉద్దేశ్యమని నేడు తేలిపోయింది. నేషనల్ డిఫెన్స్ అకాడమీ, ఇండియన్ నావల్ అకాడమీల్లో ప్రవేశాలకు అవసరమైన శిక్షణ ఇవ్వడంలో ఈ సైనిక్ స్కూళ్లది కీలకమైన పాత్ర. అటువంటి సంస్థలను ఎలాంటి హేతుబద్ధత లేకుండా బీజేపీ తన మాతృసంస్థకు, హిందూ మత ప్రచారకులకు ధారాదత్తం చేస్తోంది. సైనిక వ్యవస్థలో లౌకిక ప్రమాణాలను దెబ్బతీసే ఇలాంటి చర్యలు దేశానికి ఏమాత్రం శ్రేయస్కరం కాకపోగా ప్రమాదకరమైనవి.

సైంటిఫిక్ టెంపర్ అంటేనే గిట్టనివారికి విద్యావ్యవస్థలను అప్పగిస్తే ఏం జరుగుతుందీ? "పుస్తకాల గది నుంచి వచ్చే వైజ్ఞానిక తరమే సమాజానికి అవసరం" అంటాడు ప్రముఖ అమెరికన్ మానసిక శాస్త్రవేత్త ఆర్థర్ జాన్. మరి ఆ పుస్తకాల గదులను 'పూజగదులు'గా మార్చజూస్తున్న ఈ ప్రభుత్వ చర్యలను ఏమనాలి? మతం చుట్టూ తిరిగేదే జ్ఞానం అని భావించేవాళ్లు భావితరాలకు ఏం అందించగలరు? బహుశా స్వర్గ నరకాలకు దారులు చూపుతారు కాబోలు! పాతాళలోకానికి వెళ్లే సొరంగ మార్గాలను వెతికి చూపుతారు కాబోలు! ఈ సమస్త లోకాలను మోసే ఆదిశేషుని పరిమాణాన్ని, దానిమీద పవళించే విష్ణుమూర్తి చిరునామాను పట్టి ఇస్తారేమో...! డార్విన్ పరిణామవాదాన్ని, న్యూటన్ గురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని అంగీకరించనివారు అందించేది ఇంతకన్నా ఏముంటుంది...?! కండ్ల ముందే నిరూపించబడిన సత్యాన్ని, సైన్సును కాలదన్ని...రుజువులు లేని విశ్వాసాల ఆధారంగా చరిత్రను చూడలనేవాళ్లు అందించే చదువులు ఈ దేశాన్ని ఏ వైపునకు నడిపిస్తాయి? ఆధునిక వైజ్ఞానిక ప్రగతివైపుకా లేక మధ్యయుగాల చీకటి కాలానికా?

ఇప్పటికే రామాయణ కాలంలోనే విమానాలున్నాయి అంటాడొకడు. మహాభారతంలోనే టెస్టుట్యూబ్ బేబీలున్నా యంటాడు ఇంకొకడు. అది తాజ్‌మహల్ కాదు తేజోమహల్ అనీ, ఇది ఇండియా కాదు భారత్ అని, ప్యారిస్‌ను పురుషోత్తమ పట్టణమనీ, ఆస్ట్రేలియాను అస్త్రాలయ అనీ ఆధారాలు లేని విశ్వాసాలను తాము నమ్మడమేగాక దేశాన్నీ నమ్మమని శాసించ జూస్తున్నారు.

ఇలాంటి శక్తుల చేతులకు విద్యారంగాన్ని అప్పగిస్తే ఇక దేశంలో వైజ్ఞానిక స్పృహకు ఆస్కారముం టుందా? అందులోనూ రక్షణ రంగానికి కీలకమైన సైనిక పాఠశాలల్ని కట్టబెడితే దేశం భద్రంగా ఉంటుందా? మనుషుల్ని బానిసలుగా మార్చి తాము మాత్రం చక్రవర్తులుగా వెలగాలనుకునేవారి చర్యలు ఇలాగే ఉంటాయి. పౌరసమాజం తక్షణమే మేల్కొని తమ వివేకాన్ని ప్రదర్శించక పోతే... కాళ్లు మనవే అయినా.. నడకలు మనవి కాకుండాపోతాయి. కండ్లు మనవే కానీ... వాటి చూపుల్ని రాజ్యమే నిర్దేశిస్తుంది. ఏం చదవాలో, ఎలా ఆలోచించాలో నిర్ణయించడమే కాదు, ఆఖరికి మన నాలుక మీద రుచి ముద్రల్ని కూడా రాజ్యమే వేస్తుంది. హిందూత్వ శక్తులకు విద్యారంగాన్ని అప్పగిస్తే ప్రజాస్వా మ్యాన్ని తోసిరాజని నియంతృత్వాన్నే ప్రబోధిస్తారు.

మెయిల్ @ నవతెలంగాణ

రైతుల అంశమే ప్రధాన ఎజెండా కావాలి

రాబోయే ఎన్నికల్లో గెలవడానికి రాజకీయ ప్రధాన పార్టీలన్నీ ఉచితాల పేరుతో అనేక హామీలు ఇస్తున్నాయి కానీ దేశానికి అన్నంపెట్టే రైతన్నలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. గెలవకముందు అన్నీ తామై చూసు కుంటామని నమ్మబలికి గద్దెనెక్కిన తర్వాత కార్పొరేట్ల సేవలో తరిస్తున్నారు. వారు అడగకపోయినా పారిశ్రామికవేత్తలకు రుణమాఫీలు చేస్తున్నారు. అదే రైతులకు పండించిన పంటలకు కనీసం గిట్టుబాట ధరలు కూడా కల్పించడం లేదు. ఇదేనా దేశం అభివృద్ధి పథంలో పయనించడమంటే? పేదలకు రుణమాఫీ చేయడానికి నిధులు లేవని సాకులు చెబుతారు. అందరికీ రుణమాఫీ చేస్తే ప్రభుత్వం సంక్షోభంలో చిక్కుకుంటుందని భయపెడతారు. అలాంటప్పుడు సామాన్యుల దగ్గరికి ఎందుకు రావడం ఓట్లడగడానికి? అదే కార్పొరేట్ల దగ్గరికి వెళ్లొచ్చు కదా! కేంద్రం పీఎమ్ కిసాన్ యోజన రైతులకోసమేనని చెబుతోంది. మరీ దేశవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయి? 2014నుంచి దేశ వ్యాప్తంగా ఇప్పటివకు ఒక లక్షా 474మంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారని జాతీయ నేర రికార్డు బ్యూరో పేర్కొంది. దీని ప్రకారం గత తొమ్మిదేండ్లలో రోజుకు సగటున సుమారు 30మంది రైతులు దేశంలో ఆత్మహత్యలు చేసుకున్నారు. దీనికేం సమాధానం చెబుతారు? మహారాష్ట్రలో నాసిక్ నుంచి ముం బాయి వరకు ఆలిండియా కిసాన్ సభ ఆధ్వర్యంలో రైతులు లాంగ్ మార్చ్ చేస్తే 2018లో అక్కడి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసింది.అలాంటి ఉద్యమాలు దేశవ్యాప్తంగా రావాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని ఢిల్లీ నడివీధుల్లో రైతు ఉద్యమం కొనసాగు తోంది. ఎన్నికల్లో గెలిపించాలని తమ దగ్గరికి వచ్చే నాయకులను గతంలో ఇచ్చిన హామీల గురించి నిలదీయాలి. రైతుల అంశమే ప్రధాన ఎజెండాగా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టాలని డిమాండ్ చేయాలి.

- బి.బి.రామకృష్ణారావు

ప్రకృతి వైద్యానికి జీవం పోయాలి

దేశంలోనే పేరెన్నిక గల ఆయుష్ కళాశాలలు వైద్యవిద్యకు తలమానికంగా ఉన్న కళాశాలలు, పరి శోధన సంస్థలు హైదరాబాద్ నగరంలో ఉన్నాయి. గత పదేండ్లుగా ఇవి నిర్లక్ష్యం కాబడ్డాయి. గాంధీ ప్రకృతి చికిత్సాలయం, కళాశాల, ఎర్రగడ్డలోని ఆయుర్వేద, యునాని కళాశాలలు, రామాంతపూర్‌లోని హోమియోపతి కళాశాలలు శాశ్వత అధ్యాపకులు లేక వెలవెలబోతున్నాయి. ఉన్న అరకొర అధ్యాపకులు ఉద్యోగ విరమణ పొందడం వలన కొత్తగా అధ్యాపకుల నియామకానికి నోటిఫికేషన్ ఇవ్వకపోవడంతో నేడు ఈ కళాశాలలు శిథిలావస్థకు చేరుకున్నాయి. నగరం నడిబొడ్డున ఉన్న గాంధీ ప్రకృతి వైద్యశాలకు నిత్యం రోగుల తాకిడి ఎక్కువగా ఉంటున్నది. అందుకనుగుణంగా చికిత్స విభాగంలో సూపర్ వైజర్లు, డాక్టర్లు లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. అయినప్పటికీ అందుబాటులో ఉన్న డాక్టర్లు వారికి నాణ్యమైన వైద్య సేవలందించే ప్రయత్నం చేస్తున్నారు. అలాగే మన రాష్ట్రంలో వైద్య విద్యార్థులకు స్టైఫండ్ చాలా తక్కువగా ఉంది. పక్క రాష్ట్రం ఏపీతో పోల్చుకుంటే దాదాపు పదివేల రూపాయలు వ్యత్యాసం ఉంది. దీన్ని గమనించి తెలంగాణలోని హౌస్ సర్జన్లకు స్టైఫండ్‌ని పెంచడంతో పాటు సత్వరమే కళాశాలల్లో అధ్యాపకులు, డాక్టర్లను, ట్రీట్మెంట్ సెక్షన్ అసిస్టెంట్లను నియమించి ప్రకృతి వైద్యానికి జీవం పోయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

- డా. ఎం. అఖిల మిత్ర

ఎన్నికల బాండ్లు, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తాయి



ప్రొ. అరుణ్‌కుమార్

భారత సర్వోన్నత న్యాయస్థానం రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించిన ఎన్నికల బాండ్ల పథకం, నల్లడబ్బుతో ఎన్నికలకు నిధులు సమకూర్చే విధానానికి అంతం పలుకుతుందని అందరూ భావించారు. ఇదే జరిగి ఉండి ఉంటే, దేశానికి గొప్ప ప్రయోజనాలు కలిగే విధంగా భారత రాజకీయాలు మార్పు చెంది ఉండేవి. అన్నిటినీ మించి, అక్రమంగా నిధులను సమకూర్చే విధానం ఫలితంగా రాజకీయాల నియంత్రణ దాని చేతుల్లోకి వెళ్లడంతో, అది ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుంది. ఎన్నికల బాండ్లకు, భారతదేశంలో రాజకీయాలు నిర్వహించబడే తీరుకు రవ్వంత తేడా కూడా లేదు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు పెద్ద మొత్తంలో ఖర్చు చేసే అక్రమ నిధులతోనే ఎన్నికల పోరాటం కొనసాగుతుంది.

అనుభవం చాలా స్పష్టంగా ఉంది. ఒకవేళ రాజకీయాల్లో అసలు విషయం అప్రజాస్వామికంగా ఉంటే, ఎన్నికల బాండ్ల లాంటి మరమ్మతులు దానిని ప్రజాస్వామికంగా మార్చలేవు. భారత రాజకీయాల్లో అసలు విషయంలో లోటు ఏర్పాటు లాంఛనంగా మారడం వల్ల డబ్బు అవసరం పెద్ద మొత్తంలో ఏర్పడుతుంది. ముఖ్యంగా తాము ఎన్నిక కావడానికి నిధులను సమకూర్చిన వారి ప్రయోజనాల కోసం పాటుపడే ఎన్నికైన నాయకులు వారి స్వంత నియోజకవర్గ ప్రయోజనాల కోసం ప్రాతినిధ్యం వహించరు. స్వార్థప్రయోజనాల కోసం పాటుపడే వారే ఎన్నికవుతున్నారు.వారు చెప్పే దానికి, ఆచరించే దానికి తేడా స్పష్టంగా ఉంది.

ప్రభుత్వం ఇంక ఎంత మాత్రం ప్రజలచేత,ప్రజల కోసం ఎన్నుకోబడే, ప్రజల ప్రభుత్వం కాదు, కాబట్టి చెప్పే దానికి, ఆచరించే దానికి మధ్య ఉన్న తేడా ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుంది. ప్రభుత్వ విధానాల నుండి ప్రజలు ప్రయోజనాలు పొందక పోవడం, అభివృద్ధి నుండి కలిగే లాభాలపై స్వార్థ ప్రయోజనాలకు అదుపు సాధించడాన్ని అశేష ప్రజానీకం చూస్తున్నారు. ఇది విధానాల రూపకల్పనలోనే ఉంది. విధానాలను, చాలా తెలివిగా జాతీయ ప్రయోజనాలకు సంబంధించినవిగా కనిపించేట్లు రూపొందిస్తారు.

> బాండ్లను కేవలం ఒక రాజకీయ పార్టీకి మాత్రమే ఇవ్వవచ్చు కానీ వ్యక్తులకు ఇచ్చే అవకాశం లేదు. కాబట్టి, వ్యక్తికి అక్రమ నిధులు అవసరమవడం కొనసాగింది. నిధులను పొందిన పార్టీ కేవలం ఎన్నికల కోసం మాత్రమే కాక అన్ని రకాలుగా అంటే కార్యాలయాల ఏర్పాటుకు, ప్రతిపక్ష పార్టీల నేతృత్వంలోని ప్రభుత్వాలను అస్థిరపరచడానికి కూడా ఆ నిధులను ఉపయోగించవచ్చు. అందువల్ల, ఎన్నికల బాండ్లు అనే పేరు అనుగుణంగా ఉంది. లాభాల్లో 7.5 శాతాన్ని మాత్రమే ఇవ్వాలనే పరిమితిని ఎత్తివేశారు కాబట్టి ఎంత డబ్బునైనా లంచంగా ఇవ్వవచ్చు. నష్టాలలో ఉన్న కంపెనీలు కూడా విరాళాలను ఇవ్వవచ్చు. విదేశీ కంపెనీలు కూడా విరాళాలు ఇవ్వడానికి వీలుగా తలుపులు తెరుస్తూ, ఉనికిలోలేని షెల్ కంపెనీలను ఉపయోగించుకోవచ్చు.

వాస్తవానికి, వారు స్వార్థ ప్రయోజనాల్నిజాతీయ ప్రయోజనాలుగా నిర్వచిస్తారు. అణగారిన వర్గాల ప్రయోజనాల కంటే కూడా వారు స్వార్థ ప్రయోజనాలకే ప్రాధాన్యతనిస్తారు.

ఉదాహరణకు, పేదరికం, నిరుద్యోగం, అనారోగ్యం, హీనమైన విద్యా ప్రమాణాలు కొనసాగితే, అవి సహజమైనవిగా పరిగణించి మార్కెట్ శక్తులకు వదిలి వేస్తారు. మార్కెట్ ద్వారా ఈ సేవలను సమకూర్చే వ్యాపారులకు రాయితీలు మంజూరు చేస్తారు. దీని ఫలితంగా వాటిని సమకూర్చుకోలేని పేదల అసమర్థత అంతరాల పెరుగుదలకు దారితీస్తుంది. ఆ రాయితీలు కూడా ప్రభుత్వ రంగంలో వనరుల లభ్యతను తగ్గిస్తుంది. దానివల్ల అది ఈ సేవలను అవసరమైన స్థాయిలో సమకూర్చలేక పోతుంది. సరిపోని ప్రభుత్వరంగ సేవలు అణగారిన వర్గాల ప్రయోజనాల్ని దెబ్బతీస్తాయి.ఉదాహరణకు, 14 నుండి 18 ఏండ్ల మధ్య వయస్సులో ఉన్న పిల్లల్లో 40 శాతం మంది చదవలేని, రాయలేని, రెండవ తరగతి స్థాయి లెక్కల్ని చేయలేని స్థితిలో ఉన్నారని అన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్ (ఏఎస్ఈఆర్) తాజా నివేదిక చెబుతోంది. వారి పేదరికాన్ని అంతం చేసే ఉన్నత నైపుణ్యాలను వారు సాధించలేక పోతున్నారు. కాబట్టి, విద్య ఉన్నత ప్రాధాన్యతను ఎందుకు పొందలేకపోతున్నది? ఎందుకంటే, పైనుంచి కిందకి జరిగే అభివృద్ధి క్రమంలో వనరులను, ఉన్నత వర్గాల వారే ఆక్రమించుకుంటారు. చట్టబద్ధంగా పొందే లాభాలతో సంతృప్తి చెందని వ్యాపారాలు, అప్రకటిత ఆదాయాలను ఉపయోగించి అక్రమ సంపాదనను ఆశ్రయిస్తాయి. అది నల్ల ఆర్థిక వ్యవస్థ నేర్పరుస్తుంది. ఈ చట్టవిరుద్ధత క్రమబద్ధమైనది, వ్యవస్థీకృతమైనది. అయితే విధాన నిర్ణేత, కార్యనిర్వాహకుడు వ్యవస్థల్ని ధ్వంసం చేసే దానిలో భాగంగా ఉన్నప్పుడు మాత్రమే అది సాధ్యమవుతుంది. ఇది నల్ల ఆదాయ సృష్టికి ఆధారమయ్యే త్రయం.

దీనికి ప్రభుత్వ సిబ్బంది బలహీనమైన జవాబుదారీతనం తోడై భారతదేశంలో ప్రజాస్వామ్యానికి లోటుకు కారణమవుతున్నది. సమాజంలో ప్రబలంగా ఉన్న విశాల భూస్వామ్య మనస్తత్వంతో ఇది బలపడుతుంది. అధికారం ముందు వ్యక్తులు సాష్టాంగపడటానికి దారితీస్తుంది. ప్రజాస్వామ్యాన్ని సమర్థిస్తాయని అనుకుంటున్న సంస్థల్లో ఇది స్పష్టంగా కనిపిస్తుంది.

ఎన్నికల్లో డబ్బు పాత్ర

ఓటింగ్ సాధారణంగా అభ్యర్థి పని విధానం పై ఆధారపడి ఉండదు కానీ కులం, మతం, ప్రాంతంపై ఆధారపడి ఉంటుంది. వీటి ప్రాతిపదికనే, ఎన్నికల్లో విజయం సాధించడానికి ప్రజల్లో విభజన తీసుకొని వస్తారు. ఎన్నికల ముందు ఓటు బ్యాంకుల్ని పెంచి పోషించి, ఓటర్లకు డబ్బులు పంచుతారు. కొంతమందికి డబ్బు ఇచ్చి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తారు. ప్రదర్శనలకు, మీటింగ్‌లకు హాజరయ్యేందుకు డబ్బులిచ్చి ప్రజా సమూహాలకు భోజనాలు, రవాణా సౌకర్యాలు కల్పించి సమీకరణలు చేస్తారు. ఓటర్లలో జోష్ తెచ్చేందుకు పెద్ద పెద్ద ర్యాలీలు నిర్వహిస్తారు. వాటి కోసం పోస్టర్లు, కటౌట్లు అవసరం. పహిల్వాన్లను కిరాయికి తెచ్చుకుంటారు, మీడియాను సంతోషపెడతారు. ఇలాంటి వాటికి పెద్ద మొత్తంలో డబ్బు అవసరం ఉంటుంది. ఒక పెద్ద పార్లమెంటరీ నియోజకవర్గానికి ఖర్చుల నిమిత్తం అనుమతించబడిన 95 లక్షల కంటే మించిన డబ్బు అవసరం. దీని గురించి తెలిసిన వారు 50 కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని చెబుతున్నారు. ఆ విధంగా ఒక అభ్యర్థి 49 కోట్ల రూపాయల నిధులను అక్రమంగా సమీకరించుకోవాల్సి ఉంటుంది. ఈ మొత్తానికి మించి తన రాజకీయాలకు, తన పార్టీ కార్యాలయాల నిర్వహణకు, జన సమీకరణకు ఒక పార్టీ మళ్లీ అక్రమ నిధుల ద్వారానే ఖర్చు చేస్తుంది.

ఈ నేపథ్యంలో ఎన్నికల బాండ్ల పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం, రాజకీయ పార్టీలు చట్టబద్ధంగా నిధులను సమ కూర్చుకునే అవకాశం కల్పిస్తుందనీ, అక్రమ పద్ధతుల్లో వచ్చే నిధులపై వారు ఆధారపడడం తగ్గుతుందనే వాదన ఉండేది. అయితే, ఒక రాజకీయ పార్టీకి ఎవరు, ఎందుకు (చట్టబద్ధంగా కానీ,చట్టవిరుద్ధంగా కానీ) నిధులు సమకూర్చుతున్నారో ఓటర్లకు తెలియక పోవడం వల్ల ఈ పథకం అమల్లోకి వచ్చిన మొదటి రోజు నుండి, ఇది పారదర్శకంగా లేదనే విమర్శలను ఎదుర్కొంటున్నది. పొందిన సహాయానికి ప్రతిఫలంగా తెల్ల డబ్బు రూపంలో లంచం ఇచ్చే అవకాశాన్ని ఈ పథకం కల్పిస్తుంది. డబ్బును పెద్ద మొత్తంలో వ్యాపారులు, ధనికులు మాత్రమే ఇవ్వగలుగుతారు కాబట్టి, వారి పలుకుబడి, వారు అవకతవకలకు పాల్పడే అవకాశాలు బాగా పెరుగుతాయనే అంచనా కూడా ఉంది. బాండ్లను కేవలం ఒక రాజకీయ పార్టీకి మాత్రమే ఇవ్వవచ్చు కానీ వ్యక్తులకు ఇచ్చే అవకాశం లేదు. కాబట్టి, వ్యక్తికి అక్రమ నిధులు అవసరమవడం కొనసాగింది. నిధులను పొందిన పార్టీ కేవలం ఎన్నికల కోసం మాత్రమే కాక అన్ని రకాలుగా అంటే కార్యాలయాల ఏర్పాటుకు, ప్రతిపక్ష పార్టీల నేతృత్వంలోని ప్రభుత్వాలను అస్థిరపరచడానికి కూడా ఆ నిధులను ఉపయోగించవచ్చు. అందువల్ల, ఎన్నికల బాండ్లు అనే పేరు అసంబద్ధంగా ఉంది. లాభాల్లో 7.5 శాతాన్ని మాత్రమే ఇవ్వాలనే పరిమితిని ఎత్తివేశారు కాబట్టి ఎంత డబ్బునైనా లంచంగా ఇవ్వవచ్చు. నష్టాలలో ఉన్న కంపెనీలు కూడా విరాళాలను ఇవ్వవచ్చు. విదేశీ కంపెనీలు కూడా విరాళాలు ఇవ్వడానికి వీలుగా తలుపులు తెరుస్తూ, ఉనికిలోలేని షెల్ కంపెనీలను ఉపయోగించుకోవచ్చు.

బయటపడిన ఆశ్రిత వాదం

రాజకీయ పార్టీలకు అవసరమైన మొత్తం నిధుల్లో ఎన్నికల బాండ్లు కొద్ది భాగమే అయినప్పటికీ కూడా అందుబాటులో ఉన్న వివరాలు భారత రాజకీయాలు, ఎన్నికల లక్షణాల గుట్టు విప్పుతున్నాయి. విధాన నిర్ణేతల నుండి అనుకూల విధానాల కోసం, తప్పులు చేసినందుకు విచారణ చేయకుండా తప్పించుకోవడానికి, భవిష్యత్తు కోసం పెట్టుబడిగా రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చు తున్నట్టు వివరాలు చెబుతున్నాయి. చివరి కేటగిరీ కింద అధికారం లేని రాజకీయ పార్టీలు కూడా నిధులను పొందుతున్నాయి. విధా నాలను తారుమారు చేయడం లేదా విధానాల అమలులో ప్రాధాన్యతలు పొందేలా, వ్యాపారానికి మొదటి కేటగిరీ (అనుకూల విధానాలు) అవకాశం కల్పిస్తుంది. ఉదాహరణకు, పర్యావరణం క్లియరెన్స్ లేదా కాంట్రాక్ట్ పొందడం లాంటివి. రెండో కేటగిరీ ఒత్తిడితో, బలవంతంగా ఒప్పించే విధానం. దీనిలో నియమనిబంధనలు చాలా సంక్లిష్టంగా ఉంటాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టొరేట్ లాంటి ఏజెన్సీలు నియమాల ఉల్లంఘనను గుర్తించి, విచారణ చేపట్టవచ్చు. ఈ విచారణ ప్రక్రియ శిక్షగా మారేలా కేసును సాగదీయవచ్చు. నియమాలను ఉల్లంఘించి, దగ్గర మార్గాల్లో తమ పనుల్ని చేయించుకునే కొన్ని వ్యాపారాలపై ఒత్తిడి తేవడం చాలా తేలిక. వేధింపుల నుండి తప్పించుకోడానికి డబ్బులు ముట్టజెప్పే కొన్ని వ్యాపారాలు కూడా ఉన్నాయి. కొన్ని పనులు చేయించుకున్న దానికి ప్రతిఫలంగా (క్విడ్ ప్రో ఖో) కొందరు విరాళాలు అందజేశారని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇచ్చిన వివరాలు తెలియజేస్తున్నాయి. డబ్బు వచ్చిన మార్గం, విధానాల్ని తారుమారు చేసే దానితో ఉన్న సంబంధాన్ని, పూర్తి విశ్లేషణ బట్టబయలు చేస్తుంది. ఇది కూడా నేరాన్ని బహిర్గతం చేస్తుంది.



> రాజకీయ నాయకత్వం జవాబుదారీతనంతో పనిచేసే ఒక ప్రజాస్వామ్యంలో ఎన్నికల పోరాటం చేయడానికి పెద్ద మొత్తంలో నిధుల అవసరం గానీ, ఎన్నికల బాండ్లను రహస్యంగా కొనాల్సిన అవసరం గానీ లేదు. నిర్దేశించబడిన వ్యయ పరిమితికి మించి ఖర్చు చేయాల్సిన అవసరం కూడా లేదు. ఎన్నికల బాండ్ల పథకం కేవలం భారత ప్రజాస్వామ్యం యొక్క పెరుగుతున్న బలహీనతను మాత్రమే నొక్కి చెపుతుంది. ఇది ఒక ఆదర్శవంతమైన పరిస్థితుల్లో పనిచేసి ఉండెడిది అయితే అప్పుడు దాని అవసరం ఉండేది కాదు. ప్రతిపక్షాలను, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచేందుకే దీనిని రూపొందించినట్టు కనపడుతుంది.

రాజకీయ నాయకత్వం జవాబుదారీతనంతో పనిచేసే ఒక ప్రజాస్వామ్యంలో ఎన్నికల పోరాటం చేయడానికి పెద్ద మొత్తంలో నిధుల అవసరం గానీ, ఎన్నికల బాండ్లను రహస్యంగా కొనాల్సిన అవసరం గానీ లేదు. నిర్దేశించబడిన వ్యయ పరిమితికి మించి ఖర్చు చేయాల్సిన అవసరం కూడా లేదు. ఎన్నికల బాండ్ల పథకం కేవలం భారత ప్రజాస్వామ్యం యొక్క పెరుగుతున్న బలహీనతను మాత్రమే నొక్కి చెపుతుంది.ఇది ఒక ఆదర్శవంతమైన పరిస్థితుల్లో పనిచేసి ఉండెడిది అయితే అప్పుడు దాని అవసరం ఉండేది కాదు. ప్రతిపక్షాలను, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచేందుకే దీనిని రూపొం దించినట్టు కనపడుతుంది.

("ద హిందూ" సౌజన్యంతో)

(వ్యాస రచయిత జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీలో రిటైర్డ్ ఎకనామిక్స్ ప్రొఫెసర్)

అనువాదం: బోడపట్ల రవీందర్, 9848412451

అందని కలగానే 'అందరికీ ఆరోగ్యం'



డా. కె.శివబాబు

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ఆవిర్భావ దినమైన ఏప్రిల్ 7న ప్రతి ఏటా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహించబడుతోంది. ఈ సందర్భంగా ప్రజారోగ్య పరిరక్షణలో ప్రాధాన్యత కలిగిన ఏదో ఒక అంశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు డబ్ల్యూహెచ్ఓ ప్రతిఏటా ప్రకటిస్తుంది. 2024 సంవత్సరానికి గాను "నా ఆరోగ్యం -నా హక్కు" అన్న అంశాన్ని ప్రకటించింది. ప్రతివ్యక్తికీ "ఆరోగ్యం ప్రాథమిక హక్కు"గా గుర్తించిన ఏడు దశాబ్దాల తర్వాత నేటి పరిస్థితి మనం స్థూలంగా అవగాహన చేసుకోవాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ 1948లో ఆరోగ్యం ప్రతి మనిషికీ ప్రాథమిక హక్కుగా గుర్తించింది. అనేక అంతర్జాతీయ, ప్రాంతీయ మానవ హక్కుల ఒప్పందాలలో కూడా ఆరోగ్యం ప్రజలకు ప్రాథమిక హక్కుగా గుర్తించబడింది. ప్రపంచ ఆరోగ్యసంస్థలోని సభ్య దేశాలన్నీ అత్యున్నత ప్రమా ణాలు కలిగిన ఆరోగ్య హక్కును పౌరులందరికీ కల్పించేలా ఒప్పందంలో భాగస్వాములయ్యాయి. కానీ ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల ఆర్థిక ప్రణాళికలలో భాగంగా ఆరోగ్యం గురించి కేటాయింపులు, నామ మాత్రపు కృషి తప్పించి ప్రత్యేక లక్ష్యాలు, విధానాల గురించి చర్చ 1978 సంవత్సరానికి ముందు జరగలేదు. ప్రపంచ జనాభాలో సగం కంటే ఎక్కువగా ఉన్న 450 కోట్ల మందికి అవసరమైన మేరకు ఆరోగ్య సంరక్షణ కల్పించబడటం లేదని 2021 గణాంకాలు తెలియజేస్తున్నాయి.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆరోగ్యాన్ని ఈ విధంగా నిర్వచించింది. ఆరోగ్యమంటే కేవలం వ్యాధి లేక బలహీనత లేకపోవడం కాదు. ఒక పరిపూర్ణమైన శారీరక, మానసిక, సామాజిక స్వస్థత కలిగి వుండటం. ఈ నిర్వచనాన్ని మనం సమగ్రంగా అర్థం చేసుకోవాల్సి వుంది. ఆరోగ్యమంటే కేవలం ఒక వైద్యుని సంప్రదించగలగడమో, మందులు వాడు కోగలగడమో, ఒక శస్త్రచికిత్స చేసుకోగలగడమో అనుకోవడం కాదు.. శారీరక, మానసిక, సామాజిక స్వస్థతల్ని కలిగి వుండటమే ఆరోగ్యమన్న పదానికి పరిపూర్ణమైన నిర్వచనంగా మనం అర్థం చేసుకోవాలి. శారీరక స్వస్థత అంటే హానిరహితమైన పోషకాహారం కలిగివుండటం, పరిశుభ్రమైన తాగునీటి వసతి కలిగివుండటం, పరిశుభ్రమైన వాతావరణం కలిగివుండటం వంటి హక్కులతో ముడిపడి వుంటుంది. మానసిక ఆరోగ్యమంటే తమ వ్యక్తిగత సామర్థ్యాలను సద్వినియోగం చేసుకోగలగడం, దైనందిన జీవన ఒత్తిడులను ఎదుర్కోగలగడం, మెరుగైన సమాజానికి దోహదపడగలగడం వంటి అంశాలు కలిగి వుంటుంది. సామాజిక స్వస్థత అంటే సరైన విద్యా వకాశాలు, ఉపాధి అవకాశాలు, గృహవసతి, అంతరాలు లేని సామాజిక జీవితం, వివిధ వర్గాల ప్రజల మధ్య సౌభ్రాతృత్వం, హింస నుండి స్వేచ్ఛ, వ్యక్తిగత అంశాల గోప్యతకు, రాజ్యాంగం కల్పించిన మానవహక్కులకు భరోసా వంటి అంశాలు కలిగి వుంటుంది. ఇంతటి సమగ్రమైన నిర్వచనం కలిగిన ఆరోగ్యాన్ని కేవలం ఆసుపత్రుల సంఖ్య, వైద్యుల సంఖ్య, మందుల లభ్యత వంటి అంశాల ఆధారంగా పరిశీలించకూడదు.

ప్రజలందరికీ ఆరోగ్యం అందించాలంటే ప్రభుత్వాలు తమ ఎజెండాలో ఈ అంశాలన్నింటికీ ప్రాధాన్యత ఇచ్చి తగినన్ని వనరుల్ని కేటాయించి ప్రణాళికలు రూపొందించాల్సి వుంది. ప్రజలందరికీ ఆరోగ్యాన్ని కల్పించాలన్న అజెండాను 1978లో అప్పటి సోవియట్ యూనియన్‌లో జరిగిన ప్రపంచ దేశాల సదస్సులో ఆల్మా-ఆటా డిక్లరేషన్ ద్వారా ఆ సదస్సులో పాల్గొన్న 134 దేశాలు ఆమోదించాయి. 2000 సంవత్సరం నాటికి అందరికీ ఆరోగ్యం అందించాలన్న ఆ డిక్లరేషన్‌లోనే అందుకు సరైన మార్గం పటిష్టమైన ప్రాథమిక ఆరోగ్య సంరక్షణా వ్యవస్థను రూపొందించు కోవడమే అని కూడా పేర్కొన్నాయి. అందుకనుగుణంగా తదనంతర కాలంలో ఆయా దేశాలు తమ తమ జాతీయ ఆరోగ్య విధానాలు రూపొందించుకున్నాయి. ఈ క్రమంలోనే ఆల్మా-ఆటా డిక్లరేషన్ తర్వాత 1983లో మనదేశ జాతీయ ఆరోగ్య విధానం ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ ప్రధానాంశంగా రూపొందించబడింది. ఈ డిక్లరేషన్ అనంతర కాలంలో కూడా మెజారిటీ దేశాలలో అందరికీ ఆరోగ్యం సుదూరపు కలగానే మిగిలిపోయింది. ఈ నేపథ్యంలో ఆల్మా-ఆటా డిక్లరేషన్ చేయబడ్డ నలభై సంవత్సరాల తర్వాత 2018 అక్టోబర్‌లో కజకిస్థాన్ రాజధాని ఆస్తానాలో జరిగిన ఆరోగ్య విధాన సదస్సులో 120 దేశాలు పాల్గొన్నాయి. సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సాధనలో లోపాలు సరిదిద్ది ప్రజలందరికీ అత్యున్నత స్థాయి ఆరోగ్య సంరక్షణను పొందే హక్కును అమలు జేస్తామని తీర్మానించాయి. 'ఆస్తానా డిక్లరేషన్' అనంతరం కూడా మనదేశంలో ఆరోగ్యంపై కేటాయింపులు అరకొరగానే కొనసాగుతున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ స్థూల జాతీయోత్పత్తిలో కనీసం ఐదుశాతం ప్రజారోగ్యం కోసం కేటాయించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది. తాజా గణాంకాలు పరిశీలిస్తే 2022-2023 ఆర్థిక సంవత్సరంలో ప్రజారోగ్యంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెడుతున్న ఖర్చు జీడీపీలో 2.1 శాతం మాత్రమే ఉంది.



> మనదేశంలో సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణా వ్యవస్థను బలోపేతం చేయలేని స్థితికి కోవిడ్-19 సంక్షోభం తార్కాణంగా నిలుస్తుంది. కరోనా సంక్షోభంలో సంభవించిన మరణాలు మనదేశ ఆరోగ్య సంరక్షణా వ్యవస్థలోని లోటుపాట్లను బట్టబయలు చేసాయి. వైద్య వ్యవస్థ సంసిద్ధత కొరత, ఆక్సిజన్ లభ్యత లోపం, సరిపడా లేని పడకల లభ్యత వంటి అంశాలు ఆరోగ్య సంరక్షణా వ్యవస్థలో దీర్ఘకాలికంగా నెలకొన్న దుస్థితిని ప్రతిబింబించాయి. అరకొర కేటాయింపులు, సిబ్బంది, ప్రాణావసర మందులు, వైద్య సామాగ్రి కొరతల వంటివి ఇందుకు దారితీసాయి. ఇలాంటి పరిస్థితి రాకుండా భవిష్యత్తు ఆరోగ్య భద్రతపై ప్రభుత్వాలు దృష్టిపెట్టాలి.

ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థ పటిష్టం కాకుండా ద్వితీయ, తృతీయ స్థాయి ఆసుపత్రులను, స్పెషలిస్టుల సంఖ్యను పెంచడం ద్వారా ప్రయత్నించినట్లయితే ప్రజారోగ్య సాధనకు చేసే కృషి పదేపదే విఫలమవుతుంది. సమగ్రమైన ప్రాథమిక ఆరోగ్య సంరక్షణా వ్యవస్థను ఏర్పరచడం ద్వారా మాత్రమే ఏ దేశమైనా ప్రజారోగ్య సాధనలో ముందడుగు వేయగలుగుతుంది. అందుకే ఆరోగ్య హక్కు సాధనను అర్థం చేసుకోవాలంటే ముందుగా ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థను అవగాహన చేసుకోవాలి. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణలో నాలుగు కీలకమైన అంశాలు ఆవిష్కృతం కావాలి. ఒకటి భౌగోళికం గా అన్ని ప్రాంతాలలో సమానమైన వైద్యసౌకర్యాలు, మానవ జీవన ప్రమాణాలు సాధ్యమవ్వాలి. ఇప్పటికీ మనదేశంలో గ్రామీణ ప్రాంతాలు, ఆటవీ, గిరిజన మారుమూల పల్లెల్లో సరైన రవాణా, వైద్య సౌకర్యాలు అందుబాటులో లేవు. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల వలన వందల కొద్దీ మరణాలు సంభవిస్తున్నాయి.

రెండవది శాఖల మధ్య సమన్వయం. ఉదాహరణకు ఒక గ్రామంలో అతిసార ప్రబలితే చికిత్సకు వైద్యాధికారుల ఆధ్వర్యంలో వైద్యశిబిరం పెట్టి మందులు అందజేసి, సెలైన్ సీసాలు ఎక్కించినంత మాత్రాన పరిష్కారం కాదు. ఆ గ్రామంలో అతిసార వ్యాధి ప్రబలడానికి మంచినీటి ట్యాంక్‌లో లేదా తాగునీటి పైపులైన్‌లలో కాలుష్యం కారణమై ఉంటే దానిని సరిచేసే పనికి సంబంధిత నీటి పారుదల శాఖ పూనుకోవాల్సి వుంటుంది. మూడవది ప్రజల భాగస్వామ్యం. ప్రజారోగ్య ప్రణాళికలు విజయవంతంగా అమలవడానికి ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి. నాలుగవది సరైన సాంకేతికత. స్థానిక అవసరాల్ని తీర్చగలిగేవి. ఉపయోగించే వారికి (వైద్యసిబ్బంది), ఉపయోగపెట్టుకునే వారికి(ప్రజలు) అందుబాటులో ఉండేవి. శాస్త్రీయ నిరూపణ కలిగినవి. మనదేశంలో సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణా వ్యవస్థను బలోపేతం చేయలేని స్థితికి కోవిడ్-19 సంక్షోభం తార్కాణంగా నిలుస్తుంది. కరోనా సంక్షోభంలో సంభవిం చిన మరణాలు మనదేశ ఆరోగ్య సంరక్షణా వ్యవస్థలోని లోటుపాట్ల ను బట్టబయలు చేసాయి. వైద్య వ్యవస్థ సంసిద్ధత కొరత, ఆక్సిజన్ లభ్యత లోపం, సరిపడా లేని పడకల లభ్యత వంటి అంశాలు ఆరోగ్య సంరక్షణా వ్యవస్థలో దీర్ఘకాలికంగా నెలకొన్న దుస్థితిని ప్రతిబింబించాయి. అరకొర కేటాయింపులు, సిబ్బంది, ప్రాణావసర మందులు, వైద్య సామాగ్రి కొరతల వంటివి ఇందుకు దారితీసాయి.

ఇలాంటి పరిస్థితి రాకుండా భవిష్యత్తు ఆరోగ్య భద్రతపై ప్రభుత్వాలు దృష్టిపెట్టాలి. ఆరోగ్యం ప్రజల హక్కుగా ఆచరణలో సాధ్యమయ్యేందుకు జీడీపీలో ఐదుశాతం బడ్జెట్ కేటాయించాలి. వ్యాధి చికిత్సకంటే ముందు వ్యాధి నివారణకు ప్రాధాన్యత ఉండే దిశగా ఆరోగ్య సంరక్షణా వ్యవస్థలో మార్పులు చేయాలి. ఆరోగ్యకరమైన సమాజాన్ని సాధించేందుకు అత్యంత కీలకమైన ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి కృషి చేయాలి. ప్రజలందరికీ రక్షిత నీటి సరఫరా, పారిశుధ్య కల్పన, గృహవసతి కల్పించాలి. ఉపాధి, సామాజిక సామరస్యం వంటి అంశాల సాధనకు చిత్తశుద్ధితో కూడిన విధానాల్ని పాలక, ప్రతిపక్ష రాజకీయ పార్టీలు పోషించాలి.

(ఏప్రిల్ 7 ప్రపంచ ఆరోగ్య దినోత్సవం)

మందుల ధరల పెరుగుదలకు

బీజేపీ విధానాలే కారణం

• డాక్టర్ సంజయ్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీజేపీ అనుసరిస్తున్న విధానాల కారణంగానే మందుల ధరలు పెరగడానికి కారణమని తెలంగాణ స్టేట్ ఫార్మసీ కౌన్సిల్ మాజీ అధ్యక్షులు, ఫార్మకాలజిస్ట్ డాక్టర్ ఎ.సంజయ్ రెడ్డి తెలిపారు. ఏప్రిల్ ఒకటి తర్వాత తయారయ్యే మందుల ధరలను 10.75 శాతం పెంచాలని నిర్ణయించిన నేపథ్యంలో శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఔషధాల పెంపు ప్రతి కుటుంబానికి పెనుభారంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పదేండ్ల క్రితం ఫార్మా కంపెనీలకు ఐటీ నుంచి మినహాయింపు ఉండేదనీ, బీజేపీ అధికారంలోకి వచ్చాక ఐటీతో పాటు జీఎస్టీ తదితర పన్నులు విధిస్తున్నదని తప్పుపట్టారు. పదేండ్ల క్రితం కంపెనీలు మినహాయింపుతో మిగిలిన నిధులను రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌కు ఉపయోగించేవనీ, ఇప్పుడు పరిశోధన తగ్గిందని చెప్పారు. దీనికి తోడు ప్రభుత్వ రంగ సంస్థలైన ఐడీపీఎల్, హిందుస్థాన్ యాంటీబయాటిక్స్ లిమిటెడ్ వంటి సంస్థలను మూసేయడం కూడా పెరుగుదలకు దారి తీశాయన్నారు. ఔషధాల తయారీకి సంబంధించి ముడిసరుకు కోసం ఎక్కువగా చైనా తదితర దేశాలపై ఇప్పటికీ ఆధారపడాల్సిన పరిస్థితి ఇప్పటికీ నెలకొని ఉందని చెప్పారు. 923 రకాల ఫార్ములాలతో తయారయ్యే మందుల ధరలు పెరగడమంటే ప్రతి కుటుంబంపై అదనపు భారం పడినట్టేనని తెలిపారు.

మధుమేహం, బీపీ వంటి దీర్ఘకాలిక రోగులున్న కుటుంబాలకు ఇది మరింత ఆర్థిక భారమని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో ప్రత్యేకంగా ఫార్మా పాలసీని తీసుకువచ్చి సామాన్యులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు బల్క్ డ్రగ్ పార్కులను ఏర్పాటు చేసి ఎఫ్ల్యుయెంట్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ల ఏర్పాటు ఖర్చును ప్రభుత్వం భరించడంతో పాటు ఉచితంగా భూమిని కేటాయించి ఫార్మా కంపెనీలను ప్రోత్సహించాలని సూచించారు. నూతన ఫార్మా కంపెనీ పాలసీ ని ఫార్మసీ టెక్నికల్ పర్సన్స్ ద్వారా రూపొందించాలని కోరారు.

ఎప్‌సెట్‌కు 3.31 లక్షల దరఖాస్తులు

• ఆలస్య రుసుం లేకుండా నేడే ఆఖరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్ (ఎంసెట్)కు 3,31,934 దరఖాస్తులొచ్చాయి. ఆలస్య రుసుం లేకుండా దరఖాస్తు చేసుకునే గడువు శనివారం వరకే ఉన్నది. ఆలస్య రుసుంతో మే ఒకటో తేదీ వరకు దరఖాస్తు చేసేందుకు అవకాశమున్నది. ఈ మేరకు ఎప్‌సెట్ కన్వీనర్ బి డీన్‌కుమార్, కోకన్వీనర్ కె విజయకుమార్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగానికి 2,40,150 మంది, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగానికి 91,497 మంది, ఆ రెండు విభాగాలకూ 287 మంది కలిపి మొత్తం 3,31,934 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని వివరించారు. మే ఏడు నుంచి 11వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ఎప్‌సెట్ రాతపరీక్షలను నిర్వహిస్తారు. మే ఏడు, ఎనిమిది తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం రాతపరీక్షలను, తొమ్మిది నుంచి 11 వరకు ఇంజినీరింగ్ విభాగం రాతపరీక్షలు జరుగుతాయి. ఇతర వివరాల కోసం https://eapcet.tsche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది.

ఏడోసారి వడ్డీ రేట్లు యథాతథం

ముంబయి : హెచ్చు వడ్డీ రేట్ల నుంచి ఈ దఫా అయినా ఉపశమనం లభిస్తుందని ఆశించిన రుణ గ్రహీతలకు ఆర్బీఐ నిరాశనే కల్పించింది. వరుసగా ఏడో సారి కీలక వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. రెపో రేటును 6.5 శాతంగానే కొనసాగిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. మూడు రోజుల పాటు సాగిన ఆర్బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) భేటీ శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆ వివరాలను శక్తికాంత దాస్ మీడియాకు వెల్లడించారు. రెపో రేటును యథాతథంగా కొనసాగించాలని ద్రవ్య పరపతి కమిటీ ఉంచేందుకు ద్రవ్య పరపతి కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ పరిణామక్రమానికి ఆర్బీఐ ప్రయాణానికి దగ్గరి సంబంధం ఉందన్నారు. సంస్థపై ఉన్న బహుళ బాధ్యతలను నిర్వర్తిస్తూనే కొత్త సవాళ్లు, అంశాలను స్వీకరిస్తామన్నారు. కొత్త ఆవిష్కరణల కోసం ప్రయత్నిస్తామని తెలిపారు. ఆర్బీఐ ఇటీవలే 90వ వార్షికోత్సవం నిర్వహించుకున్న నేపథ్యంలో వ్యాఖ్యానించారు ఆర్థిక వృద్ధి గాడిలో పడిందని శక్తికాంత దాస్ పేర్కొన్నారు. 2023 డిసెంబర్‌లో 5.7 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం.. గడిచిన జనవరి, ఫిబ్రవరి నెలల్లో 5.1 శాతానికి తగ్గిందన్నారు. ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి కట్టడి చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫిబ్రవరిలో ఆహార ద్రవ్యోల్బణ ఒత్తిడి పెరిగింది. ద్రవ్యోల్బణ పెరుగుదలపై ఆర్బీఐ నిరంతరం అప్రమత్తంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో భారత వృద్ధి రేటు 7 శాతంగా ఉండొచ్చని అంచనా వేశారు. ప్రస్తుత జూన్ త్రైమాసికంలో 7 శాతం, సెప్టెంబరులో 6.9 శాతం, మూడు, నాలుగు త్రైమాసికాల్లో 7 శాతం చొప్పున వృద్ధి రేటు ఉండొచ్చన్నారు. ప్రపంచ వృద్ధి పుంజుకుంటోందన్నారు. ముడి చమురు ధరల పెరుగుదలను నిశితంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. గ్లోబల్ జీడీపీలో రుణాల నిష్పత్తి అధికంగా ఉండటంతో అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలపై దాని ప్రతికూల ప్రభావం పడుతోందన్నారు. గ్రామీణ డిమాండ్ పుంజుకుంటోందన్నారు. ఇది 2024-25లో ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుందని దాస్ విశ్వాసం వ్యక్తం చేశారు.

పెరిగిన పసిడి నిల్వలు..

ఆర్బీఐ వద్ద బంగారం నిల్వలు భారీగా పెరిగాయి. మార్చి 2022 నాటికి విదేశీ మారక నిల్వల్లో 51.487 బిలియన్ డాలర్ల విలువైన బంగారం ఉంది. మార్చి 2023 నాటికి ఉన్న విలువతో పోలిస్తే 6.287 బిలియన్ డాలర్లు అధికంగా నమోదయ్యింది. గడిచిన ఒక్క జనవరిలోనే 8.7 టన్నుల బంగారాన్ని ఆర్బీఐ కొనుగోలు చేసింది.

ప్రభుత్వ బాండ్లలో పెట్టుబడులు సులభం..

సాధారణ వర్షపాతాన్ని పరిగణనలోకి తీసుకొని ఈ ఆర్థిక సంవత్సరం ద్రవ్యోల్బణాన్ని 4.5 శాతంగా అంచనా వేశారు. 2023లో భారత రూపాయి అత్యల్ప ఒడుదొడుకులను చవి చూసిందన్నారు. ప్రభుత్వ బాండ్లు లేదా సెక్యూరిటీల్లో పెట్టుబడులు పెట్టడం మరింత సులువు కానుందని దాస్ తెలిపారు. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కొత్తగా ఓ మొబైల్ యాప్ అందుబాటులోకి తేనున్నామన్నారు. ప్రభుత్వ సెక్యూరిటీల్లో పెట్టుబడుల కోసం ఆర్బీఐ రిటైల్ డైరెక్ట్ స్కీమ్‌ను 2021 నవంబర్‌లో ప్రారంభించిందని.. ప్రస్తుతం ప్రైమరీ, సెకండరీ మార్కెట్ ప్రభుత్వ సెక్యూరిటీల్లో మదుపు చేయవచ్చన్నారు. రిటైల్ ఇన్వెస్టర్లు వేలంలో ఈ సెక్యూరిటీలను అమ్మడం లేదా కొనడం చేయవచ్చన్నారు. ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ నుంచి రూ.14.13 లక్షల కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నార

త్వరలో యూపీఐతో నగదు డిపాజిట్



ముంబయి : యూపీఐ సాంకేతికతను మరింత విస్తరించాలని ఆర్బీఐ నిర్ణయించింది. తాజాగా నగదు డిపాజిట్లను సైతం యూపీఐ ద్వారా చేసే సదుపాయాన్ని త్వరలో తీసుకురానున్నట్టు శక్తికాంత దాస్ తెలిపారు. ఆర్బీఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ మూడు రోజుల సమావేశాల అనంతరం శుక్రవారం దాస్ మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు క్యాష్ డిపాజిట్ మిషన్ (సీడీఎం) లో డెబిట్ కార్డు ద్వారా మాత్రమే నగదు డిపాజిట్ చేసే వెసులుబాటు ఉంది. త్వరలో యూపీఐని ఉపయోగించి కూడా సీడీఎంలో డబ్బును జమ చేసే వెసులుబాటును తీసుకొస్తున్నట్లు దాస్ తెలిపారు. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను త్వరలో ప్రకటిస్తామన్నారు. గతంలో డెబిట్ కార్డ్ సాయంతో ఏటీఎంల్లో నగదు ఉపసంహరించుకునే వీలుండేదని.. యూపీఐ రాకతో కార్డ్ లేకుండా నగదు పొందే సౌలభ్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. అలాగే యూపీఐతోనూ త్వరలో నగదు డిపాజిట్లు చేసుకోవచ్చన్నారు. వరుసగా ఏడో సారి కీలక వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించామన్నారు. రెపో రేటును 6.5 శాతంగానే కొనసాగించాలని ఆర్బీఐ భావించిందన్నారు.

బైజూస్ రుణ నిబంధనల ఉల్లంఘన

న్యూఢిల్లీ: పీకల్లోతు ఆర్థిక కష్టాల్లో చిక్కుకున్న ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ బైజూస్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. రూ.350 కోట్లు (42 మిలియన్ డాలర్లు) విలువైన రుణ నిబంధనలను ఉల్లంఘించింది. తాజా వివాదంలో భారతీయ బిలియనీర్ డాక్టర్ రంజన్ పాయ్ నేతృత్వంలోని ఎంఇఎంజి ఫ్యామిలీ ఆఫీస్‌కు బైజుస్ గ్రూప్ కంపెనీ అయిన ఆకాష్ ముందుగా అంగీకరించిన బదిలీ ద్వారా 42 మిలియన్ల రుణాలను తిరిగి చెల్లించలేదనే ఆరోపించింది. దీనిపై బైజుపై మధ్యవర్తిత్వ ప్రక్రియను మార్చిలో ప్రారంభించిందని సమాచారం.

నేనే చెబుతా..

- కేసీఆర్ వ్యాఖ్యలపై దర్యాప్తు అధికారుల దృష్టి
- ఫోన్‌ట్యాపింగ్‌లో రెండోరోజూ రాధాకిషన్‌రావు విచారణ



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ తాజాగా చేసిన వ్యాఖ్యలపై స్పెషల్ టీం దర్యాప్తు అధికారులు దృష్టిని సారించారు. విపక్షాలకు చెందిన ప్రముఖులతో పాటు పలువురు వ్యాపారులు, ఇతర ప్రముఖుల ఫోన్‌ట్యాపింగ్‌కు సంబంధించి ఇప్పటి వరకు ఇద్దరు అదనపు ఎస్పీలు, ఒక మాజీ డీసీపీ, ఒక డీఎస్పీ అరెస్టయిన విషయం తెలిసిందే. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఎస్ఐబీ ఓఎస్డీగా పని చేసినమాజీ ఐజీ ప్రభాకర్‌రావు నేతృత్వంలోనే ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సాగిందనీ, ఇప్పటి వరకు అరెస్టయిన పోలీసు అధికారులు దర్యాప్తులో వెల్లడించినట్టు కేసును పర్యవేక్షిస్తున్న అధికారులు కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. అయితే, ప్రభాకర్‌రావు చెప్పిన మేరకు అప్పటి ప్రతిపక్షానికి చెందిన ప్రముఖులలో రేవంత్‌రెడ్డి మొదలుకొని పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకుల ఫోన్లను ట్యాపింగ్ చేసినట్టుగా కూడా ఇప్పటి వరకు జరిపిన దర్యాప్తులో అధికారులు తేల్చారు. అయితే, విపక్షాలకు చెందిన ప్రముఖుల ఫోన్లను ట్యాపింగ్ చేయాలని అప్పటి పొలిటికల్ బాస్‌లలో ఎవరు వీరికి ఆదేశాలిచ్చారనే విషయమై దర్యాప్తు అధికారులు ఆచితూచి విచారణ జరుపుతున్నారు. ముఖ్యంగా, ఈ కేసులో ఒకటో నిందితుడిగా పేర్కొనబడిన మాజీ ఐజీ ప్రభాకర్‌రావు అమెరికాలో ఉండటంతో.. ఆయనను విచారించాకే ఈ కేసు వెనక ఉన్న అప్పటి బీఆర్ఎస్ పొలిటికల్ బాస్‌ల గుట్టును రట్టు చేయాలని దర్యాప్తు అధికారులు భావిస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలోనే కరీంనగర్ పర్యటనలో ఉండగా ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంపై విలేకరులు కేసీఆర్ దృష్టికి తీసుకురాగా.. వచ్చే రెండు, మూడ్రోజుల్లో తాను ఈ అంశంపై మాట్లాడతాననీ, ఈ వ్యవహారం వెనక ఉన్న నిజాలను బయటపెడతాననీ, కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫోన్‌ట్యాపింగ్ కేసు వెలుగు చూసిననాటి నుంచి ఇన్ని రోజులుగా మౌనంగా ఉన్న కేసీఆర్.. తాజాగా తాను పదేండ్లు ముఖ్యమంత్రిగా ఉన్నాననీ, ఈ వ్యవహారంపై తప్పక స్పందిస్తానని ఈ రోజు మాట్లాడటం అందరి దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా, కేసు దర్యాప్తును సాగిస్తున్న అధికారులు ఈ వ్యాఖ్యలపై నిశితంగా దృష్టిని సారించినట్టు తెలిసింది.

ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారం వెనక కేసీఆర్ కుటుంబం ఉందంటూ తాజాగా మంత్రి సీతక్కతో పాటు గతంలో, బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, మరో సీనియర్ నాయకుడు రఘునందన్, కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు కూడా ఆరోపణలు చేశారు. ఈ కేసులో కేసీఆర్ తానే స్వయంగా నిజాలు బయటపెడతానని తెలపటంతో పోలీసు ఉన్నతాధికారులు సైతం ఆ దిశగా దృష్టిని సారించారు. ఆయన ఏం మాట్లాడతాడోనని మాకు కూడా ఆసక్తిగా ఉన్నదని ఒక సీనియర్ పోలీసు అధికారి అన్నారు. శుక్రవారం రెండో రోజు కూడా తమ కస్టడీలో ఉన్న రాధాకిషన్‌రావును దర్యాప్తు అధికారులు విచారించారు. ముఖ్యంగా, ఫోన్‌ట్యాపింగ్ ద్వారా ఏయే విపక్ష నాయకుల నుంచి గత అసెంబ్లీ, ఉప ఎన్నికల సమయంలో డబ్బులను సీజ్ చేశారు? వాటిని తర్వాత ఎక్కడికి చేర్చారు? ఎవరికి అందించారు? అనే కోణంలోనే ఎక్కువగా దర్యాప్తు అధికారులు రాధాకిషన్‌రావుపై ప్రశ్నలు కురిపించినట్టు తెలిసింది. అలాగే, ఈ కేసులో నల్గొండకు చెందిన మరో ఇద్దరు కానిస్టేబుళ్లను కూడా అధికారులు పిలిచి ప్రశ్నిస్తున్నట్టు తెలిసింది.

ఎల్గార్ పరిషత్ కేసులో షోమా సేన్‌కు సుప్రీం బెయిల్

న్యూఢిల్లీ : ఎల్గార్ పరిషత్ కేసులో సామాజిక కార్యకర్త షోమా కాంతి సేన్‌కు సుప్రీం శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. అయితే బెయిల్‌పై వున్న కాలంలో ప్రత్యేక కోర్టుకు తెలియచేయకుండా ఆమె మహారాష్ట్రను వీడి బయటకు వెళ్ళరాదని ఆదేశించింది. నాగపూర్‌కు చెందిన కార్యకర్త సేన్‌ను అర్బన్ నక్సల్ పేరుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2018 జూన్ 6న ఆమెను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆమెను అరెస్టు చేసి జైలులో పెట్టింది. సేన్‌తో పాటు మరో 8మందిని అరెస్టు చేశారు. నాగ్‌పూర్ యూనివర్శిటీలో సేన్ ఇంగ్లీషు ప్రొఫెసర్‌గా పనిచేసేవారు. 2017 ఆగస్టులో ఆమె భర్త తుషారకాంతి భట్టాచార్యను ఇదే విధంగా అరెస్టు చేశారు. తర్వాత బెయిల్‌పై ఆయన విడుదలయ్యారు. ఎల్గార్ పరిషత్ కేసులో ఏడుగురు ఇప్పటికీ కటకటాల వెనుక మగ్గుతున్నారు. ఫాదర్ స్టాన్ స్వామి జ్యుడీషియల్ కస్టడీలో వుండగానే 2021 జులైలో కన్నుమూసిన సంగతి తెలిసిందే.

తొలితరం న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ కన్నుమూత

(మొదటిపేజీ తరువాయి)

కన్నుమూశారు. 1983 నవంబర్ 14న దూరదర్శన్ ఛానెల్‌లో శాంతి స్వరూప్ తెలుగులో తొలిసారి వార్తలు చదివారు. పదేండ్ల పాటు టెలీప్రాంటర్ లేకుండానే పేపర్ చూసి వార్తలు వినిపించారు. తన గాత్రం, వార్తల ప్రజెంటేషన్‌తో ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు. 2011లో పదవీ విరమణ చేసే వరకు ఆయన దూరదర్శన్‌లో పని చేశారు. లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు.

వార్తలు తప్పులు లేకుండా, స్క్రిప్ట్‌ను చూడకుండా చదివేందుకు వీలుగా వాటిని కంఠస్థం చేసినట్టు పలు ఇంటర్వ్యూల్లో శాంతి స్వరూప్ స్వయంగా పేర్కొనడం విశేషం. శాంతిస్వరూప్‌కు భార్య, ఇద్దరు కుమారులున్నారు. ఆయన మరణంతో తెలుగు మీడియా రంగం ఓ పెద్ద దిక్కును కోల్పోయింది.

ఆయన శైలి ప్రత్యేకం

తెలుగులో మొట్టమొదటి న్యూస్ రీడర్‌గా శాంతి స్వరూప్ పేరు చరిత్రలో నిలిచిపోయింది. వార్తలు చదవడంలో ఆయన శైలి ప్రత్యేకం. 80, 90 దశకాల ప్రేక్షకులకు నేటికి వార్తలంటే ఆయన పేరే గుర్తుకు రావడం సహజం. ప్రశాంతవదనం, స్పష్టమైన పద ఉచ్చారణ, గంభీరమైన కంఠంతో ఏమాత్రం తొణికిసలాడకుండా వార్తలు చదవడంలో శాంతి స్వరూప్‌ది ప్రత్యేక శైలి. నేడు వార్తలు చదువుతున్న ఎందరో న్యూస్ రీడర్లకు ఆయన ఆదర్శం. అంతలా తెలుగు ప్రేక్షకుల గుండెల్లో స్థానం సంపాదించారు. తెలుగు మీడియా రంగంలో ఆయన చెరిగిపోని ముద్ర వేశారు.

శాంతి స్వరూప్ మరణం బాధాకరం: సీఎం రేవంత్

శాంతి స్వరూప్ మరణం బాధాకరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "1983 నుంచి న్యూస్ రీడర్‌గా శాంతి స్వరూప్ తనదైన ముద్ర వేశారు. సుదీర్ఘ కాలం పాటు దూరదర్శన్ ద్వారా ఆయన అందించిన సేవలు తెలుగు ప్రజలకు చిరస్మరణీయం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి" అని సీఎం తెలిపారు.

మీడియా రంగంలో చెరగని ముద్ర: కేసీఆర్

శాంతి స్వరూప్ మతి పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. మీడియా రంగంలో శాంతి స్వరూప్ తనదైన ముద్ర వేశారని శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చాలా కాలం పాటు దూరదర్శన్‌లో వార్తలు చదివిన ఆయన న్యూస్ రీడర్‌గా కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. శాంతిస్వరూప్ కుటుంబ సభ్యులకు కేసీఆర్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

దిగ్భ్రాంతి కలిగించింది: చంద్రబాబు

శాంతి స్వరూప్ మరణం దిగ్భ్రాంతిని కలిగించిందని తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "తెలుగు దూరదర్శన్‌లో వార్తలు అనగానే మొదటగా గుర్తొచ్చేది శాంతి స్వరూప్ పేరే. నేను ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మేమిద్దరం కలిసి 'ప్రజలతో ముఖ్యమంత్రి' అనే కార్యక్రమాన్ని ప్రతి సోమవారం నిర్వహించేవాళ్ళం. ఆరేండ్ల పాటు సాగిన ఈ కార్యక్రమంలో ప్రజలు నేరుగా తమ సమస్యలను చెప్పుకుని పరిష్కారం పొందేవారు.

ఈ విధంగా మా అనుబంధం సుదీర్ఘమైనది" అని ఆయన జ్ఞాపకాలను బాబు నెమరువేసుకున్నారు.

బాధాకరం: హరీశ్ రావు

శాంతి స్వరూప్ మరణం బాధాకరమని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు సంతాపం తెలిపారు. శుక్రవారం ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు." తొలి తరం న్యూస్ రీడర్‌గా సుదీర్ఘకాలం పాటు ఆయన అందించిన సేవలు తెలుగు ప్రజలకు చిరస్మరణీయం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి" అని హరీశ్ పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శాంతి స్వరూప్ మరణం పట్ల కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి తదితరులు సంతాపం తెలిపారు.

త్వరలో నేతన్న భరోసా

(మొదటిపేజీ తరువాయి)

విస్మరించి మాక్స్ సహకార సంఘాలను ప్రోత్సహించిన విషయం తెలిసిందే. దీనివల్ల అసలైన కార్మికులకు లబ్ధి చేకూరలేదనీ,. వ్యాపారులు, దళారుల జోక్యం మితిమీరిందనే ఆరోపణలు వెల్లువెత్తాయి. రాష్ట్రంలో 393 చేనేత సహకార సంఘాలు ఉంటే, కేవలం 105 చేనేత సహకార సంఘాలకు మాత్రమే పని కల్పించినట్టు ప్రస్తుత ప్రభుత్వ విచారణలో వెల్లడైంది. ఇందుకు భిన్నంగా అన్ని చేనేత సంఘాలకు పనికల్పించాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు దాదాపు రూ. 53 కోట్ల విలువైన వస్త్రాలను కొనుగోలు చేసి, గతంలో చేనేత సహకార సంఘాలకు పెండింగ్‌లో ఉన్న రూ.8.81 కోట్ల బకాయిలను కూడా విడుదల చేశారు. అన్ని ప్రభుత్వ శాఖలు టెస్కో ద్వారానే వస్త్రాలు కొనుగోలు చేయాలని పేర్కొంటూ మార్చి 11వ తేదీ జీవో నెం.1 ని

ప్రస్తుత ప్రభుత్వం జారీ చేసింది. దీనివల్ల టెస్కోలో లభ్యం కాని వస్త్రాలకు నాన్ ఎవైలబిలిటీ సర్టిఫికెట్ ఇస్తే తప్ప, ప్రయివేటు ఏజెన్సీల నుంచి కొనుగోలు చేసే అవకాశం లభిస్తుంది. ఈ మేరకు ఇప్పటికే వివిధ ప్రభుత్వ శాఖలు వస్త్రాల సరఫరా కోసం టెస్కోకు రూ. 255.27 కోట్ల విలువైన ఆర్డర్లు ఇచ్చినట్టు సమాచారం. రాష్ట్రంలో 140 మాక్స్ సొసైటీలు, 135 ఎస్ఎస్ఐ యూనిట్లు ఉన్నాయి. వీటి నుంచి గతంలో చేసిన కొనుగోళ్ళ, చెల్లించిన బిల్లులు, వాటి విద్యుత్తు వాడకం పరిశీలిస్తే.. సుమారు 30 శాతం బోగస్ సొసైటీలే ఉన్నట్టు ఇటీవలే ప్రభుత్వం చేసిన ప్రాథమిక విచారణలో వెల్లడైంది. దీనిపై మరింత లోతైన దర్యాప్తు జరిపేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నది.

సంక్షోభంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ

- కార్మిక కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో పడిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ల మేరకు బకాయిలు చెల్లించలేదని విమర్శించింది. రానున్న రోజులకు అవసరమైన ఆర్డర్లు కూడా ఇంతవరకు ఇవ్వలేదని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫలితంగా ఈ ఉత్పత్తులు చేయలేమంటూ యజమానులు చేతులెత్తేశారని పేర్కొన్నారు. 30 వేల కార్మిక కుటుంబాలు వీధిన పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణం జోక్యం చేసుకుని సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమను, 30 వేల కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్, బీజేపీ నిర్ణయాలే వస్త్ర పరిశ్రమకు ఉరితాడు

ఒకవైపు గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్వాకం, మరోవైపు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేసిన తప్పుడు నిర్ణయాలు, చేనేత పరిశ్రమ మీద కన్నెర్ర జేయడం వల్ల వస్త్ర పరిశ్రమకు ఉరితాడుగా మారాయని వీరయ్య విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం టెక్స్‌టైల్ బోర్డును, చేనేత బోర్డును రద్దు చేసిందని తెలిపారు. చేనేత ఉత్పత్తుల మీద, వాటి ముడిసరుకుల మీద 12 శాతం జీఎస్టీని పెంచిందని పేర్కొన్నారు. ఫలితంగా వస్త్ర పరిశ్రమలో ఉన్న బడాబాబులను కాపాడుతున్నదని విమర్శించారు. చిన్న చిన్న టెక్స్‌టైల్ పరిశ్రమలను దెబ్బతీస్తున్నదని వివరించారు. ఇవన్నీ ప్రస్తుతం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఉరితాడుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. 'సిరిసిల్ల ఉరిసిల్ల'గా మారకుండా కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. గత బకాయిలను చెల్లించి ప్రభుత్వంలో వివిధ శాఖలకు అవసరమైన వస్త్ర ఉత్పత్తి ఆర్డర్లను వెంటనే సిరిసిల్ల వస్త్ర ఉత్పత్తి సంస్థలకు ఇవ్వాలని సూచించారు. తద్వారా ఈ పరిశ్రమను కాపాడాలనీ, 30 వేల కార్మిక కుటుంబాల జీవితాలను ఆదుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే జోక్యం చేసుకోవాలనీ, సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

'రాంకీ'కి విశ్వకర్మ అవార్డులు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్‌కు నాలుగు విభాగాల్లో 'విశ్వకర్మ' అవార్డులు లభించాయి. నిర్మాణ రంగంలో పర్యావరణ హితమైన అత్యున్నత సాంకేతికత, నిర్వహణ వంటి పలు అంశాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన సంస్థలకు ఏటా నిటి ఆయోగ్, భారత నిర్మాణ సంస్థ (సీఐడీసీ) సంయుక్తంగా 'విశ్వకర్మ' అవార్డులను ప్రదానం చేస్తాయి. 2024 సంవత్సరానికి గానూ ఢిల్లీలో జరిగిన సీఐడీసీ 15వ వార్షికోత్సవ కార్యక్రమంలో రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజింగ్ డైరెక్టర్ యంచర్ల రత్నాకర నాగరాజు ఈ అవార్డుల్ని అందుకున్నారు. ఉత్తమ నిర్మాణ ప్రాజెక్ట్, సాంఘికాభివద్ధి, ఉత్తమ వత్తి నిర్వహణ, నిర్మాణం, ఆరోగ్యం, భద్రత, పర్యావరణం అంశాల్లో అవార్డులు లభించాయి. ఈ సందర్భంగా రాంకీ ఎమ్‌డీ మాట్లాడుతూ స్థిరమైన సమ్మిళిత అభివృద్ధి సాధనలో కంపెనీ చూపిన నిబద్ధతకు లభించినట్లయ్యిందన్నారు. అవార్డుల స్వీకరణ తర్వాత నిర్మాణరంగంలో తమ సంస్థ బాధ్యత మరింత పెరిగిందనీ, ఏ ప్రాజెక్ట్ రూపకల్పనలో అయినా తాము మొదటి ప్రాధాన్యత పర్యావరణానికే ఇస్తామని చెప్పారు. అవార్డులు రావడానికి కృషి చేసిన కంపెనీ ఉద్యోగులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

కవితపై సీబీఐ

(మొదటిపేజీ తరువాయి)

మహిళా కానిస్టేబుళ్లు ఉండాలని షరతు విధించింది. అలాగే, విచారణలో అన్ని నిబంధనలు పాటించాలని సూచించింది. ఈ కేసుకు సంబంధించి గతేడాది డిసెంబర్‌లో హైదరాబాద్‌లోని కవిత నివాసంలోనే సీబీఐ అధికారులు ఆమెను మూడు రోజుల పాటు విచారించిన విషయం తెలిసిందే. కోర్టు అనుమతి రావడంతో వచ్చే వారమే సీబీఐ అధికారులు కవితను ప్రశ్నించనున్నట్టు సమాచారం. గతంలో తాము నమోదు చేసిన వాంగ్మూలం, అప్రూవర్‌గా మారినవాళ్లు, ఇతర నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా ఆమెను ప్రశ్నించేందుకు సీబీఐ సిద్ధమవుతున్నట్టు సమాచారం.

మదర్సాల చట్టాన్ని ఎలా కొట్టివేస్తారు ?

- యుపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సుప్రీం కోర్టు
- అలహాబాద్ హైకోర్టు తీర్పుపై స్టే

న్యూఢిల్లీ : మదర్సాల నిర్వహణకు సంబంధించిన 20 ఏళ్ళ నాటి ఉత్తరప్రదేశ్ చట్టాన్ని కొట్టివేస్తూ, అందులోని విద్యార్థులను రెగ్యులర్ పాఠశాలలకు బదిలీ చేయాలని ఆదేశిస్తూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పు అమలుపై సుప్రీం కోర్టు శుక్రవారం స్టే ఇచ్చింది. ఈ ఏడాది మార్చి 22న అలహాబాద్ హైకోర్టు ఈ తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును అమల్జేసితీరుతామని యుపిలోని యోగి ఆదిత్యనాథ్ నేతృత్వ బిజెపి ప్రభుత్వం పేర్కొంది. దశాబ్దాలుగా నిర్వహిస్తున్న మదర్సాలను ఎత్తివేస్తే వేలాది మంది ఉపాధ్యాయులు వీధులపాలవుతారని, లక్షలాది మంది విద్యార్థులపై ప్రభావం పడుతుందని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇదే అంశంపై సుప్రీంకోర్టుకు చేరడంతో హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధిస్తున్నట్లు భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. 2004 నాటి ఉత్తరప్రదేశ్ మదర్సా విద్యా బోర్డు చట్టాన్ని పునరుద్ధరించేందుకు తాము పోరాడతామని యుపి ప్రభుత్వం చెప్పింది. అయితే, ఈ చట్టం లౌకికవాద సూత్రాలకు ముప్పుగా మారిందని, రాజ్యాంగం మౌలిక స్వరూపాన్ని ఉల్లంఘిస్తోందని హైకోర్టు అభిప్రాయపడింది. దీంతో ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రాజీపడింది. 'మతం, మత సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వానికి విస్తృతంగా చిక్కులు తెచ్చిపెట్టే చట్టానికి మీరు ఎలా మద్దతిస్తున్నారు? ఇదే అసలైన మౌలిక ప్రశ్న." అంటూ అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి కోర్టులో ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్ తరపున వాదనలు వినిపిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ కెఎం నటరాజ్ మాట్లాడుతూ, మదర్సాల్లో బోధనా కోర్సుల్లో గణితం, సైన్స్, సామాజిక శాస్త్రం వంటి సబ్జెక్టుల ప్రమేయం వుండదని, సెక్యులర్ సబ్జెక్టులను చదవడమనేది పూర్తిగా మన ఇష్టమని చెప్పారు. కానీ రాష్ట్ర ప్రభుత్వ లాజిక్‌ను సర్వోన్నత న్యాయస్థానం తిప్పికొట్టింది. మదర్సాలను క్రమబద్ధీకరించే చట్టాన్ని కొట్టివేయడం వల్ల లెక్కలు, సైన్స్, సామాజిక శాస్త్రం, లాంగ్వేజెస్, చరిత్ర వంటి సబెక్టులను మదర్సా విద్యార్థులకు బోధిస్తారని ఎలా హామీ కల్పిస్తారంటూ కోర్టు ప్రశ్నించింది. 'మదర్సాల బోర్డు చట్టాన్ని కొట్టివేయడంలో పరిష్కారం లేదు. మదర్సాల్లో చదువుకునే విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం ఇతర విద్యాసంస్థల్లో అందచేసే నాణ్యత కలిగిన విద్యను పొందేలా చూసేందుకు తగిన ఆదేశాలు జారీ చేయాలి." అని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ పేర్కొన్నారు. మదర్సాల్లో చదివే వారితో సహా మొత్తంగా విద్యార్థులందరి పట్ల 'చట్టబద్ధమైన ప్రభుత్వ ప్రయోజనం' రాష్ట్ర ప్రభుత్వానికి వున్నట్లైతే, జీవితంలో వారు మంచి స్థానాల్లో నెలకొనేలా నాణ్యతా ప్రమాణాలు కలిగిన విద్యను అందుబాటులోకి తీసుకువచ్చేలా చూడాలని స్పష్టం చేసింది.

తెరపై కాషాయం



(మొదటిపేజీ తరువాయి)

చిత్రాలు. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందే హిందూత్వ, బీజేపీ అనుకూల కథనాలను ప్రోత్సహించే అనేక హిందీ సినిమాలు విడుదలయ్యాయి. వీటిలో 'స్వతంత్ర వీర్ సావర్కర్', 'జేఎన్‌యూ : జహంగీర్ నేషనల్ యూనివర్శిటీ', ' ఆర్టికల్ 370', 'మై అటల్ హూ' వంటివి ఉన్నాయి. అలాగే, ఈ జాబితాలో గతంలోని స్థానిక పరిస్థితుల ఆధారంగా నిర్మించిన 'బెంగాల్ 1947', 'రజాకార్', 'యాక్సిడెంట్ లేదా కాన్స్పిరసీ: గోద్రా' వంటి విడుదలైన, విడుదల కానున్న చలనచిత్రాలూ ఉన్నాయి. ఇలాంటి బీజేపీ, హిందూత్వ అనుకూల చిత్రాల పరంపర 2019కి ముందు నుంచే ప్రారంభమై 2024 నాటికి అధికమైందని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు.

'జేఎన్‌యూ: జహంగీర్ నేషనల్ యూనివర్సిటీ'

ఈ చిత్రం లెఫ్ట్ వింగ్ స్టూడెంట్ పాలిటిక్స్‌ను విమర్శిస్తూ రూపొందించారు. టైటిల్ ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ(జేఎన్‌యూ)ని పరోక్షంగా సూచిస్తుంది. ఈ చిత్రాన్ని మహాకాల్ మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ నిర్మించింది. ఈ కంపెనీ డైరెక్టర్లలో విష్ణు తాంతియా ఒకరు. ఆయన రాష్ట్రంలో బీజేపీతో పొత్తులో ఉన్న హర్యానా రాజకీయ నాయకుడు గోపాల్ కందాగా ప్రసిద్ధి చెందిన గోపాల్ గోయల్ వ్యాపార సహచరుడు. 'భారతదేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన' జేఎన్‌యూలో భారతదేశ సంస్కృతి, సమగ్రత కోసం నిలబడే కాషాయ అనుకూల రైట్-వింగ్ 'ఏబీవీపీ' (పరోక్షంగా ఏబీవీపీ), లెఫ్ట్ వింగ్ (ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్) 'జాతీయ వ్యతిరేక' అజెండా మధ్య పోరాటంగా ఈ చిత్రంలో చూపించారు. ఈ సినిమా విడుదల తేదీని వాయిదా వేసినట్టు సమాచారం.

స్వతంత్ర వీర్ సావర్కర్

కరడుగట్టిన హిందుత్వ సిద్ధాంతకర్త వినాయక్ దామోదర్ సావర్కర్‌పై రూపొందిన ఈ బయోపిక్‌కి రణదీప్ హుడా దర్శకత్వం వహించారు. అతను టైటిల్ పాత్రను కూడా పోషించాడు. ఇది 22 మార్చి 2024న థియేటర్లలో విడుదలైంది. ఈ చిత్ర నిర్మాతల్లో ఒకరు ఆనంద్ పండిట్. ఆయన 30 ఏండ్లకు పైగా బీజేపీ సభ్యుడిగా ఉన్నారు. ఒక ప్రముఖ వార్త కథనం ప్రకారం అతను మహారాష్ట్ర బీజేపీ కోశాధికారి. వివేక్ ఒబెరాయ్ నటించిన 'పీఎం నరేంద్ర మోడీ' బయోపిక్‌కి కూడా పండిట్ నిర్మాత. ఆ చిత్రం కూడా 2019 లోక్‌సభ ఎన్నికలకు ముందే విడుదల కావటం గమనార్హం. పండిట్..మోడీకి సన్నిహితుడు అని కూడా తెలుస్తున్నది. 2013లో ఫెమా ఉల్లంఘన కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) పండిట్‌ను విచారిస్తున్నది. ఇంటర్నేషనల్ కన్సార్టియం ఆఫ్ ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్స్ విడుదల చేసిన ఆఫ్‌షోర్ ఖాతాదారుల డేటాబేస్‌లో అతని పేరు కూడా ఉన్నది.

'మై అటల్ హూ'

పండిట్‌తో పాటు 'పీఎం మోడీ', 'సావర్కర్' బయోపిక్‌లను నిర్మించిన వ్యక్తులలో ఒకరు సందీప్ సింగ్. పంకజ్ త్రిపాఠి నటించిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిపై ఇటీవల నిర్మించిన 'మై అటల్ హూ' నిర్మాతలలో కూడా అతనొకడు. సందీప్ సింగ్‌కి బీజేపీతో సంబంధాలున్నాయని ఆప్ గతంలో ఆరోపించింది. 2020లో, సందీప్ సింగ్ మాదకద్రవ్యాల ఆరోపణలు ఎదుర్కొంటున్నప్పుడు, బీజేపీకి 53 కాల్స్ చేశారని కాంగ్రెస్ ఆరోపించింది.

రజాకార్

హిందీ, కన్నడ, మలయాళ భాషల్లోకి డబ్ అయిన తెలుగు సినిమా 'రజాకార్: ది సైలెంట్ జెనోసైడ్ ఆఫ్ హైదరాబాద్'. సమరవీర్ క్రియేషన్స్ పతాకంపై గూడూరు నారాయణరెడ్డి నిర్మించారు. నారాయణరెడ్డి తెలంగాణలో బీజేపీ కార్యనిర్వాహక కమిటీలో భాగం. అతను 2023 అసెంబ్లీ ఎన్నికలలో భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుండి పార్టీ అభ్యర్థి. కేవలం 9200 ఓట్లు మాత్రమే సాధించి డిపాజిట్‌ను కూడా కోల్పోయారు.

ప్రమాదం లేదా కుట్ర: గోద్రా

గుజరాత్‌లో 2002 గోద్రా రైలు మారణహోమంపై రెండు సినిమాలు 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు విడుదల కావాల్సి ఉంది. విక్రాంత్ మాస్సే నటించిన 'ది సబర్మతి రిపోర్ట్'ను ఏక్తా కపూర్ బాలాజీ ఫిల్మ్స్ నిర్మిస్తుండగా.. ఓం త్రినేత్ర ప్రొడక్షన్స్, ఆర్ట్‌వర్స్ స్టూడియోస్ నిర్మించిన చిత్రం 'యాక్సిడెంట్ ఆర్ కాన్స్పిరసీ: గోద్రా'. ఇందులో రణ్‌వీర్ షోరే, మనోజ్ జోషి, హితు కనోడియా నటించారు. గుజరాతీ నటుడు కనోడియా 2017 నుంచి 2022 వరకు గుజరాత్‌లోని ఇదార్ నియోజకవర్గం నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా కూడా ఉన్నారు. అతని తండ్రి నరేష్ కనోడియా కూడా బీజేపీ ఎమ్మెల్యేగా ఉన్నారు. అతని మామ మహేష్ కనోడియా బీజేపీ ఎంపిగా ఉన్నారు. అనేక హిందీ, గుజరాతీ సినిమాలలో కూడా నటించిన మనోజ్ జోషి.. బీజేపీ ప్రచార ప్రకటనలలో కూడా కనిపించారు. గోద్రా సినిమా నిర్మాత బీజే పురోహిత్ కూడా బీజేపీ మద్దతుదారుడే కావటం గమనార్హం.

బెంగాల్ 1947

విభజన సమయంలో బెంగాల్‌లో జరిగిన హింసాకాండపై ఈ సినిమా తెరకెక్కింది. హింసాకాండ రెండు వైపులా జరిగినప్పటికీ, హిందువులపై ముస్లింల దురాగతాలపై ప్రధానంగా దృష్టి సారించినట్టు ఈ సినిమాను నిర్మించారని విమర్శకులు అంటున్నారు. గతనెల 29న ఈ చిత్రం విడుదలైంది. ఆకాశాదిత్య లామా దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని కామ్‌ఫీడ్ ప్రొడక్షన్స్ నిర్మించింది. లామా భారతీయ చిత్ర సాధన(బీసీఎస్) అనే సంస్థకు జాయింట్ సెక్రెటరీగా ఉన్నారు. 2016లో ఏర్పాటైన ఈ సంస్థ ఆరెస్సెస్‌కు అనుబంధంగా ఉన్నది. ప్రముఖ హిందూత్వ సిద్ధాంతకర్తగా పేరుగాంచిన బి.కె కుత్యాల ఈ సంస్థకు చైర్మెన్‌గా ఉన్నారు. బీసీఎస్ సలహా మండలిలో సుభాష్ ఘాయ్, హేమ మాలిని, మధుర్ భండార్కర్, వివేక్ అగ్నిహోత్రి, ప్రియదర్శన్ వంటివారూ ఉన్నారు.

సినిమాలను ప్రమోట్ చేయటంలో బీజేపీ బిజీబిజీ

ఈ సినిమాలను ప్రమోట్ చేయడంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో సంబంధం ఉన్న వ్యక్తులు కూడా చురుగ్గా పాల్గొన్నారు. బీజేపీ ప్రభుత్వాల మద్దతుతో పన్ను మినహాయింపులు, ఉచిత స్క్రీనింగ్‌లు, సోషల్ మీడియా ప్రమోషన్‌లు వంటి ప్రమోషన్ స్ట్రాటజీని వీరు పాటించారు.

గతనెల 13న, ఏబీవీపీ అనుబంధ సంస్థ రాష్ట్రీయ కళా మంచ్ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో దర్శకుడు సుదీప్తో సేన్ 'బస్తర్: ది నక్సల్ స్టోరీ' ప్రదర్శనను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో సేన్, నటి అదా శర్మ పాల్గొన్నారు. వీరిద్దరూ గతంలో 'ది కేరళ స్టోరీ' చిత్రంలో పని చేశారు. ఈ చిత్రం గతేడాది విడుదలైంది. కేరళ రాష్ట్రంలో ఇస్లామోఫోబియా టార్గెట్‌గా దీనిని రూపొందించారు. ఆ సమంయలో కేరళ స్టోరీ సినిమా చట్టపరమైన ఇబ్బందులనూ ఎదుర్కొన్నది. ఏబీవీపీ మార్చి 18న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ క్యాంపస్‌లో కూడా ఈ సినిమా ప్రదర్శనను నిర్వహించింది.

'ఆర్టికల్ 370' : జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ ఇది. 2019లో మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం రద్దు చేసిన ఈ ఆర్టికల్ ఆధారంగా సినిమాను రూపొందించారు. వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం తీసుకున్న మొదటి ప్రధాన నిర్ణయాల్లో ఇది ఒకటి. ఈ చిత్రాన్ని మోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు రాజకీయ నాయకులు ప్రచారం చేశారు. వారు థియేటర్‌లలోకి వెళ్లి చూడాలని ప్రజలను కోరారు. బీజేపీ పాలిత ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌లలో ఈ చిత్రం పన్ను రాయితీని పొందటం గమనార్హం. వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఈ సినిమా ప్రదర్శనలకు బీజేపీకి చెందిన పలువురు నేతలు హాజరయ్యారు.

2019లో కూడా బీజేపీ కార్యకర్తలు 'ఉరి: ది సర్జికల్ స్ట్రైక్' సినిమా ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించారు. ఆ ఏడాది లోక్‌సభ ఎన్నికలకు ముందు 'ఉరి' విడుదలైంది. ఈ రెండు చిత్రాలకు ఆదిత్య ధర్ అనే వ్యక్తి నిర్మాత. 2024లో 'మై అటల్ హూ' మహారాష్ట్ర రాష్ట్ర అసెంబ్లీలో ప్రదర్శించబడింది. మహారాష్ట్ర బీజేపీ నేత నిరంజన్ వసంత్ దావ్‌ఖరే ఈ సినిమా ఉచిత ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

త్రిపురలో ముఖ్యమంత్రి మాణిక్ సాహా సోదరుడు రటా సాహా అలాంటి స్క్రీనింగ్‌ను మరొకటి నిర్వహించారు. బీజేపీ కార్యకర్తలు భారీగా ప్రచారం చేసిన మరో చిత్రం 'రజాకార్'. తెలంగాణలోని ప్రజలు సినిమాను చూడాలని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ విజ్ఞప్తి చేస్తూ.. వినోదపు పన్ను మినహాయించాలని రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. పలువురు బీజేపీ నేతలు ఈ సినిమా ప్రదర్శనలు నిర్వహించారు. "

'బెంగాల్ 1947' చిత్రానికి బీజేపీ కంటే ఆర్ఎస్ఎస్‌తో సంబంధం ఉన్న వ్యక్తులే ఎక్కువగా ప్రచారం చేస్తున్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త రతన్ శారదా, ఆర్ఎస్ఎస్ ఢిల్లీ మీడియా ఇన్‌ఛార్జ్ రాజీవ్ తులి ఇద్దరూ సినిమాను ప్రమోట్ చేస్తూ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. కాగా, పైన చర్చించిన చిత్రాలలో 'బస్తర్', 'మై అటల్ హూ', 'సావర్కర్'లతో పాటు అత్యధిక చిత్రాలు ఘోరంగా విఫలమయ్యాయని సినీ విమర్శకులు అంటున్నారు.

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి నివాసంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ, రూరల్ డెవలప్మెంట్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కను శుక్రవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ 20వ డివిజన్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.



నవతెలంగాణ - బడంగ్‌పేట్

చిన్నారి పట్ల ఔదార్యాన్ని చాటిన సబితమ్మ

నవతెలంగాణ - బడంగ్‌పేట్

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బాలాపూర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అక్కడికి చెప్పులు లేకుండా వచ్చిన ఓ చిన్నారిని చూసి సబితమ్మ చలించిపోయారు. వెంటనే చిన్నారిని పలిచి చెప్పులు లేవా అమ్మ..అని అడిగారు. ఎర్రటి ఎండలో చెప్పులు లేకుండా తిరుగుతున్న ఆ చిన్నారికి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కొత్త చెప్పులు కొనిచ్చి తన ఔదార్యాన్ని చాటుకున్నారు.



సమసమాజ స్థాపనకు పాటు పడిన
మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని జలమండలిలో ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ వేడుకలకు ఎండీ సుదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు పార్లమెంటేరియన్‌గా పనిచేసిన వారిలో బాబు జగ్జీవన్ రామ్ ఒకరని తెలిపారు. ఉప ప్రధాని సహా వివిధ శాఖలకు మంత్రిగా పనిచేశారని పేర్కొన్నారు. ఆ సమయంలో ఆయన పేదవారికి, అణగారిన వర్గాలకు ఉపయోగపడేలా కీలకమైన పాలసీలు రూపొందించి ఎంతో సేవ చేశారని కొనియాడారు. అనంతరం ర్యాలీ వాహనానికి ఎండీ జెండా ఊపి ప్రారంభించారు. జలమండలి ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, టెక్నికల్ డైరెక్టర్ రవికుమార్, ఆపరేషన్స్ డైరెక్టర్ -2 స్వామి, సీజీఎంలు వినోద్ భార్గవ, దశరథ్ రెడ్డి, టీవీ శ్రీధర్, పలువురు యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఈ వేడుకలకు సీజీఎం పద్మజ సమన్వయకర్తగా వ్యవహరించారు.



నవతెలంగాణ - చైతన్యపురి

బాబు జగ్జీవన్ రాం జయంతిని ఆర్కేపురం డివిజన్ బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారం దేవేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, మాజీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొండ్ర శ్రీనివాస్, దుబ్బాక శేఖర్, సాజీద్, మురళీదర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రవీందర్ రావు, జగన్, అల్లాద్దీన్ పటేల్, పెంబర్తి శ్రీనివాస్, షఫీ, మల్లేష్, రమేష్, అనురాధ, సరిత పాల్గొన్నారు.



నవతెలంగాణ - మీర్‌పేట్

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తాలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆర్కల కామేష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు.



నవతెలంగాణ - సంతోష్‌నగర్

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ ఠాకూర్, సుభాష్, నందు, పరమేష్, దశరథ్, నరసింహ, రాజు, శ్రీరామ్, మధు, శంకర్, రాజు, శేఖర్, హరి, రమేష్, అశోక్, నరేష్, గణేష్, సంపత్, చంటి, సాయి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - సంతోష్ నగర్

బాబు జగ్జీవన్ రామ్ జయంతిని సందర్భంగా సింగరేణి కాలనీలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఏఐవైఫ్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్.మహమూద్.





నవతెలంగాణ - సంతోష్ నగర్

మాదన్నపేటలోని బాబు జగ్జీవన్ రాం విగ్రహం సమీపంలోని సమాజ సేవా సంఘం కమిటీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రాం జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్.బి.ఐ ఉద్యోగి బెల్లి జగనాథ్ రావు, అధ్యక్షులు డి. విజయ్ భాస్కర్, ప్రధాన కార్యదర్శి డి. సారంగపాణి, డి. ప్రభాకర్, ప్రదీప్, శ్రీకాంత్, కీర్తన, లలిత్, మోహన్ కృష్ణ, బాల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మండలం కేంద్రంలో సామాజిక జన జాగృతి సమితి ఆధ్వర్య ంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సామాజిక జన జాగృతి సమితి అధ్యక్షులు తొంట బాబు, ప్రధాన కార్యదర్శి గుండె యాదగిరి, నల్ల జగన్, మారవుని లింగస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - సంతోష్ నగర్



బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా యాకుత్‌పురా నియోజకవర్గం, ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, వినోద్, నాగరాజు, వెంకటరెడ్డి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - సిటీబ్యూరో

బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు అధికారులు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ లేక్ శివకుమార్ నాయుడు, శ్రీ వాస్తవ (ఎస్టేట్స్) అడ్మిన్ నలిని పద్మావతి, యాదగిరిరావు, (స్పోర్ట్స్), యూసీడీ చంద్రకాంత్ రెడ్డి, అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వర రెడ్డి, ఎంటమాలజి చీఫ్ డాక్టర్ రాంబాబు, యూబీడీ డైరెక్టర్ శ్రీనివాసరావు, సీపీఆర్‌వో మహమ్మద్ ముర్తుజా పాల్గొన్నారు.





నవతెలంగాణ - చైతన్యపురి

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని యువజన కాంగ్రెస్ నాయకులు అల్లేటి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో బీజేఆర్ భవన్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నానవాల జ్ఞానేశ్వర్ యాదవ్, పెద్దవూర సైదులు, కళ్యాణ్, ముప్పిడి లింగా స్వామి గౌడ్, వంగూరి యాదవ రెడ్డి, ఎల్లన్న, రాజు, నబీ, పగిళ్ల భూపాల్ రెడ్డి, మహేందర్, సలీమ్, శ్రీధర్, హరి, శ్రావణ్, శ్రీనివాస్ గుప్తా, శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్, పింటూ, జహంగీర్, మధు, నగేష్, వినయ్, శివ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - నాగోల్

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి శుక్రవా రం తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభి వృద్ధి సంస్థ మాజీ చైర్మన్, అంతర్జా తీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్తా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట జోగి రాములు, యాదగిరి, చిరం జీవి, దళిత సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ- హయత్‌నగర్

బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ శుక్రవారం ఎల్బీనగర్‌లోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి, డివిజన్ అధ్యక్షులు మకుటం సదాశివుడు, లింగాల కిశోర్ గౌడ్, కుట్ల నర్సింహ యాదవ్, మంజులా రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఈశ్వరమ్మ యాదవ్, మల్లారపు శాలిని, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్ గౌడ్గారు, పార్టీ నేతలు రఘుమా రెడ్డి, వేములయ్య గౌడ్, రవి గౌడ్, రవీందర్, వెంకటేష్ గౌడ్, దేవి రెడ్డి శ్వేత, పాశం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు





నవతెలంగాణ - మీర్‌పేట్

చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో శుక్రవారం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు ముద్దా పవన్ కుమార్, మాజీ జడ్పీటీసీ జిల్లెల నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు యాదయ్య, రాజేష్, బొబ్బిలి కిరణ్, బీజేపీ కార్పొరేటర్లు బచ్చునబోని పద్మ నర్సింహ యాదవ్, మాజీ ఎంపీటీసీ సిద్దాల దశరథ, మాజీ సర్పంచ్ వనిత, బీజేపీ యువజన విభాగం మీర్‌పేట్ అధ్యక్షుడు బచ్చన మోని ముఖేష్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విజయ్ గౌడ్, భీమ్ రాజ్, పద్మ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పేదల పార్టీ : ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

కాంగ్రెస్ పేదల పార్టీ అని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కంచర్ల సత్యనారాయణ రెడ్డి(కేఎస్ఆర్) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ కు చెందిన వందలాది మంది కార్యకర్తలు శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కంచర్ల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ రాజ్యాన్ని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పిలుపు మేరకు అభివృద్ధిని ఆకాంక్షిస్తూ కాంగ్రెస్‌లో చేరినట్టు తెలిపారు. బీఆర్ఎస్‌ను వీడి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు నారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు దండెం రాజశేఖర్ రెడ్డి, జైపాల్ రెడ్డి అయ్యప్ప రెడ్డి, రాజు, లికిడి కృష్ణారెడ్డి, పసుల బాబు, విజయ శేఖర్, దాసరి నర్సింగ్, అశోక్ రెడ్డి, సంజీవ, పంది పెంటయ్య, సముద్రాల మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



జన జాతర సభను విజయవంతం చేద్దాం

ఎమ్మెల్యే గంధ్ర సత్యనారాయణ

నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడలో నేడు జరిగే జన జాతర సభను విజయవంతం చేద్దామని అబ్జర్వర్, ఎమ్మెల్యే గంధ్ర సత్యనారాయణ అన్నారు. ఆర్కేపురంలోని టీపీసీసీ ప్రతినిధి, మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దాదాపు పది లక్షల మందితో భారీ బహిరంగ సభను నిర్వహించబోతున్నామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ రూపొందించిన మేనిఫెస్టోను ఈ సభలో విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి, మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత, జిల్లా డీసీసీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, ఇంచార్జి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



నవతెలంగాణ - సంతోష్‌నగర్

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుక్కుగూడలో నేడు నిర్వహిస్తున్న జన జాతర భారీ సభకు ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి వేలాదిగా తరలివెళ్లాలని కాంగ్రెస్ నాయకులు, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమారెడ్డి కోరారు. ఈ మేరకు చంపాపేట్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ సభకు సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే, మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హాజరవుతున్నట్టు పేర్కొన్నారు.



గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

- బడంగ్‌పేట్‌లో జిల్లా గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





నవతెలంగాణ - బడంగ్‌పేట్

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాన్ని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, ఫ్లోర్ లీడర్ సూర్లగంటి అర్జున్‌తో కలిసి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. అందులో భాగంగానే నిరుద్యోగులు, విద్యార్థుల కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసి..మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఇంద్రారెడ్డి స్మారక భవనంలో జిల్లా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. చదువుకున్న యువతీ యువకులు, విద్యార్థులు ఈ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం అక్కడ చదువుకుంటున్న విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు బీమిడి జంగారెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్, ఈ ఎల్.వి.అశోక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ - సంతోష్‌నగర్

మేడ్చల్ రాజ్ బొల్లారం తండాకు చెందిన మాలోత్ దేవి, రవీందర్ కుమార్తె నవీన - మహేందర్ వివాహ వేడుకలను మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని ప్రధాన రహదారిపై ఉన్న ఓం శివ సాయి ఫంక్షన్ హాల్లో శుక్రవారం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ వివాహానికి జాతీయ బంజారా మిషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్ నాయక్ కుటుంబ సభ్యులు, సంగమేశ్వర్ గుప్త, బంజారా సింగర్ అలీ నాయక్, బంజారా హీరో అరుణ్ కుమార్, కార్యకర్తలు, స్థానిక నాయకులు తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.





కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పానుగంటి మహేష్ కుమార్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రావమ్ యంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ దేశం కోసం చేసిన సేవలను గుర్తుచేసుకుని వారి ఆశయాలను,ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్లు,పాలకుర్తి భవాని రాఘవేందర్ గౌడ్,నడికొప్పు నాగరాజు(చాప రాజు),రొయ్యపల్లి మల్లేష్ గౌడ్,రామన్న గారి మణికంఠ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదందపురం సత్యనారాయణ,సింగరేణి పోచయ్య ,సద్ది సుదర్శన్ రెడ్డి,బర్ల సంతోష్,దుర్గం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ- మేడ్చల్

ప్రజా సేవ చేసే నాయకుడినే ప్రజలు ఆశీర్వదిస్తారు

- మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న



నవతెలంగాణ-ఉప్పల్

ప్రజా సేవ చేసే, నాయకుడినే, ప్రజలు ఆశీర్వదిస్తారని రామంతాపూర్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న అన్నారు. శుక్రవారం రామంతపూర్ డివిజన్‌లోని నెహ్రూ నగర్ పూనమ్ భవన్ ఫంక్షన్ హాల్లో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ నాయకురాలు రాగిడి రజిని హాజరయ్యారు. గంధం జోత్స్నా మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండే నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రజిత రెడ్డి,సంధ్య,జానకి,లక్ష్మి కుర్నా ,స్వప్నా ,మంజుల,భాగ్యలక్ష్మి ,రేణుక,తుముల లక్ష్మి ,సబిత మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కృపాసాగర్



నవతెలంగాణ -నేరేడ్‌మెట్

స్వాతంత్ర్య సమరయోధుడు,ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు, కృపాసాగర్ అన్నారు. శుక్రవారం మల్కాజిగిరి కార్యాలయంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. కేవీపీఎస్ మండల నాయకులు విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మానికి హాజరైన ఆయన సీనియర్ నాయకులు మురళి మోహన్ తో కలిసి జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించినారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరుజోహార్ జగ్జీవన్ రామ్, జగ్జీవన్ రామ్ ఆశయాలను నెరవేరుస్తాం అని నినదిం చారు.

ఈ సందర్భంగా కృపాసాగర్ మాట్లాడు తూ...జగ్జీవన్ రామ్ బీహార్‌లోని చాంద్వీ గ్రామం లో పేద దళిత కుటుంబం లో జన్మించారని, చిన్న తనం నుండే కులవివక్ష, అంటరానితనం, అవమానాలను ఎదుర్కొన్నాడని తెలిపారు. అయినా పట్టుదలతో ఉన్నత విద్య ను అభ్యసించాడని తెలిపారు. బ్రిటిష్ ప్రభుత్వానికీ వ్యతిరేక పోరాటంలో చురుకైన పాత్ర పోషించారని, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం అనుభవించారని తెలిపారు. కార్మిక వ్యవ సాయ శాఖ మంత్రిగా, కమ్యూనికేషన్ శాఖ మం త్రిగా, ఉప ప్రధాని గా ఇలా ఎన్నో ఉన్నత పదవులు నిర్వహించారని చెప్పారు. బహుజన ఉద్యమాలు నిర్వహిం చారని దేవాలయాలు, మంచినీటి బావులు దళితుల కోసం తెరిచే ఉంచాలని ఉద్యమాలు నిర్వహించారన్నారు. ఇటువంటిత్యాగమూర్తుల ఆశయాలను ముందు కు తీసుకు పోవాలని పిలుపు నిచ్చారు. గొప్ప త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం,రాజ్యాంగ వనరులను కేంద్రంలో ఉన్న మోడి సర్కారు నాశనం చేస్తున్నదని తెలిపారు. నేటికి కులవివక్ష, అంటరానితనం కొనసా గుతున్నదన్నారు. పైగా మోడి సనాతన ధర్మం అమలు చేయాలని, తద్వారా కుల వ్యవస్థను అమలు చేయాలని, బడుగు బలహీన వర్గాల ఎదు గుదలను అడ్డుకోవాలని కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. పైగా బలహీన వర్గాల ప్రతినిధి తానే అని అబద్దాలతో మోసం చేస్తున్నారన్నారు. మూడో సారి మోడీనే రావాలని అవకాశ వాదుల దేశ ద్రోహుల ప్రచారాలు, గ్లోబల్, మోసపు మాటలను నమ్మకుండా బీజేపీని, మోడిని చిత్తుగా ఓడించాలని, ఇదే జగ్జీవన్ రామ్ కి నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నర్సింగ్ రావ్, విజయ్ కుమార్, మురళి మోహన్, ప్రదీప్ దాస్ గుప్తా, సరోజిని తదితరులు పాల్గొన్నారు

అనుమతుల్లేని భవన నిర్మాణాలను కూల్చివేస్తాం

- అల్వాల్ మున్సిపల్ ఉప కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-అల్వాల్

అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన భవన నిర్మాణాలను కూల్చివేస్తామని, ఎంతటి వారైనా ఉపేక్షించకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అల్వాల్ మున్సిపల్ ఉప కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం అల్వాల్ మున్సిపల్ సర్కిల్ మచ్చ బొల్లారం 133 డివిజన్ పరిధి ఓం శ్రీ సాయి నగర్ కాలనీ లయోలా కాలేజీ ప్రధాన రోడ్డులో ఇంటి నెంబర్1-5-908, కుమ్మరి బస్తీ ఎదురుగా, స్టిల్ట్ ప్లస్ 2 అనుమతి పొంది, పై అంతస్తులపై అనధికారిక 3వ అంతస్తు, పెంట్ హౌస్ నిర్మించడంతో సంబంధిత టౌన్ ప్లానింగ్ మున్సిపల్ సిబ్బంది కూల్చివేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అనుమతులకు విరుద్ధంగా భవన నిర్మాణాలు చేపట్టవద్దని సూచించారు. మధ్యవర్తులు, దళారులను నమ్మి, వారి ద్వారా ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టినా చట్టపరమైన చర్యలు తీసుకొని తొలగిస్తామని హెచ్చరించారు.

కాంగ్రెస్ గూటికి గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ భాస్కర్ యాదవ్..?



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ భాస్కర్ యాదవ్ కాంగ్రెస్ గూటికి చేరుతున్నారా అంటే అవునని సాంకేతాలు వినిపిస్తున్నాయి.మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా భాస్కర్ యాదవ్ కు పేరు ఉంది. ఇప్పటికే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి వారి కుమారుడు జిల్లా జడ్పీ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డితో కలిసి బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. గురువు బాటలోనే శిష్యుడు భాస్కర్ యాదవ్ సైతం త్వరలో కాంగ్రెస్ పార్టీ గూటికి చేరనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.భాస్కర్ యాదవ్ తెలంగాణ ఉద్యమ సమయంలో మేడ్చల్ మండలం లో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ అప్పటి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు.తెలంగాణ ఏర్పాటు అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్, మార్కెట్ కమిటీ చైర్మెన్ గా బాధ్యతలు నిర్వహించారు.

‘ఓటు’ మరవద్దు

- జాబితాలో పేరుందో లేదో తెలుసుకోవాలి
- అందుబాటులో ప్రత్యేక యాప్, వెబ్‌సైట్లు
- ఓటును సులభంగా తెలుసుకునే వెసులుబాటు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఓటుహక్కు ప్రజాస్వామ్యానికి ఆయువులాంటిది. నవసమాజ నిర్మాణానికి తిరుగులేని అస్త్రం. అలాంటి ఎంతో విలువైన ఓటును ప్రతి ఎన్నికల్లో వేస్తున్నామని.. ఈసారి కూడా జాబితాలో ఉంటుందిలే అనే ఉదాసీనత వద్దు. త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓటరు జాబితాలో పేరు లేకపోతే ఓటుకు దూరమయ్యే పరిస్థితి ఉంటుంది. ఓటరు జాబితాలో పేరు ఉందో లేదో తెలుసుకోవాల్సిన బాధ్యత ఓటర్లందరిపై ఉంది. జాబితాలో పేరు లేకపోతే, తక్షణమే ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితాను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. కొత్తగా ఓటరు నమోదుతో సహా.. మార్పులు, చేర్పులు, సవరణలకు దరఖాస్తు చేసుకునే ప్రక్రియను ఎన్నికల సంఘం నిరంతరం కొనసాగిస్తోంది. అలాగే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం కల్పించింది. ఆన్‌లైన్ ద్వారా లేదా బీఎల్, తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

మొబైల్ నెంబర్ ఆధారంగా..

www.nvsp.in వెబ్‌సైట్‌లోకి వెళ్తే, సెర్చ్ ఇన్ ఎలక్టోరల్ రోల్ అనే విభాగం కనిపిస్తుంది. దాన్ని క్లిక్ చేస్తే, సెర్చ్ బై డిటెయిల్స్.. సెర్చ్ బై ఎపిక్ నెంబర్.. సెర్చ్ బై మొబైల్ నెంబర్ అనే ఉపవిభాగాలు ఉంటాయి. అందులో సెర్చ్ బై మొబైల్ నెంబర్ విభాగంలో ఓటరు రిజిస్టర్ మొబైల్ నెంబర్ నమోదు చేయగానే.. ఓటీపీ వస్తుంది. దాన్ని పొందుపరిస్తే ఓటరు వివరాలు కనిపి స్తాయి. మిగతా రెండు విభాగాల్లో ఓటరు పేరు, తండ్రి పేరు, జిల్లా, ఓటరు గుర్తింపు కార్డు నంబర్ ఎంట్రీ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.

మొబైల్ యాప్ పని చేస్తుందిలా..

గూగుల్ ప్లే స్టోర్‌లో voter helpline యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఫోన్ నెంబర్‌తో రిజిస్టర్ చేసుకుని, లాగిన్ కావాలి. యాప్‌లోకి ప్రవేశించాక.. సెర్చ్ యువర్ నేమ్ ఇన్ ఎలక్ట్రోరల్ రోల్ విభాగం ఉంటుంది. దానిపై క్లిక్ చేస్తే, సర్చ్ బై బార్కోడ్,సెర్చ్ బై క్యూఆర్ కోడ్, సెర్చ్ బై డిటెయిల్స్, సెర్చ్ బై ఎపిక్ నంబర్ అనే విభాగాలు కనిపిస్తాయి. మొదటి రెండు విభాగాలకు సంబంధించి ఓటరు గుర్తింపు కార్డుపై ఉన్న బార్ కోడ్ లేదా క్యూఆర్ కోడ్ను స్కాన్ చేయడం ద్వారా ఓటరు జాబితాలో పేరుందా లేదా తెలుసుకోవచ్చు. పేరు, తండ్రి పేరు, వయసు, జిల్లా, నియోజకవర్గం తదితర వివరాల ద్వారా యాప్‌లో ఓటరు వివరాలను సరిచూసుకోవచ్చు.

జిల్లాలో నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు ఇలా (8.2.2024)

నియోజకవర్గం	పోలింగ్ కేంద్రాలు	పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం ఓటర్లు
మేడ్చల్	519	3,36,594	3,21,541	55	6,58,190
మల్కాజిగిరి	418	2,51,376	2,48,148	12	4,99,536
కుత్బుల్లాపూర్	592	3,72,639	3,39,962	158	7,12,759
కూకట్‌పల్లి	417	2,46,371	2,25,386	121	4,71,878
ఉప్పల్	407	2,76,468	2,57,037	39	5,33,544
కంటోన్మెంట్	-	1,26,145	1,25,907	8	2,52,060
ఎల్బీనగర్	-	3,12,163	2,88,153	134	6,00,450
మొత్తం	2,353 ప్లస్	19,21,756	18,06,134	527	37,28,417

పోలింగ్ కేంద్రాల వారీగా జాబితా..

https//-ceotelangana.nie.in లోకి వెళ్తే .. ఎలక్టోరల్ రోల్స్ విభాగం ఉంటుంది. దానిపై క్లిక్ చేస్తే జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గం వివరాలు కనిపిస్తాయి. సంబంధిత నియోజకవర్గం పేరు ఎంచుకుంటే, అన్ని పోలింగ్ కేంద్రాల ఓటర్ల జాబితా పీడీఎఫ్ రూపంలో ఉంటుంది. ఏ పోలింగ్ కేంద్రం పరిధిలోకి వస్తారో చూసుకుని, జాబితాలో పేరుందా లేదా చూసుకోవచ్చు. అందులోనే సెర్చ్ యువర్ నేమ్ ఇన్ ఓటర్ లిస్ట్ విభాగం ద్వారానూ ఓటరు వివరాలు తెలుసుకోవచ్చు.

ఓటరు గుర్తింపు కార్డు సంఖ్య ద్వారా..

http//voterportal.eci.gov.in ఓపెన్ చేయగానే.. సెర్చ్ ఇన్ ఎలక్ట్రోరల్ రోల్ విభాగం కనిపిస్తుంది. దానిపై క్లిక్‌చేసి, ఓటరు గుర్తింపుకార్డు సంఖ్య పొందుపరిస్తే.. జాబితాలో మీ పేరు ఉందా? లేదా? పోలింగ్ కేంద్రం.. సీరియల్ నెంబర్ వివరాలు కనిపిస్తాయి. ఓటరు గుర్తింపు సంఖ్య తెలియకపోతే అడ్వాన్స్ సెర్చ్ విభాగంలోకి వెళ్లి పేరు, తండ్రి పేరు, పుట్టిన తేదీ, జిల్లా, నియోజకవర్గం వివరాలు పొందుపర్చి, వివరాలను తెలుసుకోవచ్చు.

కార్పొరేట్ కాలేజీలకు వేసవి సెలవులు వర్తించవా..?

- యథేచ్ఛగా తరగతుల నిర్వహణ
- నిద్రావస్థలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు
- ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ ఇంటర్మీడియట్ కాలేజీలకు వర్తించే వేసవి సెలవులు కార్పొరేట్ కాలేజీలకు వర్తించవా..? అని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జూనియర్ కాలేజీలకు సర్కార్ వేసవి సెలవులు ప్రకటిస్తే జిల్లాలో శ్రీ చైతన్య, నారాయణ, రెసోరెన్స్ కార్పొరేట్, ప్రయివేటు ఇంటర్మీడియట్ కాలేజీలు సెలవులు ఇవ్వకుండా తరగతులు నిర్వహించడం సరికాదని, వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సంతోష్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల తర్వాత వేసవి సెలవులు ప్రకటించాలని ఇంటర్మీడియట్ బోర్డు సర్క్యూలర్ జారీ చేసినా జిల్లాలో కొన్ని కాలేజీలు పాటిం చడం లేదన్నారు. ఇంటర్ బోర్డు ఆదేశాలను తుంగలో తొక్కి యథేచ్ఛగా తరగతులు నిర్వహిస్తూ అధికారులకే చాలెంజ్ చేస్తున్నాయన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పూర్తయి రెండో సంవత్సరంలోకి వెళ్తున్న విద్యార్థులను కాలేజీలకు రావాలని ఇబ్బందులు పెడుతున్న కాలేజీలపై చర్యలు తీసుకోవాలన్నారు. 2024-2025 అకాడమిక్ ఇయర్ అడ్మిషన్స్ ప్రారంభం కాకముందే శ్రీ చైతన్య, నారాయణ లాంటి కార్పొరేట్, ప్రయివేటు కాలేజీలు ఇప్పటికే అడ్మిషన్స్ 50 శాతానికి పూర్తి చేశాయన్నారు. ఇంటర్మీడియట్ అధికారులు మాత్రం అడ్మిషన్ చేస్తే చర్యలు తప్పవు అని ప్రకటనలు మాత్రమే చేస్తున్నారు తప్పితే చర్యలు తీసుకోవడం లేదన్నారు. 'చేతులు కాలినంక ఆకులు పట్టుకున్నట్టు' ఇంటర్ బోర్డు ప్రకటన ఉందన్నారు. ఇలాంటి పరిణామాల్ని చూస్తుంటే ఇంటర్ బోర్డు కేవలం ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు మాత్రమే సెలవులు ఇచ్చినట్టుగా ఉందన్నారు.

నిద్రావస్థలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు నిద్రావస్థలో ఉన్నారని రాథోడ్ సంతోష్ అన్నారు. కొన్ని కాలేజీలు వేసవి సెలువులు ఇవ్వడం లేదని జిల్లా ఇంటర్మీడియట్ అధికారులకు అనేక సార్లు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినా.. ఏ ఒక్క కాలేజీపైనా చర్యలు తీసుకోలేదన్నారు. వేసవి సెలవుల్లేకుండా యధావిధిగా క్లాసులు నడిపిస్తున్నా. 'దున్నపోతు మీద వర్షం పడ్డట్టుగా' జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు నిద్రావస్థలో ఉన్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఆయా కాలేజీలకు స్వయంగా వెళ్లి పర్యవేక్షించి విద్యార్థులకు సెలవులు ఇప్పించాలని, లేదంటే రాబోయే రోజుల్లో ఇంటర్ బోర్డ్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.



అణగారిన వర్గాల అభ్యున్నతికి పోరాడిన యోధుడు, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కౌన్సిలర్ తుడుం గణేష్ అన్నారు.మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో కౌన్సిలర్ తుడుం గణేష్ ఆధ్వర్యంలో పలువురు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు . వెంకటేష్, నరేష్, కుమార్, పవన్, సాయి, నాగరాజ్, భాస్కర్, సురేష్,ప్రవీణ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- మేడ్చల్

బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళ్లు



కాప్రాలో జగ్జీవన్‌రామ్‌కు నివాళ్లర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



ఉప్పల్‌లో కార్పొరేటర్ బన్నాల గీత..



మల్కాజిగిరిలో కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్..

నవతెలంగాణ-కాప్రా

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ ప్రధాన కూడలి, రాజీవ్ నగర్ లో గల ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు గుండారపు శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి పోరాడిన యోధుడు, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. జగ్జీవన్ రామ్ దళితులు ఇతర వర్గాల కోసం పార్లమెంట్ లో కృషి చేసి, చరిత్రలో నిలిచి పోయిన నాయకుడన్నారు. ఆయన దళిత నాయకులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాప్రా జమ్మిగడ్డ బి.జె.ఆర్ కాలనీలో బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా ముఖ్య వక్తగా స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ జగ్జీవన్ రాం స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త అన్నారు. బీహార్లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి బాబూజీగా ప్రసిద్ధి చెందారన్నారు. భారత పార్లమెంటులో 40 ఏండ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించారన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించాడని తెలిపారు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికై ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించారని అన్నారు. ప్రముఖ సామాజిక ఉద్యమ నేత కేకే ప్రసాద్ బాబు మాట్లాడుతూ జమ్మిగడ్డలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. గొడుగు యాదగిరిరావు, కోమటి రవి, శ్రీమన్నారాయణ, ప్రసాద్ బాబు, రాజమల్లు, జ్ఞానమాల టీం ఆర్గనైజర్ తాడూరి గగన్ కుమార్, ఎస్.ఏ రహీం, నర్సింహ్మా చారి, రవి నాయక్, దయానంద్, మెకానిక్ కొండల్ జాషువా రాములు, నాగేష్ సాయికుమార్,మురళి, రాజు తదితరులు పాల్గొన్నారు...

ఉప్పల్ : బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలతో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ నివాళులు అర్పించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని కొనియాడారు. అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని వెల్లడించారు. షెడ్యూల్ కులాల సేవా సంఘం అధ్యక్ష కార్యదర్శులు కొంద్రా రాములు, పల్నాటి డేవిడ్, వారి కార్యవర్గం నీరుడు అంజన్, అశోక్, రామచందర్, కృష్ణ యాదగరి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావు, ఎదుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, పిట్టల నరేష్ పాల్గొన్నారు.

మల్కాజిగిరి : బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ లో నిర్వహించిన వేడుకలలో కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేటి యువత మహనీయుల అడుగుజాడల్లో నడవాలన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు బైరు అనిల్, సిద్ధిరాములు, రామచర్ల నర్సింగ్, బిక్షపతి,మంత్రి శ్రీనివాస్, బాచి, మల్లేష్ యాదవ్, కిట్టు, మల్లేష్ ,నందు, లావణ్య, లక్ష్మి, శంకర్, శీను, భాను తదితరులు పాల్గొన్నారు

కీసర : జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు కీసరమండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బక్కని కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ విగ్రహానికి పలు వురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ముఖ్యఅతిథిలు రాష్ట్ర నాయకులు రాపోలు రాములు , జ్ఞానప్రచార వ్యవస్థాపకులు నల్ల బాబు ప్రసంగిస్తూ జగ్జీవన్ రామ్ పోరాట యోధుడు అన్నారు. నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి , బక్కని నర్సింగరావు, మంచాల పెంటయ్య, కాంగ్రెస్ కీసర మండల అధ్యక్షుడు కోలా కృష్ణయాదవ్, కాంగ్రెస్ కీసర మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి, గోధుమకుంట గ్రామ ఎంపిటిసి మంచాల కిరణ్ ప్రవీణ్, నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, చొక్కాపురం శ్రీరాములు, కీసర మండల మాజీ ఎంపీపీ రామరం సుజాత ,కీసరమండల ఉపాధ్యక్షులు పారునంది వేణుగోపాల్, కోశాధికారి శ్యామ్, సంయుక్త కార్యదర్శులు కంచెమిది సంతోష్, బత్తుల ఆంజనేయులు, కట్ట శంకరయ్య, గంగి సుధాకర్, మొరుగు నవీన్ లు పాల్గొన్నారు.

కాప్రా : కాప్రా గాంధీనగర్‌లో జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జి సత్యనారాయణ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ బాబూజీగా ప్రసిద్ధి గాంచారని తెలిపారు. గాంధీనగర్ యూత్ సభ్యులు జి సభ్యులు జి శ్రీకాంత్ , జె గౌతమ్ ఏర్పాటు చేసిన బాబూ జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కురునెల్లి వెంకట్, లోక్ సత్తా నాయకులు బి శివరామ కృష్ణ, నాయకులు జి బాలయ్య, జి. రామ్ చందర్ , బి.రాకేష్ , ఎన్. సురేష్ , జి. హరి , జి. రాజు , డి.జష్వంత్ , ఎస్.దశరథ్ , యు. రవీందర్ , యాదగిరి , ప్రనవ్ సాయి తదితరులు పాల్గొని బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



కాప్రాలో..

నేరేడ్ మెట్: జగ్జీవన్ రాం జయంతి వేడుకలు 139 డివిజన్ పరిధిలోని బీజేఆర్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ హాజరై జగ్జీవన్ రామ్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు బాబు, సంప త్ రావు, కిషోర్, బ్రమ్మ య్య, రాము, సలీమ్, మొసిన్, తిరుపతి, రంగమ్మ లక్ష్మీ, కృష్ణ, నాయక్, డప్పు సాయి పాల్గొన్నారు



నేరేడ్‌మెట్‌లో..



బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ - జవహర్ నగర్

మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో...

బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలను జవహర్ నగర్ మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయం ముందున్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్, ప్రధాన కార్యదర్శి మొగిలిపాక పరశురామ్ లు మాట్లాడుతూ ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రజాసేవ పట్ల ఆయనకున్న అంకితభావం, సామాజిక న్యాయం పట్ల ఆయన నిబద్ధత దేశంలోని ప్రతి తరానికి స్ఫూర్తినిస్తూనే ఉంటాయని తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులు, మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, కార్పొరేటర్లు, అన్ని రాజకీయపార్టీల నాయకులు, అధికారులు, కుల, ప్రజా సంఘాల నాయకులు, పత్రికా సోదరులు, పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మున్సిపల్ కార్యాలయంలో..

సామాజిక న్యాయమే ఊపిరిగా, అణగారిన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో మహోన్నతమైన సేవలందించిన సంస్కరణల యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అని మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి అన్నారు. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణప్ప, జూనియర్ అసిస్టెంట్ కృష్ణా రెడ్డి, మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



కాప్రాలో స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో..



చర్యాల లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



గ్రూప్ 1, 2, 3, బ్యాంకింగ్ సర్వీస్‌కు ఉచిత శిక్షణ

- మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వినోద్‌కుమార్

నవతెలంగాణ-సిటీబ్యూరో

షెడ్యూల్డ్ కులాల అభివద్ధి శాఖ ద్వారా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో గ్రూప్ 1, 2, 3 బ్యాంకింగ్ సర్వీస్‌కు మూడు నెలల ఫౌండేషన్ కోర్స్ ఉచిత శిక్షణను ఈసీఐఎల్ క్రాస్ రోడ్డులోని సాయి సుధీర్ డిగ్రీ కాలేజ్‌లో ఇవ్వనున్నట్టు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివద్ధి శాఖ వినోద్‌కుమార్ తెలిపారు. రూ.3 లక్షల లోపు ఆదాయం కలిగి, డిగ్రీ పూర్తి చేసిన ఎస్సీ విద్యార్థులు నేరుగా స్టడీ సెంటర్‌కు వచ్చి అడ్మిషన్ పొందగలరని తెలిపారు. అడ్మిషన్ పొందిన వారికి ఉచితంగా హాస్టల్ వసతితోపాటు స్టడీ మెటీరియల్ అందజేయనున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలనీ, మిగతా వివరాల కోసం 9989939610, 9618266091 ఈ నెంబర్లను సంప్రదించవచ్చు అని తెలిపారు.

కలెక్టరేట్‌లో జగ్జీవన్ రామ్ జయంతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని శుక్రవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి హాలో నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, కలెక్టరేట్ ఏవో రామ్మోహనరావు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివద్ధి అధికారి వినోద్ కుమార్,

బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

బాబు జగ్జివాన్ రామ్ 117వ జయంతి సందర్భంగ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప వద్ద వున్న జగ్జివన్ రామ్ విగ్రహానికి సీపీఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ అధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర నాయకులు కె.ఏసు రత్నం హాజరైయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల పెన్నిధి, పరిపాలనాధక్షుడు డా. బాబూ జగ్జివన్ రామ్ అని అన్నారు. స్వాభిమానానికి, కార్యదీక్షకు, పోరాట పటిమకు, సంస్కర్త హృదయానికి, గొప్ప నాయకత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రత్యేకంగా కుల రాజకీయ వివక్షలపై బాబుజీ దళిత కులాల ప్రజలు దుర్భరమైన అంటరానితనం బానిసత్వంలో నలిగిపోతున్న వారి కోసం ఒక సంఘాన్ని ఏర్పాటు చేసి దాని కోసం అహర్నిశలు శ్రమించారు. దాదాపు 30 సం॥ రాలు కేంద్ర ప్రభుత్వంలో అనేక శాఖలో మంత్రిగా చూడాలని ఘనత కేవలం బాబూ జగ్జివన్ కే దక్కుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, వెంకటేష్, శేషయ్య, మోహన్, నారాయణ రెడ్డి, పరమేష్, రాజయ్య, మల్లేష్, పుషమ్మ, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్‌లో, వివేకానంద నగర్ డివిజన్‌లోని రిక్షా పుల్లర్స్ కాలనీలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి, డాక్టర్ బీఆర్ అంబెడ్కర్‌ల విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ...

నవతెలంగాణ-కూకట్‌పల్లి



తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆద్వర్యంలో బాలానగర్ చౌరస్తా వద్దగాలా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే, విగ్రహ దాత మాధవరం కృష్ణరావు హాజరైయ్యారు. కూకటపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వర్ రావు హాజరై ఘనంగా నివాళులు అర్పించారు.

నవతెలంగాణ-బాలానగర్



బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ట్రస్మా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు శివరాత్రి యాదగిరి... ట్రస్మా ప్రతినిధుల బృందం.

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో పారిశుద్ధ కార్మికులకు మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు. సతీష్ రానా చీరల పంపిణీ చేసారు...

నవతెలంగాణ-బాలానగర్



బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళ్ళులర్పించిన బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్...

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 116 వ జయంతి సందర్భంగా హెచ్.ఏ.ల్ పరిశ్రమలో అసోసియేషన్ భవన్ లో డీజీఎం హెచ్ఆర్ సూర్య కుమార్ రౌత్ ఏర్పాటు చేసిన ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

నవతెలంగాణ-బాలానగర్



జేఎన్‌టీయూహెచ్‌లో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళ్ళులర్పిస్తున్న ప్రొఫెసర్ మాధవి కుమారి, బంజారా విద్యార్థి సంఘం అధ్యక్షులు ధరావత్ వినోద్ నాయక్‌లు ..

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహకల్పలో, రాజీవ్ గాంధీ నగర్, సాయి నగర్ తదితర ప్రాంతాలలో బాబు జగ్జీవన్ రావ్ 117 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేకల నగేష్, బాల పీర్, రామచంద్రనాయక్‌లు హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

నవతెలంగాణ-దుండిగల్



బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా, మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్...

నవతెలంగాణ-కూకట్‌పల్లి



కుత్బుల్లాపూర్ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ చౌరస్తాలో, డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ అంబెడ్కర్‌ల విగ్రహాలకు పూల మాలలు వేసి మహనీయులకు నివాళులు అర్పించారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి హాజరై పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు ...

నవతెలంగాణ-దుండిగల్

జే హబ్‌లో అక్టివ్ ఐడియా ల్యాబ్ ప్రారంభం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్‌టీయూ యూనివర్సిటీలో వైస్ ఛాన్స్‌లర్ కార్యాలయంలో శుక్రవారం యూనివర్సిటీలోని వివిధ విభాగాల డైరెక్టర్స్‌తో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశానికి ఏఐసీటీ చైర్మెన్ ప్రొఫెసర్ టీజీ సీతారాం, ఎంకె.శ్రీ మాలి, సీనియర్ ప్రొఫెసర్ యంఎన్ ఐటీ జయపూర్‌లు పాల్గొన్నారు. అనంతరం జేఎన్‌టీయూ యూనివర్సిటీ ఆవరణలో గల జేహబ్‌లో అక్టివ్ ఐడియా ల్యాబ్‌ను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన ఆధునిక యంత్రాల పని తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సీతారాం, యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ కట్టా నర్సింహా రెడ్డి, రెక్టర్ డాక్టర్ కె విజయ కుమార్ రెడ్డి, రిజిస్టర్ డాక్టర్ కె. వెంకటేశ్వర్ రావు, డైరెక్టర్ జి.విజయ కుమారి, డా.ఆశా రాణి, ప్రిన్సిపాల్ జి. వి. నర్సింహా రెడ్డి, పలువురు యూనివర్సిటీ అధికారులు పాల్గొన్నారు.

పుట్టుకతోటే మనిషి బుద్ధిమంతుడెకానీ పరిసరమ్ములతని పాడుచేయు..

- మట్టిపరిమళ మధుకోశ కవనుడు
- ఏనుగు నరసింహారెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

'వానోస్తే వనమెల్ల తడిసి మెరిసెను
వానోస్తే కొండలు మురిసిమెరిసెను దేవుడంటే ఎవరువానిచ్చువాడె
తెరిపిస్తూ జలలోస్తే జగతిమెరిసెను'

అనే పదాలకు ప్రాణంపోస్తూ నిలగిరి కొండల్లో జాలువారిన జలపాతం. చిట్యాల మట్టి పొత్తిళ్ల తడిలో వడి వడిగా అడుగులువేస్తూ మూలమలుపుతో మేలుకొలుపు చేసుకొని నేను నవాబును కాదు నాకు రుబాబు లేదు. నాకున్నదల్లా రుబాయిలే అని నమ్మిన నవ నాగరికతడు. తొలకరి జల్లుల్లో మట్టి వాసనలు శ్రామిక జీవికి సుగంధ సువాసనల మట్టి పాటతో పామరుని నెత్తిన కిరీటం తొడిగిన కరుణామయుడు.పాచి ముఖమునందు పండ్లపుల్లనువేసి పల్లె బతుకు మాది పాడుగాను అనే పాటలతో పల్లె జనానికి నిజాన్ని వినిపించిన విద్యావంతుడు. అపర జ్ఞానకోవిదుడు.నేను సమాంతర స్వప్నాలను పొందిన, నా అంతరంగం మాత్రము మట్టి పాటలుగానే ఉంటాయి అని,మనసు మెత్తబడినప్పుడల్ల, కొత్త పలకలో క్రొంగ్రొత్త ఆలొచనలతో అధునిక కవిత్వంలో వస్తున్న సమాంతర మార్పులపై విలువైన విలువలు చేస్తున్న విమర్శకులు.అఖండ జనావళి ఆశీర్వాదంతో అక్షర సాహితీ మరియు లెక్కలేనన్ని పురస్కారాలు అందుకొని తలపండిన కవులచేత శభాష్ అనిపించుకొని ప్రముఖ కవిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకొని అనువాద కుడిగా అందరిచేత ప్రశంసలు అందుకొని సామల సదాశివ సహిత పురస్కారాన్ని అందుకున్న పరమ పవిత్రుడు.అమ్మభాషే కమ్మని భాష అని,తెలంగాణ పల్లెల్లో తెలుగు సాహిత్యానికి వెన్నపూసిన అగ్రగణ్యులు.నీలగిరి కొండలపై నడుస్తున్న అక్షర సూర్యులు.మనందరికి ఆరాధ్యుడై తెలంగాణ సాహిత్య అకాడమి పూర్వకార్యదర్శిగా పదవికే వన్నెతెస్తూ, అరుణోదయ మనసుతో అక్షరాలను అంజలిగా ఆరాధిస్తూ తెటతెల్ల పదములతో తేజస్విని పొంది మనోరంజకుడిగా కపటంలేని కవిరాజుగా సకలజన సౌమ్యుడిగా పేరుగాంచి అదనపు కలెక్టర్ గా విద్యుక్త ధర్మాన్ని నెరవేరుస్తూ గొప్ప పరిపాలన దక్షుడిగా ఉన్నతిని అందుకొని,తెలంగాణ,తెలుగు కవులకు స్ఫూర్తిగా నిలిచిన మీ సేవలు అజరామం. మధుకోశ కవనుడు మహోన్నత వ్యక్తిత్వ మణి రాజకుడు కవనహొదాలో అదనపు కలెక్టర్‌గా తుచ తప్పని సూర్యచంద్రుల నిర్వహనై ఆత్మీయ పలకరింపుతో అందరివాడివై కవనమే ప్రాణమై పరిపాలన దేహమై నిత్యంశ్రమిస్తూ నిఘంటువుల నిలిచిన మా నరసింహారెడ్డి. మరిన్ని ఉన్నత పదవులతో అజరామర కీర్తి పొందాలని కవీంద్రంలో మరొ రవీంద్రుడవై రాణిస్తూ. కవుల ప్రేమాభిమానంలో

తెలంగాణ ప్రజల సేవాభిమానంతో
నిండు నూరేళ్లు హాయిగా ఆనందముగా
నవకవనగిరుల నరసింహుడవై
కోటికాంతుల ప్రభతో అమ్మనాన్న ఆశిస్సులతో
అరుణోదయ తేజస్సుతో ఉండాలని కోరుతూలి
మా ఆత్మీయ ఆరాధ్యునికి
పుట్టినరోజు శుభాభివందనములు...



మీ ఆత్మీయులు....

వాకిటి రామ్ రెడ్డి (అధ్యక్షులు)
ఆత్మీయ భారతి సాహిత్య సేవ సంస్థ...

జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

భారత మాజీ ఉపప్రధాని, బడుగు బలహీనర్గాల నాయకుడు డా.బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్ సురేష్ రెడ్డితో కలిసి రాజీవ్ గాంధీ నగర్‌లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి, వారి సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు తలారి సాయి ముదిరాజ్, మహేందర్ రెడ్డి, కమ్మేట కృష్ణ, అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ సభ్యులు,16వ డివిజన్ అధ్యక్షులు ఖాదరయ్య, తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ కార్యాలయం లో శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్117 వ జయంతి వేడుకలు మున్సిపల్ కమిషనర్ కె. సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

నవతెలంగాణ-దుండిగల్

'బాలెన్సింగ్ రెస్పాన్సిబిలిటీ : మెడిసిన్, లా అండ్ మెడికల్ నెగ్లిజెన్స్‌పై సదస్సు



- మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

చట్టం, వైద్య శాస్త్రం ఒక దానిపై మరొకటి చూపే సంక్లిష్టమైన అంశాలను వివరించే ప్రయత్నంలో, ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్, హైదరాబాద్ సహకారంతో, "బాలెన్సింగ్ రెస్పాన్సిబిలిటీ : మెడిసిన్, లా అండ్ మెడికల్ నెగ్లిజెన్స్" అనే అంశంపై మెడికవర్ హాస్పిటల్స్ సదస్సు నిర్వహించింది. ఈ భాగస్వామ్య ప్రయత్నం, చట్టం, వైద్యశాస్త్రం పరంగా సమస్యాత్మక అంశాలను అన్వేషించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేన్ రెడ్డి హాజరు కాగా, గౌరవ అతిథిగా తెలంగాణ, ఉత్తరాఖండ్ రాష్ట్రాల మాజీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్ర సింగ్ చౌహాన్ హాజరయ్యారు. న్యాయ నిపుణులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులతో కూడిన ప్యానెల్, వైద్యపరమైన నిర్లక్ష్యం, ఆరోగ్య సంరక్షణ పద్ధతులను నియంత్రించే చట్టపరమైన విధానాలకు సంబంధించి వివిధ అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జస్టిస్ విజయ్‌సేన్ వైద్యపరమైన నిర్లక్ష్యం కేసుల్లో బాధ్యతకు సంబంధించిన సూక్ష్మ అంశాలు, అలాంటి విషయాల్లో న్యాయపరమైన నిర్ణయాలకు మార్గనిర్దేశం చేసే న్యాయశాస్త్ర విధానాలను గురించి వెల్లడించారు. ఈ పానెల్‌లో జస్టిస్ రాఘవేంద్ర సింగ్ చౌహాన్, అశ్విన్ సప్రా, భాగస్వామి (హెడ్- ఫార్మా అండ్ హెల్త్‌కేర్), సిరిల్ అమర్‌చంద్ మంగళదాస్‌బీ డాక్టర్ అన్నం శరత్ రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మెడికవర్ హాస్పిటల్స్, ఇండియాబీ తారిఖ్ ఖాన్, రిజిస్ట్రార్, ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్, హైదరాబాద్, ఇషా సిన్హా, చీఫ్ లీగల్ అండ్ కంప్లయన్స్ ఆఫీసర్, మెడికవర్ హాస్పిటల్స్, ఇండియా, ఉన్నారు. ఆరోగ్య సంరక్షణ నిపుణుల కోసం చట్టపరమైన రక్షణలు, రోగుల హక్కులు, భద్రతా ప్రమాణాలకు భరోసా ఇస్తూ అనవసర వ్యాజ్యం నుంచి రక్షణ వంటి అంశాలపై వీరు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సంరక్షణ సంస్థలు ఎదుర్కొంటున్న నియంత్రణ సవాళ్లు, ముఖ్యంగా డిజిటలైజేషన్, ఇప్పటికే ఉన్న చట్టాలు, నిబంధనలకు అనుగుణంగా ఎదురవుతున్న సవాళ్లను గురించి చర్చించారు. ఆరోగ్య సంరక్షణ సంబంధిత వివాదాలకు సంబంధించిన వివాదాలను పరిష్కరించడానికి ఆర్బిట్రేషన్‌ను విలువైన మెకానిజమ్‌గా ఈ సదస్సు పేర్కొంది. వేగవంతమైన, సామరస్యపూర్వక తీర్మానాలను ప్రోత్సహించడంలో దాని ప్రయోజనాలను నొక్కి చెప్పింది.



తుక్కుగూడలో కాంగ్రెస్ సభను విజయవంతం చేయాలి



- కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్

నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీలను గెలిపించడం ద్వారా రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింత బలచాలని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ కోటంరెడ్డి వినయ్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో 14 మంది కాంగ్రెస్ ఎంపీలను గెలిపించడం ద్వారా రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింత బలపరచవచ్చని ఆయన సూచించారు. శనివారం తుక్కుగూడలో జరగనున్న కాంగ్రెస్ పార్టీ జన జాతర సభకు జన సమీకరణ నేపథ్యంలో శుక్రవారం బాలానగర్ కాంగ్రెస్ కార్యాలయం లో కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని సభ విజయవంతానికి ప్రతి కార్యకర్త తనవంతు కృషి చేయాలని తెలిపారు. నియోజకవర్గంలో పదివేల మందిని సమీకరించనున్నట్టు ఆయన పేర్కొన్నారు. సమావేశానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ రానున్నట్టు తెలిపారు. సామాన్యుడి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో రూపొందించడం జరిగిందని, దీన్ని శనివారం జరిగే సభలో ప్రకటిస్తారని బండి రమేష్ తెలిపారు. సభ విజయవంతానికి వివిధ డివిజన్‌ల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, సీనియర్

భారత దేశం సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందింది

- ఏఐసీటీ చైర్మెన్ ప్రొఫెసర్ టీ. జీ. సీతారాం

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



గత కొన్ని సంవత్సరాల నుంచి భారత దేశం సాంకేతిక రంగంలో మంచి ప్రతిభ చూపిస్తూ అభివృద్ధి చెందిందని ఏఐసీటీ చైర్మెన్ ప్రొఫెసర్ టీ. జీ. సీతారాం అన్నారు. శుక్రవారం జేఎన్‌టీయూ యూనివర్సిటీ జేఎన్‌టీయూ ఆడిటోరియంలో అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ (సాంకేతిక విద్య) తెలంగాణ రాష్ట్రం అసోసియేషన్ జేఎన్‌టీయూ, హైదరాబాద్ సహకారతో "నావిగేటింగ్ ది ఆపర్చునిటీస్ ఇన్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫర్ ఫ్యూచర్ భారత్" అనే అంశము పైన ఒక రోజు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఆయనతో పాటు అల్ ఇండియా జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గూట్టా లక్ష్మణ్ జీ, జేఎన్‌టీయూ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కట్టా నరసింహ రెడ్డి, జైపూర్ ఎంఎన్‌ఐటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొఫెసర్ ఎం.కె.శ్రీ మాలి, ప్రిన్సిపాల్ డా ఎం అశోక్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థికి ఆచార్య వర్గం ఎలా సపోర్ట్‌గా ఉండి వారిని సమాజంలో ఉత్తమ ఇంజనీర్‌గా ఎలా తీర్చిదిద్దాలో ఈ సదస్సులో తెలియ చేసారు. దేశాన్ని 2047 కల్లా దేశంలో అధిక శాంతం విద్యావంతులు గాను, సొంతముగా పరిశ్రమలు పెట్టు కొనే విధంగా, పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశం కలిపించే విధంగా అక్టివ్ ప్రణాళిక తయారు చేసిందన్నా రు. స్కూల్ స్థాయి నుంచి నేడు దాదాపు 100 మంది విద్యార్థులు బయట వస్తున్నా వారిలో 25/30 మంది విద్యార్థులు మాత్రమే ఇంజనీరింగ్ విద్యార్థులుగా మారుతున్నా రన్నారు. 2035 కు కనీసం 50 మంది విద్యార్థులను తీసుకురావాలనే మార్పు కోసం అక్టివ్ కృషి చేస్తుందన్నారు. నేషనల్ ఎడ్యుకేషనల్ పాలసీ ఇట్టి లెక్కలు వెలువ రించినది మోడల్ స్కూల్, ప్రాథమిక విద్యను మెరుగు పరిస్తే నే అమృత్కాల్ లక్ష్యం నెరవేరుతుందన్నారు. దేశంలో సాంకేతిక విద్యా విధానం అభివృద్ధి వల్ల ఎంటర్ ప్యూనర్ గాను, ఇనోవెటర్ గాను వారిని అభివృద్ధి చేసే ఆలోచన ఉందన్నారు. నేడు దేశంలో అనేక ఇంజనీరింగ్ కాలేజీ ఉన్నాయి కాని అక్టివ్ ఓ నిబంధన ప్రకారం ప్రతి ఇంజనీరింగ్ కాలేజ్ లోని ప్రతి విభాగములో 90శాతం అడ్మిన్ పొందిన కాలేజీలకు ఉత్తమ కాలేజీలుగా గుర్తింపు ఇస్తాం అన్నారు. 2047సంవత్సరం లోపల భారతీయ విద్యార్థులను అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణులు, ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులు, పరిశోధకులుగా తీర్చిదిద్దడామే ఏఐసీటీ ముఖ్య ఉద్దేశము అన్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కట్టా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ బాబు జగజీవన్ రామ్ జయంతిని స్మరించుకొంటూ.. ఆయన స్వతంత్ర పోరాటంలో అనేక అటుపోట్లను ఎదుర్కొని దేశం కోసం నిలబడి వ్యక్తి అని కోనియాడారు. అనేక రంగాల్లో నేడు యువత మంచి ఆలోచన చేసి సమాజంలో వస్తున్న మార్పులకు అనుకూలంగా కొత్త కొత్త ఆలోచనలు చేసి టెక్నాలజికల్ ఎడ్యుకేషనల్ ప్రాధ్యానం తెలియచేస్తుందన్నారు. ప్రొఫెసర్ ఎంకె శ్రీ మాలి మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలి అన్న ఆయా రంగంలో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందాలి..అప్పుడు మాత్రమే కొత్త సమాజాన్ని మనం నిర్మాణం చేయగలమన్నారు. గుంతా లక్ష్మణ్ జీ మాట్లాడుతూ దేశములోని ఇంజనీరింగ్ కాలేజీలో పని చేస్తున్న అధ్యాపకులు అందరనీ ఒక వేదిక మీదకు తీసుకురావాలని తెలిపారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వాల అన్నదే ఈ సెమినార్ యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అనేక ఇంజనీరింగ్ కాలేజీలలో పని చేస్తున్న అధ్యాపకులు, ప్రిన్సిపాల్స్ దాదాపు 1000 మంది పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామం హార్జన బస్తీలో ఎంసిడబ్ల్యూ ఎస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకల్లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి పాల్గొని, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్



బోరబండ మాజీ కార్పొరేటర్ లక్ష్మణ్‌గౌడ్ కుమార్తె మహమూద్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వ హించారు. ఈ వివాహమహోత్సవానికి జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ ముఖ్య అతిథిగా హాజరై నవ దంపతులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శనివారం | ఏప్రిల్ 06, 2024 | www.navatelangana.com



ఫిల్మ్‌నగర్‌లో శుక్రవారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మహనీయుల విగ్రహాల వద్ద కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ముఖ్య కార్యకర్తలు నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆమె మాట్లాడుతూ మహనీయులను స్మరించుకోవడం వారి అడుగుజాడల్లో పనిచేయడం మనందరి బాధ్యత అన్నారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

జ్ఞానేంద్రియాల్లో దృఢమైనవి దంతాలు

గవర్నర్ విశ్వ భూషణ్ హరి చందన్



నవతెలంగాణ-బంజారాహిల్స్

జ్ఞానేంద్రియాల్లో అత్యంత దృఢమైనవి దంతలేనని, ఓషియన్ ఇంటర్నేషనల్ డెంటల్ ఆస్పత్రి ప్రారంభోత్సవానికి అతిథిగా హాజరైన ఛత్తీస్‌ఘడ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. మాదా పూర్‌లో ఏర్పాటు చేసిన ఓషియన్ ఇంటర్నేషనల్ డెంటల్ ఆస్పత్రి ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ ఎలాంటి డెంటల్ సమస్యలకైనా ఓషియన్ ఇంటర్నేషనల్ డెంటల్ ఆస్పత్రిలో ఏఐ (ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్) ద్వారా సరైన డయాగ్నసిస్ చేసి కచ్చితమైన చికిత్సను అందించడం జరుగుతుందని చెప్పారు. చికిత్స తర్వాత ఫలితం ఎలా ఉంటుందో దీనివల్ల ముందే తెలుసుకునే వీలు కలుగుతుందని తెలిపారు. స్వయంగా తాను కూడా ఈ ఆస్పత్రిలో ట్రీట్ మెంట్ తీసుకున్నట్టు చెప్పారు. ఆస్పత్రిలో అందిస్తున్న సేవలను హైదరాబాద్, తెలంగాణ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఆస్పత్రి చెర్మెన్ డాక్టర్ ప్రసాద్ పెనుబాకుల మాట్లాడుతూ అన్ని రకాలదంత సమస్యలకు ఓషియన్ ఇంటర్నేషనల్ డెంటల్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తామన్నారు. చిన్న పిల్లల దంత సమస్యలకు ఇక్కడ ప్రత్యేకమైన వైద్య సదుపాయాలు ఉన్నాయని, హైదరాబాద్‌లోనే అతిపెద్ద దంత వైద్యశాల అని పేర్కొన్నారు. ఆస్పత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కలిసి కట్టుగా పని చేస్తే విజయం మనదే

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బేగంపేటలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం



నవతెలంగాణ-బేగంపేట్

బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. బేగంపేట్ డివిజన్ బూతు స్థాయి కమిటీ, కార్యకర్తల సమావేశంలో రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. కలిసి కట్టుగా పని చేస్తే విజయం మనదేనని రాగిడి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీహరి మహేశ్వరి, నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్‌లో ఆకర్షణీయంగా వస్త్రాలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఉగాది, సమ్మర్ ప్రత్యేక కలెక్షన్స్ మై గ్లామ్ పాప్ అప్ ఎగ్జిబిషన్‌లోని వస్త్రాలు చాలా ఆకర్షణీయంగా ఉన్నాయని హస్తకళా ఆర్టిషన్ ఫౌండేషన్, సిలాయి ఫౌండర్, డిజైనర్ శ్రీదేవి నిరుప్ అన్నారు. శుక్రవారం బంజారాహిల్స్ తాజ్‌కృష్ణ ఎదురుగా ఉన్న లేబుల్స్ పాస్‌అప్ స్పేస్‌లో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న మై గ్లామ్ పాప్ అప్ ఎగ్జిబిషన్‌ను ఆమె ప్రారంభించారు. నగర ఫ్యాషన్ ప్రియులకు ఈ ఎగ్జిబిషన్ అమితంగా ఆకట్టుకుంటుదన్నారు. డిజైనరీ, వీవర్స్ కలెక్షన్స్, జ్యువెలరీ ప్రత్యేక కలెక్షన్స్‌ను ఏర్పాటుచేశామని నిర్వాహకురాలు సుచరితరావు అన్నారు. మహిళలు ఈ ఎగ్జిబిషన్‌ని సందర్శించి సరికొత్త కలెక్షన్స్‌ను తిలకించాలని కోరారు.

ప్రయివేట్ ఆస్పత్రుల దోపిడీని అరికట్టాలి

జాజుల లింగంగౌడ్



నవతెలంగాణ-ఓయూ

నిబంధనలకు విరు ద్ధంగా నడుస్తున్న పలు ప్రయివేట్ ఆస్పత్రుల దోపిడీని అరికట్టాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ వైద్యశాఖ డైరెక్టర్ రవీందర్ నాయక్‌కి వినతి పత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ. ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చి ఆసుపత్రికి వెళ్లిన అవసరం ఉన్న లేకున్నా అన్ని పరీక్షలు చేయించాల్సిందేనని అన్నారు. కనీస వసతులు లేని ఆసుపత్రుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆర్ఎంపీలకు, పిఎంపీలకు కమిషన్ల ఎర చూపించి పేషెంట్లను తమ ఆసుపత్రులకు రప్పించుకుంటున్నారు.ఆసుపత్రులతో పాటు రక్త పరీక్షలు, ఎక్స్ రే క్లినిక్ లు యదేచ్ఛగా వారికి ఇష్టం వచ్చినట్లు ఫీజులు దండుకుంటున్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో ఏ పరీక్షకు ఎంత ఫీజు వసూలు చేయాలి? ఏ చికిత్సకు ఎంత డబ్బు చెల్లించాలి? అనే బోర్డులను ప్రదర్శించాల్సి ఉంటుంది. కానీ ప్రయివేట్ ఆస్పత్రుల్లో వైద్య చికిత్స కోసం దేనికి ఎంత చెల్లించాలి? అనే సూచిక బోర్డులు లేకపోవడంతో గ్రామీణ నిరక్షరాస్యులైన పేద ప్రజలను దొరికిన కాడికి దోచుకుంటున్నారు. పుట్టగొడుగుల్లా వెలుస్తున్న డయాగ్నస్టిక్స్, ఫిజియోథెరపీ, ల్యాబులు ఫీజుల విషయంలో కూడా అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్కానింగ్ సెంటర్లు నడవడం లేదన్నారు. సేవాభావంతో చేయాల్సిన వృత్తి ధనార్జనే ధ్యేయంగా నడుస్తోంది. ఈ కార్యక్రమంలో విక్రమ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఏడువారాల నగలతో..ఏడు వసంతాల సంబరాలు

నవతెలంగాణ-బంజారాహిల్స్



బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10 లోని కళాశా జువెలరీ అండ్ డైమండ్ నగల షాప్‌లో ఏడు వారాల నగలు అనే ఆలోచనతో శుక్రవారం నటి అరుణ ముచ్చర్ల, నిర్వాహకులు అభిషేక్,వాణి చెందాలతో కలిసి ప్రత్యేకంగా డిజైన్ చేసిన పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసం గించారు.వారు మాట్లాడుతూ 7వారాల నగలతో పాటు ఏడు వసంతాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహి స్తున్న ందుకు గర్వంగా ఉందన్నారు. ప్రతి మహిళ యువతి నగలు డైమండ్స్‌ను ప్రస్తుతం అమ్మమ్మ లను వారి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ప్రతీక అకేషన్‌ను వినియోగించే ఈ నగలతో ప్రతి ఒక్కరికి అనుబంధం అనుభూతి కలుగుతాయని గతాన్ని మరిచి ఏ ఒక్కరూ ఉండలేరు గతాన్ని గుర్తుచేసే ఈ నగలను నగర ప్రియులతో పాటు తెలుగు రాష్ట్రాల మహిళలందరూ ఒక్కసారైనా చూసి కొనాల్సిందేనని వారు తెలిపారు.

బడుగు బలహీన వర్గాల నేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

భారత మాజీ ఉప ప్రధాని, బడుగు బలహీన వర్గాల నేత డా.బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జూబ్లీహిల్స్ శాసన సభ్యులు, బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ ఆధ్వర్యంలో రహమత్ నగర్ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. అనరంతరం ఆయన చిత్ర పటా నికి పూలమాలలు వేసి నివాళిలు ఘనంగా అర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్ అరుణ్, రాకేష్ క్రిస్టోఫర్, నర్సింహా రెడ్డి, నర్సింగ్ యాదవ్, నజీర్, చోటు, ఫయాజ్, బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు, తదితవనేరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



ఎర్రగడ్డ డివిజన్‌లో డా.బాబుజగ్జీవనరామ్ జయంతిని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు డి.సంజీవ అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు నిర్వహించారు. ఈ కార్యక్రమములో డివిజన్ నాయకులు యాదగిరి, బాలు, నర్సింగరావు, నర్సింగ్, చంద్ర శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలో బాబుజగ్జీవన్‌రామ్ 116వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్‌లో స్థానిక ఎమ్మెల్యే, ప్రస్తుతం సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ ఎస్సీ ఎస్టీ మైనారిటీ బీసీ కమిషన్ అడ్వైజరీ షబ్బీర్ అలీతో కలిసి ఆయన చిత్ర పటానికి పూల మాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఖైరతా బాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కంటోన్మెంట్

డివిజన్ పరిధిలో డాక్టర్ బాబుజగ్జీజీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలను పలు పార్టీ నాయ కులు, మాదిగ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 3వ వార్డు బలంరాయి చౌరస్తాలో డి.బి.దేవుడు మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి, మల్కాజ్‌గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు వెన్నెల గద్దర్, శ్రీ గణేష్ అమరేం దర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మెన్ మన్నె క్రిశాంక్, నివేదిత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ టీ.ఎన్ శ్రీనివాస్, బోర్డు మాజీ సభ్యులు, ఎమ్మార్పీఎస్ నేతలు, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ దళిత ఐక్యవేదిక సభ్యులు, అదే విధంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మల్కాజ్‌గిరి పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ముద్దం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు ఘనంగా నివాళులర్పించారు.



బాబుజగ్జీవన్‌రావమ్‌కు నివాళులర్పించిన క్రిశాంక్



మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మన్నె క్రిశాంక్ పలు ప్రాంతాలలో బీజేఆర్ జయంతి వేడుకలలో పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

బాబు జగ్జీవన్‌రావమ్ సేవలు చిరస్మరణీయం: ప్రొ.రవీందర్



నవతెలంగాణ-ఓయూ

ఓయూలోని పూలే-అంబేద్కర్ సెంటర్ ఫర్ ఇంక్లూసివ్ అండ్ ఎంపవర్మెంట్ స్టడీస్ వారి ఆధ్వ ర్యంలో సెంటర్‌లో శుక్రవారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఓయూ ఎస్సీ-ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొ.మంగు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓయూ వీసీ ప్రొ.రవీందర్, రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ప్రో.రవీందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.శ్రీరాములు, ఇంజ నీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.చంద్ర శేఖర్, ప్రొ.రేగ. రాజేందర్, ప్రొసి హెచ్.శ్రీనివాస్, డైరెక్టర్స్ ప్రొ.చల్లమల్ల.వెంకటేశ్వర్లు, ప్రొ.శివరాంకృష్ణ, పలు పరిశోధక విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ డాక్టరేట్ అసోసియేషన్స్ అధ్వర్యంలో

తెలంగాణ డాక్టరేట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఆర్ట్స్ కళా శాల ఆవరణలో నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసయేషన్స్ నాయకులు డా.నంద్రు నర్సింహా రావు,



డా. కొత్తపల్లి తిరుపతి,డా. సురారపు వెంకన్న, డా. సతీష్ దార, డా. వెంకటిగాల్ల వెంకట్ లు పాల్గొని మాట్లాడారు. భారత ఉప ప్రధానిగా తన ఆలోచన విధానంతో దేశ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గత 20 సం" నుంచి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించిన గానీ ఎస్సి ఎస్టీ బ్యాక్ లాగ్స్ టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ జరగడం లేదని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొని బ్యాగ్లగ్ టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తెలుగుదేశం ఆధ్వర్యంలో



డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ తార్నాక డివిజన్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్ అధ్వ ర్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక డివిజన్ లాలపెట్ ఇసుకాబావిలో ఘనంగా నిర్వహించారు. బాబుజగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు డివిజన్ .రమేష్ ,అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షులు కాత విజయ్ కుమార్, బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షులు గరిగే ప్రవీణ్ కుమార్, మెట్టుగుడ డివిజన్ అధ్యక్షులు తడక వినోద్ కుమార్, నాలుభందు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్



భారత ఉప ప్రధాని బాపూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి ఉత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్, పార్టీ సీనియర్ నాయకులు మన్నె గోవర్ధన్ రెడ్డిలు జూబ్లీ హిల్స్ మహనీయుల విగ్రహం వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు ఘనంగా నివాళులర్పించారు.

హెరిటేజ్ కట్టడాలు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిది

విజయనగరం ఉజ్జీవని ట్రస్టి రాణి



నవతెలంగాణ-బంజారాహిల్స్

హెరిటేజ్ భవనాల నుంచి ఎన్నో గొప్ప విషయాలు విద్యార్థులు నేర్చుకునేందుకు అవకాశం ఉందని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని విజయనగర ఉజ్జీవని ట్రస్టి రాణి రత్నశ్రీ అన్నారు. బంజారాహిల్స్‌లోని జవహర్ లాల్ నెహ్రూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ స్టడీస్ కాలేజీ రెండు రోజుల నేష నల్ కాన్ఫరెన్స్ ఆన్ ఆర్కిటెక్చరల్ అండ్ కల్చరల్ కార్నర్ స్టోన్స్ సదస్సులో ఆమె అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో కాకతీ యులు, చోళులు, విజయనగర రాజులు ఎన్నో అద్భు తమైన కట్టడాలు నిర్మించి ఒక కల్చర్‌ను ఏర్పాటు చేశారని నాటి కట్టడాలను నేటి విద్యార్థులు చిత్రం గా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. చరిత్ర అంటే ఏదో ఒక పదం కాదని నాటి సంస్కృతులు, సంప్రదాయాలు, నాటి పద్ధతులు అప్పటి కట్టడాల్లో ఉంటాయని అన్నారు. హెరిటేజ్ భవనాలు, బావులు, ఆస్తులు కాపాడేందుకు ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు ఎంతో సహకరిస్తు న్నాయన్నారు. ఆర్కియాలజి సర్వే ఆఫ్ ఇండియా అదనపు డైరెక్టర్ జాన్విజ్ కపూర్ మాట్లాడుతూ వరంగల్‌లోని వెయ్యి స్తంబాల గుడితో పాటు పలు పురాతన నిర్మాణాలను కాపాడేందుకు చేసిన ప్రయత్నాలను వివ రించారు. తెలంగాణలో వేల ఏండ్ల నాటి చారిత్రక కట్టడాలు ఉన్నాయని, అం దులో కొన్ని కనుమరుగు కాగా కొన్ని శిథిలావస్థలో ఉన్నాయని వాటిని కాపాడేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నాటి రాజులు దేశంలో వేలాది బావులను తాగునీటి కోసం తవ్వించారని అవి ఇప్పుడు ఒక్కొక్కటిగా రిసోర్ట్ చేయబడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం హెరిటేజ్ భవనా లపై ప్రత్యేకంగా రూపొందించిన సావనీర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటీపీఏ హైదరాబాద్ చాప్టర్ ప్రొఫెసర్ వీఐ.నర్సింహులు, మూర్తి క్షేత ఆర్కిటెక్ జి.సూర్యనారా యణ, ఇంటాక్ సంస్థ కన్వీనర్ పిఅనురాధారెడ్డి, జేఎన్ఐఏఎస్ ప్రిన్సిపాల్ శాలిని, జేఎన్ఐఏఎస్ రిజిస్ట్రార్ డాక్టర్ డి. సురేష్ పాల్గొన్నారు.

రజక వృత్తిదారులకు 250 యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వాలి



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఎర్రగడ్డ రజక వృత్తిదారులకు 250 యూనిట్లకు ఉచిత కరెంటు ఇవ్వాలని, ఒకవేళ బిల్లు ఇస్తే దానిని వెంటనే మాఫీ చేయాలని శుక్రవారం ఎర్రగడ్డ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సుల్తాన్‌నగర్ రజక వృత్తిదారుల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు రాపర్తి అశోక్ మాట్లాడుతూ, జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలోని రజక వృత్తిదారులందరి కరెంట్ బిల్లులు వెంటనే మాఫీ చేయాలని, 250 యూనిట్ల ఫ్రీ కరెంటు గత ప్రభుత్వం రజకులకు ఇచ్చిందని, ఇప్పుడు ఈ ప్ర భుత్వం వచ్చి మూడు నెలలు దాటిన కరెంటు బిల్లులు మాఫీ చేయకపోగా కరెం ట్ బిల్లులు కట్టాలని ఎలక్ట్రిక్ లైన్‌మేన్‌లు, ఏఈలు ఒత్తిడి చేస్తున్నారన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రజకుల పెండింగ్ బిల్లులు మాఫీకి ఫండ్ రిలీజ్ చేసి మాఫీ చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం డిమాండ్ చేస్తు ంది. లేని యెడల రజక వృత్తిదారులందరూ కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని తెలిపారు.

అదే విధంగా రజకులకు రక్షణ చట్టం చేయాలని, ప్రతి రజకునికి రజకబంధు కింద రూ.10 లక్షలు ఇవ్వాలని, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల ఇవ్వాలని, రజకులకు కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటు చేయా లని, ఈ సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, శ్రీనివాసు, గోపాల్, యాదగిరి, స్వామి, రమేష్, ఆనంద్, ధర్మపురి తదితరులు పాల్గొన్నారు .

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్వీ హైదరాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అబ్బు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బీఆర్.ఎస్ పార్టీలో మాకు విలువలేదు, ఉద్యమ కాలం నుండి ఆలు పెరగ కుండా పార్టీకి పని చేసిన మాకు గుర్తింపు లేదని బీఆర్ఎస్ ఉస్మానియా విద్యార్థి సంఘం హైదరాబాద్ సిటీ వైస్ ప్రెసిడెంట్ అబ్బు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో మాకు విలువలేదని అందువల్ల మేము కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. పారదర్శకంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను చూసి ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని, తాను కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిపాలన దక్షతను చూసి ఆకర్షి తుడిని అయ్యి చేరడం జరిగిందన్నారు. కాంగ్రెస్‌ని రాబోవు పార్లమెంటు ఎన్నికలలో గెలిపిం చుకోవడానికి తన సాయి శక్తుల కృషి చేస్తానని అబ్బు తెలిపారు. దీనిలో భాగంగానే జూబ్లీ హిల్స్ లోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. త్వరలో బీఆర్ఎస్వీ నుండి భారీగా కాంగ్రెస్‌లో చేరికలు ఉంటాయని స్పష్టం చేశారు. తనలాగే ఎంతోమంది ఆత్మగౌరవంతో బిఆర్ఎస్‌ని వీడనున్నారని, కాంగ్రెస్ పార్టీలోనే అందరికీ సమన్యాయం దొరుకుతుంఎని, ముఖ్యమంత్రి రేవంత్‌సారధ్యంలో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అన్ని సీట్లను తామే కైవసం చేసుకుంటామని స్పష్టం చేశారు.

ముస్లిం సోదరులకు భోజనాలు ఏర్పాటు

ముస్లిం సోదరులతో కలిసి పాల్గొన్న

మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసివుద్దీన్



నవ తెలంగాణ- జూబ్లీహిల్స్

గత పది సంవత్సరాలుగా రంజాన్ మాసంలో ప్రతిరోజు ఉదయం 5 గంటలకు సుమారు 400 మందికి, డిప్యూటీ మేయర్ ప్రస్తుత బోరబండ కార్పొరేటర్ బాబా పసివుద్దీన్ తన సొంత తర్చులతో, తన ఇంటి వద్ద ముస్లిం సోదరులకు భోజనాలు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా రంజాన్ మాసం 25వ రోజు శుక్రవారం 500 మందికి భోజనాలు ఏర్పాటు చేసి వారితోపాటు కలిసి భోజనం చేసినట్లు తెలిపారు.

ఘంటసాలకు భారత రత్న ఇవ్వాలి

● వంశీ రామరాజు

నవతెలంగాణ-కల్చరల్

ఘంటసాల కేవలం సినీ గాయకుడు మాత్రమే కాదని ఆయన దేశ స్వాతంత్ర సంగ్రామం లో పాల్గొని జైలు శిక్ష అనుభవించిన గొప్ప దేశ భక్తుడనీ సద్గురు ఘంటశాల ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ట్రస్ట్ స్థాపకుడు వంశీ రామరాజు అన్నారు. భారత రత్న గా కేంద్ర ప్రభుత్వం ఘంటసాలను గుర్తించాలని ఆయన కోరారు. శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదికపై రసనాద క్రియేషన్స్ సరిగమ మ్యూజిక్ అకాడెమీ నిర్వహణలో ఘంటసాల శత జయంతి వత్సర సందర్భంగా ప్రముఖ గాయకుడు రమణ గొగణ గాయనీ గాయకులు తో కలసి 101 ఘంటసాల పాటలు నిర్విరామంగా పన్నెండు గంటలు పాడి శ్రోతల ప్రశంస పొందారు. సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వంశీ రామరాజు పాల్గొని ఉదయం తొలి పాట నుంచి చివరి 101 పాట వరకు రమణ గొంతులో అదే మాధుర్యం వుట్టి పడిందని ఇది అపూర్వం అని అభినందించారు సద్గురు ఘంటసాల గాన రత్న బిరుదుతో రమణను సినీ నిర్మాత రామ సత్యనారాయణ తో కలసి వంశీ రామరాజు సత్కరించారు. ఇదే సందర్భంలో రమణ కు అరుదైన గాన ప్రయోగం చేసినందుకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రశంస పత్రం బహూకరించారు సంఖ్యా శాస్త్ర వేత్త దైవజ్ఞ శర్మ, భాగ్యనగర్ బ్యాంకర్స్ గ్రూప్ స్థాపక అధ్యక్షుడు ప్రసాద్ పాల్గొన్నారు



ఫోన్ ట్యాపింగ్‌లపై సమగ్ర విచారణ చేపట్టాలి



● తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల జేఏసీ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఫోన్ ట్యాంపింగ్ లపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి అందుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర న్యాయ వాదుల జేఏసీ ప్రభుత్వాన్ని కోరింది.ఈ విషయంలో రాష్ట్ర డీజీపీకి వినతి పత్రం అందజేసినట్టు తెలిపింది.శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జేఏసీ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ యాదవ్, కన్వీనర్ బత్తుల కృష్ణ తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వ్యాపాం వేత్తలు, సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖుల ఫోన్ ట్యాపింగ్ లపై సమగ్రంగా విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం రాజకీయ నాయకులు, తదితరుల ఫోన్లను ట్యాప్ చేశారని, ఈ విషయంపై మాట్లాడిన రాష్ట్ర మంత్రి కొండ సురేఖకు మాజీ మంత్రి కేటీఆర్ లీగల్ నోటీసులు పంపడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.లీగల్ నోటీసు పంపిన వారందరికీ తమ జేఏసీ అండగా ఉంటుందని తెలిపారు.రాష్ట్రంలో జరిగే 17 లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు.నేడు తుక్కుగూడలో జరిగే జన జాగరణ బహిరంగ సభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ సమావేశంలో జేఏసీ నాయకులు జి.విజయకుమారి, జి.రామారావు, అనురాధ, చిరంజీవి, మీడియా కో-ఆర్డినేటర్ ఇందిరపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్‌లో పాత నేరస్తుడు అరెస్ట్

నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ పోలీసులు ఓ పాతనేరస్తున్ని అరెస్టు చేసి అతన్ని వద్దనుంచి ఏడు తులాల బంగారు అభరాణాలు, ద్విచక్రవాహనం, ఓ సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని నిందితున్ని రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం ముషీరాబాద్ పోలీసస్టేషన్ ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో సెంట్రల్ జోన్ అక్షన్ యాదవ్ చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్ ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ నిరంజన్ తెలిపిన వివరాల ప్రకారం... తార్నాక సమీపంలోని లాలాపేటలో నివాసం ఉంటున్న అశోక్ కుమార్ గౌడ్ తార్నాకలోని నియోలాగ్ ఆన్లైన్ మార్కెటింగ్ సంస్థలో పనిచేస్తున్నాడు. కాగా ఈనెల 2వ తేదిన రాంనగర్ లోని సెయింట్పాయిన్ హైస్కూల్ సమీపంలో నివాసం ఉంటున్న జి అనంతలక్ష్మి ఇంటి తలుపులు పగలగొట్టి ఇంట్లోని బీరువాలో గల ఏడు తులాల బంగారు అభరణాలు అపహరించుకొని పరారయ్యాడు . దీంతో బాధితురాలు ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ముషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకొని నిందితుని కోసం సీసీ కెమెరా పుటేజ్ ఆధారంగా విచారణ చేపట్టారు.

నిందితుడు మౌలాలికి చెందిన అశోక్ కుమార్ గుర్తించారు. అతని పై నిఘా పెట్టి పట్టుకునేందుకు ప్రయత్నిస్తుండగా ముషీరాబాద్ చౌరస్తాలో పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా అశోక్ కుమార్ గౌడ్ పోలీసులను అనుమానంగా వ్యవహరిస్తూ తప్పించుకునేందుకు ప్రయత్నించగా పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. దీంతో రాంనగర్ లోని అనంతలక్ష్మి ఇంట్లో చోరి చేసిన ఏడుతులాల బం గారు నగలు స్వాధీనం చేసుకోవడంతోపాటు ద్విచక్రవాహనం. సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్టు తెలిపారు. అశోక్ కుమార్ గతంలో నాచారం, సాయిగూడ, బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధులలో ఎనిమిది చోరి కేసుల్లో నిందితుడుగా ఉన్నట్లు తెలిపారు. అశోక్ కుమార్ అరెస్ట్ చేసిన ఘటనలో కృషి చేసిన డీఐ తో పాటు ఇతర క్రైం సిబ్బందిని డీసీపీ అభినందించారు. ఈ కేసును ముషీరాబాద్ సీఐ నిరంజన్ పర్యవేక్షణలో డీఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



మైనంపల్లి హనుమంతరావు ఆదేశానుసారం కాంగ్రెస్ అల్వాల్ సర్కిల్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలను నిర్వహించారు .ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి, కార్పొరేటర్ జితేంద్రనాథ్ ,కృష్ణ గౌడ్ ,బొబ్బిలి సురేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి ,టీపీ భాస్కర్, బలవంత రెడ్డి ,రాజసింహారెడ్డి, నాగేశ్వరరావు ,సాయికుమార్, శ్రీనివాస్ గౌడ్ వెంకటేష్, భ బి త, గాయత్రి ,శశికళ పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అల్వాల్

నగరంలో క్రికెట్ ఫ్యాన్స్ సందడి



















నూతన వధూవరులకు ముజీబ్, టీఎన్జీవోస్ నేతల ఆశీర్వాదం

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శంకర్ తమ్ముడి వివాహం గురువారం బంజారాహిల్స్‌లోని లేక్ వ్యూ బంజారా పంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్), అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాసులు, పబ్లిక్ సెక్రటరీ వైదిక్ శస్త్ర, కార్యవర్గ సభ్యులు ఉస్మాన్, రామకృష్ణ రెడ్డి, ఈఎస్ఐ అధ్యక్షుడు రాజ్ కుమార్, క్యాన్సర్ ఆస్పత్రి సెక్రటరీ శివ కుమార్, ఉపాధ్యక్షుడు శేఖర్, ఐటీఐ సుధాకర్ రెడ్డి హాజరై నూతన వధూవరులు శ్రీవల్లి, సురేష్ కుమార్‌లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.



తాగునీటి సమస్యలకు టోల్ ఫ్రీ నెంబర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

పీర్జాధిగూడ నగరపాలక సంస్థలో వేసవి కాలము దృష్టిలో పెట్టుకుని ప్రజల అవసరల నిమిత్తము ఎటువంటి త్రాగునీటి కొరత లేకుండా ప్రజలకు ఎప్పటికప్పుడు నీటి సరఫరా చేయడము జరుగుతున్నదని పీర్జాధిగూడ నగరపాలక సంస్థ కమిషనర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఏదైనా కారణాల వలన తాగునీటి సరఫరాకు అంతరాయము కలిగినచో పీర్జాధిగూడ నగరపాలక సంస్థ ప్రజల కోసం ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోగలరని కోరారు. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబరు: 9154999303 అని తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE YADADRI-BHONGIR: AT BHONGIR
O.S.NO.54 OF 2012

BETWEEN:
Naini Ramchandra Reddy (Since died) and others .....*Appellants*
AND
Naini Malla Reddy and others .....*Respondents*

NOTICE

To,
5. Smt Kondala Vani, W/o. Srinivas Reddy, D/o: Late Laxmi Narsimha Reddy, R/o: Bairamalguda, LB Nagar, Hyderabad.

That the above case is posted 03-05-2024 for your appearance and in case, if you the above addressee herein fail to attend before the above said court in the above said case on 03-05-2024 at 10.30AM, the matter will be decided exparte.

//BY THE ORDER OF THE HON'BLE COURT//

G. SREENIVAS REDDY
ADVOCATE: BHONGIR
Cell: 98484 11034

IN THE COURT OF THE HON'BLE IV ADDL. JUNIOR CIVIL JUDGECUM IV METROPOLITAN MAGISTRATE : AT :LB NAGAR
OS NO.1049/2022

Between:
State Bank of India
SME Centre Secunderabad, Ist Floor, Administrative Office, Patny Centre, Secunderabad -03 Rep. by its Chief Manager ....Plaintiff
And
M/s Manisha Enterprises and another .....Defendants
To
1. M/s Manisha Enterprises, Rep. By its Prop. Manisha sriram, 4-5-34, Errakunta, Near SC/ST Community hall, Malkajigiri, Hyderabad-500076
2. Mrs.Manisha sriram S/o Mr. S.Sathyanarayana, 4-5-34, Errakunta,Near SC/ST Community hall Malkajigiri, Hyderabad-500076

Please take notice that the above named plaintiff instituted the above suit against both of you for recovery of Rs 12,41,172-00 Ps. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 18-04-2024at 10.30 AM. In default of your appearance the suit will be heard and decided in your absence.

//BY ORDER OF THE COURT//
D.K. Lakshmi Kumari,
Advocate
Flat no.304,
Manikanta Paradise Apart.
Dwarakanagar, Phase-II
Uppal, Hyderabad,
Pin Code- 500 039
Cell No. 99488 68080
Counsel for the Plaintiff

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGECUM VI METROPOLITAN MAGISTRATE ::: AT :LB NAGAR
OS.NO.253/2023

Between:
State Bank of India
SME Centre Secunderabad, Ist Floor, Administrative Office, Patny Centre, Secunderabad-03 Rep. by its Chief Manager ......Plaintiff
And
M/s. Sri Gurudatta Stationary and another .....Defendants
To
1. M/s. Sri Gurudatta Stationary Rep. By its Prop. Vakiti Malla Reddy, Shop No.2, H.No.12-1-572,Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500068
2. Mr. Vakiti Malla Reddy, Shop No.2, H.No. 12-1-572, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500068

Please take notice that the above named plaintiff instituted the above suit against both of you for recovery of Rs 3,66,011-00Ps. You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on 03-05-2024at 10.30 AM. In default of your appearance the suit will be heard and decided in your absence.

//BY ORDER OF THE COURT//
D.K. Lakshmi Kumari,
Advocate
Flat no.304,
Manikanta Paradise Apart.
Dwarakanagar, Phase-II
Uppal, Hyderabad,
Pin Code - 500 039
Cell No. 99488 68080

BEFORE THE HON'BLE TELANGANA STATE CONSUMER REDRESSAL DISPUTES COMMISSION AT: KHAIRATABAD
FA No.917/2022

Between:
1. Country Club Hospitality and Holidays Limited, Having its registered office at 6-3-1219/A, Begumpet, Near Lifestyle, Hyderabad 500 016,
Rep. by Chairman of the Board and Managing Director,
Sri Rajeev Reddy & Anr
...APPELLANTS/OPP. PARTIES
AND
Karthi Krishna Kanth Pathapati S/o Ram Mohan Rao Aged about: 38 years, R/o. 30-136/7/7/4, Sudhanagar Colony, Old Safilguda, Secunderabad
...RESPONDENT/COMPLAINANT

PUBLICATION

In obedience to the directions of the Hon'ble State Consumer Disputes Redressal Commission, Hyderabad in FA No. 917/2022 dated 03-04-2024 directed the Appellants to get the Notice published in the local edition of Nava Telangana Newspaper, and accordingly the publication is being made. The matter now stands posted to 15-5-2024, for Respondent appearance either in person or through a counsel. If you fail to appear, the Hon'ble commission may pass appropriate orders by setting you as exparte.

BY ORDER OF HON'BLE TELANGANA STATE CONSUMER COMMISSION
Counsel for Appellant
A.Naveen Kumar
Advocate
15-93 Kodandaramnagar,
Dilsukhnagar, Hyderabad

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE(SR.DVN.), AT: MAGADI, RAMANAGARA DIST., KARNATAKA.
E.C.A.NO.1/2022

BETWEEN:
ABUBAKKAR S/O.HANNAN & 2 OTHERS ALL RESIDING AT BAHARABAD VILLAGE, GOALPARA POST, KALIGRAM, KALGAON CHANCHAL, MALDA DISTRICT, WEST BENGAL – 732126.
...PETITIONERS
VS.
M/S.ICOMM TELE LIMITED ICOMM HOUSE, PLOT NO.31, PHASE-1,KAMALAPURI, SRINAGAR COLONY, KHAIRATABAD, HYDERABAD–500073. TELANGANA.
...RESPONDENT NO.3

The above case is filed by the Petitioners against M/s. Icomm Tele Limited, Hyderabad(Respondent No.3) and others, claiming compensation due to accident of Tractor bearing No.KA-13-T-983. The said case is posted **on 20-04-2024** for your appearance in person or through your advocate, at 11.00 a.m. before the hon'ble court. Failing which the case will be decided in your absence.

(BY ORDER OF THE PRL.CIVIL JUDGE (SR.DIVN.) AT MAGADI)
Sd/
R.SHIVA KUMAR
ADVOCATE FOR THE PETITIONERS
1 ST FLOOR, VENKATESH BUILDING, OPP. AMBEDKAR BHAVANA, COURT ROAD RAMANAGARA – 562159.
MOBILE: 9731422822.

IN THE COURT OF THE HON'BLES SENIOR CIVIL JUDGE CHEVELLA, RANGA REDDY DISTRICT, AT: CHEVELLA
I.A.NO.286 OF 2022
IN
O.S.NO.403 OF 2022

BETWEEN:-
SMT.E.DEVAMMA & OTHERS
...PETITIONERS/PLAINTIFFS
AND
GADDE LINGAM & OTHERS
...RESPONDENTS/DEFENDANTS
To
1.GADDE CHANDRAKALA W/O. LATE GADDE SHANKER Aged about: 46 years, Occ: Household, R/o.H.No.13-6-746/1/B/1, Karwan, Asif Nagar, Hyderabad.
RESPONDENT NO.2
2.GADDE PRASANNA LAKSHMI D/O, LATE GADDE SHANKER Aged about: 26 years, Occ: House hold, R/o.H.No.13-6-746/1/B/1, Karwan, Asif Nagar, Hyderabad.
RESPONDENT NO.3
3.DEVARAPALLY VENKATESHWARLU S/o.D.KOTAIAH Aged about: 86 years, Occ:Professor, R/o.Plot No.856, Road No.44,. Jubliee Hills, Hyderabad-500 033.
RESPONDENT NO.4
4.KALPA SUTHRA ENTERPRISES, having its office At 5-38/3/A, Maruthinagra, Jain Mandir Road, Hyderabad, Represented by Smt. Heera A.SHAH W/o.Anil Kumar, Aged about: 61 years, R/o.First Floor, H.No.1-6-16/1-A. Chaitanya puri. Hyderabad.
RESPONDENT NO.5

NOTICE

Please take notice that the petitioner/plaintiff has filed suit for Partition and Separate Possession against the respondents/defendants and the above I.A.is posted **on 19/04/2024** for your appearance, So you are hereby informed to appear before the said Hon'ble Court **on 19/04/2024 at 10.30 AM,** failing which the above matter will be decided in accordance with law.

(By order of the court)
Sd/-
B.Srisailam,
Advocate
at Hyderabad Main Road, Canara Bank Building, First Floor, Chevella, Ranga Reddy Dist.
Cell No. 9908782261

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, CHEVELLA RANGA REDDY DISTRICT AT: CHEVELLA
O.S.NO.403 OF 2022

BETWEEN:-
SMT.E.DEVAMMA & OTHERS
...PLAINTIFFS
AND
GADDE LINGAM & OTHERS
...DEFENDANTS
To
1.GADDE CHANDRAKALA W/O. LATE GADDE SHANKER Aged about: 46 years, Occ: Household, R/o.H.No.13-6-746/1/B/1, Karwan, Asif Nagar, Hyderabad.
DEFENDANT NO.2
2.GADDE PRASANNA LAKSHMI D/O.LATE GADDE SHANKER Aged about: 26 years, Occ: House hold, R/o.H.No.13-6-746/1/B/1, Karwan, Asif Nagar, Hyderabad.
DEFENDANT NO.3
3.DEVARAPALLY VENKATESHWARLUS/O.D.KOTAIAH Aged about: 86 years, Occ: Professor, R/o.Plot No.856, Road No.44,. Jubliee Hills, Hyderabad-500 033.
DEFENDANT NO.4
4.KALPA SUTHRA ENTERPRISES, having its office At 5-38/3/A, Maruthinagra, Jain Mandir Road, Hyderabad, Represented by Smt. Heera A.SHAH W/o.Anil Kumar, Aged about: 61 years, R/o. First Floor, H.No.1-6-16/1-A, Chaitanya puri. Hyderabad.
DEFENDANT NO.5

NOTICE

Please take notice that the plaintiff has filed suit for Partition and Separate Possession against the defendants and the above suit is posted **on 19/04/2024** for your appearance. So you are hereby informed to appear before the said Hon'ble Court **on 19/04/2024 at 10.30 AM,** failing which the above matter will be decided in accordance with law.

(By order of the court)
Sd/-
B.Srisailam,
Advocate
at Hyderabad Main Road, Canara Bank Building, First Floor, Chevella, Ranga Reddy Dist.
Cell No. 9908782261

IN THE COURT OF III JUNIOR CIVIVL JUDGE RANGA REDDY DISTRICT AT: L.B. NAGAR
O.S.No.221 of 2020

Between:
N Ramachander s/o N.Anhtaia
H No. 10-5-779/14/2, Venkat Nagar North Lalaguda, Tukaramgate Secunderabad – 500 026 PH : 8179683468
...Pllaintifff
And
1.Smt.Golusula Lakshmi w/o late Kistaiah Plot no.294B, BN Reddy Colony Vnasthalipuram. Hyderabad - 500 070
2.Khaleelullah Khan Sherwani s/o M.LSherwani H NO.4445/258-4/1, Balaji Nagar Kadapa-51116003 AP

NOTICE

You are hereby informed that the plaintiff above named filed a suit no. OS no 221 of 2020 before the Hon'ble III Junior Civil Judge, Ranga Reddy District, LB Nagar for cancellation of document no.3807 **dt. 04-07-2009** Agreement of Sale cum General Power of Attorney, declare the plaintiff as owner and possessor of plot no.14, to the extent of 142 sq yds, Nadurgul village, Saroornagar Maandal, Ranga Reddy district and to declare document no.4940 2011 and 16139 dt. 01-07-2016 as null and void. The case stands posted to 10-04-2024 for your appearance either in person or through Advocate. Therefore take notice and appear before the said court **at 10.30 am on 10-04-024** without fail. Should fail to appear before the court as stated, the matte will be hear exparte in your absence.

(ISSUED BY THE ORDERS OF THE HON'BLE COURT)
V.S.SOMAYAJULU
Advocate
C-102,Ashvita Mahindraa
KPHB Phase 9, Kukapally
HYDERABAD – 500 085
Ph: 9849042306,



బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సీఐటీయూ మహిళా సంఘం ఆధ్వర్యంలో మెహదీపట్నంలో ఆయన చిత్రపటానికి నివాళ్లర్పించారు. సీఐటీయూ నాయకులు మల్లేష్ పాల్గొన్నారు.
నవతెలంగాణ మెహిదీపట్నం

సూత్ర వస్త్ర ప్రదర్శన ప్రారంభించిన నటి రిషి సింగ్



నవతెలంగాణ-బంజారాహిల్స్

అందమైన వస్త్రాలంకరణ ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారని ప్రముఖ నాటి రిషిసింగ్ అన్నారు. శుక్రవారం సూత్ర వస్త్ర ప్రదర్శనను ఆమె ప్రారంభించి ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుత జీవనశైలిలో ప్రతి ఒక్కరూ అందంగా ఉండాలని అందమైన దుస్తులు ధరించాలని దృఢ సంకల్పంతో ఉన్నారని సూత్ర సమర స్పెషల్ ఉగాది పండగ పెళ్లిళ్ల సీజన్కు అనుగు ణమైన చేనేత వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. దేశం నలుమూలల నుండి ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి మూడు రోజుల ప్రదర్శన హైటెక్ సిటీలోని హెచ్ఐసిసి లో అందుబాటులో ఉంచిందని నిర్వాహకులు సూత్ర తెలిపారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : శనివారం సాయంత్రం : 6.36 గం.
సహర్ : ఆదివారం ఉదయం : 4.43 గం.

మోడీ రాజకీయ అణిచివేతలకు ప్రతిఘటన తప్పదు

- అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌ను నిరసిస్తూ ఏప్రిల్ 7న సామూహిక నిరాహారదీక్ష
- ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రజాస్వామ్యంలో నియంతత్వ మోడీ భయానక రాజకీయ అణిచివే తలకు పాల్పడుతున్నారని, బీజేపీ రాజకీయ హింసపై దేశంలో తీవ్ర ప్రజా ప్రతిఘటన తప్పదని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ హెచ్చరించారు.ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష నేతలను నిర్బంధించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు.శుక్రవారం హిమాయత్ నగర్, లిబర్టీలోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌ను నిరసిస్తూ ఏప్రిల్ 7న నిర్వహించే ఆప్ సామూహిక నిరాహారదీక్ష గోడ పత్రికను ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, మహిళా విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హేమ జిల్లోజు, నర్సింగ్ యమున గౌడ్, దివ్యంగ విభాగం కన్వీనర్ దర్శనం రమేష్, టి.రాకేష్ సింగ్, కొడంగల్ శ్రీనివాస్, శివాజీ, మౌనికలతో కలిసి దిడ్డి సుధాకర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్ష పార్టీల నేతలపై రాజకీయ చిత్రహింసలకు పాల్పడుతున్నడని ఆరోపించారు. అరవింద్ కేజ్రీవాల్ పై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం వినాశకరమైన నిరంకుశ విధానాలు అవలంబిస్తూ ప్రతిపక్ష నేతలపై పాల్పడుతున్న హేయమైన చర్యలకు తక్షణం ముగింపు పలకాలని, లేకుంటే దేశవ్యాప్తంగా భారీ ప్రజా ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.వాక్ స్వాతంత్ర్యం, అణిచివేత, చట్టవిరుద్ధమైన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ ను నిరసిస్తూ హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ఏప్రిల్ 7న ఆమ్ ఆద్మీ పార్టీ, తెలంగాణ సామూహిక నిరాహార దీక్ష నిర్వహిస్తుందని, ఆప్ నేతలు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు ఈ సామూహిక నిరాహార దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఎంపీ ఎన్నికలు పెద్ద సమస్య కాదు.. గెలిచి తీరుతాం

- బీఆర్ఎస్ సికింద్రాబాద్ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ - ముషీరాబాద్

'14 ఏండ్లు కష్టపడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం.. ఈ ఎంపీ ఎన్నికలు పెద్ద సమస్య కాదు. గెలిచి తీరుతాం' అని బీఆర్ఎస్ సికింద్రాబాద్ అభ్యర్థి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే టి.పద్మారావుగౌడ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా టి.పద్మారావు గౌడ్‌కు మద్దతుగా ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆధ్వర్యంలో ఫంక్షన్ హాల్‌లో అన్ని డివిజన్‌లకు సంబంధించి బీఆర్ఎస్ సీనియర్ నాయకుల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ హైదరాబాద్ ను అనేక రంగాలలో అభివద్ధి చేసుకున్నామని.. ముఖ్యంగా ఇందిరా పార్కు నుంచి వి.ఎస్.టి వరకు స్టీల్ బ్రిడ్జ్ ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. బస్తీ ప్రజల ఆరోగ్యాన్ని దష్టిలో ఉంచుకొని బస్తీ దవాఖానలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.హైదరాబాద్ లో గత ప్రభుత్వ హయాంలో మంచినీళ్లు, విద్యుత్తు నిరంతరంగా ఉండేవని..కానీ ఇప్పుడు తాగు నీటి సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. ఒక్కసారి తనను ఆశీర్వదించాలని.. అందరికి అందుబాటులో ఉంటూ మన సమస్యలను పార్లమెంట్‌లో వినిపిస్తా అన్నారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ.హైదరాబాద్ ప్రజలు మళ్ళీ బి.ఆర్.ఎస్ పార్టీకే పట్టం కట్టారంటే కేటీఆర్ హైదరాబాద్‌ను ఎంత అభివద్ధి చేశారో అర్థం చేసుకోవాలన్నారు. ప్రజలు ఎల్లప్పుడూ బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉంటారని తెలిపారు. ప్రతీ కార్యకర్త ఇంటింటికి తిరిగి పద్మారావు గౌడ్ ని గెలిపించే దిశగా ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ అందరూ ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మన నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున మెజారిటీ వచ్చేలా ప్రతీ కార్యకర్త ముందుకు రావాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సునీత ప్రకాష్ , మాజీ కార్పొరేటర్లు ముఠా పద్మ , శ్రీనివాస్ రెడ్డి ,యువజన విభాగం రాష్ట్ర నాయకులు ముఠా జైసింహ , డివిజన్ ల అధ్యక్షులు వై శ్రీనివాస్, కొండ శ్రీధర్ రెడ్డి, వల్లాల శ్యామ్ యాదవ్, రాకేష్ కుమార్, బల్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకుల అరుణ్, సురేందర్, తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా చేపూరి రాజు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ (ఏఎన్‌సీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా చేపూరి రాజు నియమితులయ్యారు. శుక్రవారం హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాల యంలో చేపూరి రాజుకు అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు, న్యాయవాది హెచ్.ఫాహ్మీ నియమక పత్రం అందజేశారు. చేపూరి రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ తెలంగాణ రాష్ట్ర బాధ్యతలు అప్పజెప్పినందుకు పార్టీ జాతీయ అధ్యక్షులు హెచ్.ఫాహ్మీ, ప్రధాన కార్యదర్శి కదిర్ అలీఖాన్‌లకు కతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో పార్టీ విస్తరణకు శక్తి వంచన లేకుండా కషి చేస్తానని హామీ ఇచ్చారు.త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా 17 ఎంపీ స్థానాల్లో తమ పార్టీ పోటీ చేస్తుందని చెప్పారు.

భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా శివ చంద్ర గిరి



నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

పాతబస్తీ గౌలిపుర కు చెందిన ఏ. శివ చంద్ర గిరిని భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్స రాలుగా అధికారపక్షంతో ప్రజల సమస్యలపై తాము చేస్తున్న పోరాటాన్ని పార్టీ గుర్తించి తనపై నమ్మకంతో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మహేందర్‌లు తనకు ఈ పదవి నిచ్చార న్నారు. ఇకముందు కూడా ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు ప్రజల తరపున పోరాటం చేస్తామన్నారు. అలాగే బీజేపీ గెలుపు కోసం కష్టపడతామన్నారు.పార్టీ అధ్యక్షులకు కార్యవర్గసభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ 117వ జయంతి సందర్భంగా మాజీ కార్పొరేటర్ పరమేశ్వరి సింగ్, ఆర్ ఏ.వినోద్ కుమార్, ఆంథోనీ రాజ్‌లు ఆయన చిత్రప టానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.
నవతెలంగాణ -సుల్తాన్‌బజార్

కామ్రేడ్ కిరణ్ ఆశయాలను కొనసాగిస్తాం

- ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడారు
- కామ్రేడ్ వీ.కిరణ్ సంస్మరణ సభలో వక్తలు



నవతెలంగాణ - ముషీరాబాద్

ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కామ్రేడ్ వి. కిరణ్ పోరాటం చేశారని, ఆయన ఆశయాలు కొనసాగిస్తామని పలువురు వక్తలు తెలిపారు. ఐఎఫ్‌టీయూ హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వి. ప్రవీణ్ అధ్యక్షతన ఐఎఫ్‌టీయు రాష్ట్ర కమిటీ సభ్యులు, తెలంగాణా ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ (బి-2540) రాష్ట్ర అధ్యక్షులు, నగర ప్రధాన కార్యదర్శి, సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ నగర నాయకుడు వి. కిరణ్ సంస్మరణ సభ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సభకు సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కార్యదర్శి పొట్టు రంగారావు, మాస్ లైన్ సెక్రెటేరియట్ సభ్యులు కే రమా,ఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సూర్యం,మాస్ లైన్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి, ఎం హన్మేశ్, ఐఎఫ్‌టీయూ హైదరాబాద్ అండ్ రంగారెడ్డి జిల్లాల అధ్యక్షులు ఎస్ ఎల్ పద్మ, లింగం గౌడ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా పోటు రంగారావు మాట్లాడుతూ కిరణ్ జీవితం ఆదర్శప్రాయమైనదని, ధన్యమైనదని అన్నారు. వలస కార్మికుడిగా నగరానికి వచ్చి, స్వతంత్రంగా జీవించే ఆటో రంగాన్ని ఎంచుకొని తన జీవితం గురించి మాత్రమే ఆలోచించకుండా, యావత్ ఆటో అండ్ మోటార్ కార్మికుల గురించి ఆలోచించడం గొప్ప విషయమన్నారు. వారికి సంఘాన్ని (ఇతరులతో కలిసి) ఏర్పాటు చేసి, నగరంలో ప్రఖ్యాతి సంఘంగా ప్రాచుర్యంలోకి తెచ్చి, వేలాది మందిని సభ్యులుగా చేయడం గొప్ప విషయమని కొనియాడారు. తమ సంస్థ సంఘ కార్మికుల గురించే కాక, సమాజంలో ఉన్న యావత్ ప్రజల గురించి కిరణ్ ఆలోచించాడన్నారు. అసమాన సమాజం, ప్రజలు జీవించలేని స్థితి ఎందుకుందని ప్రశ్నించారు. సమాజం బాగు పడాలంటే మార్క్సిజం జెండా కింద పనిచేయాలని సంకల్పించారని... సీపీఐ (ఎం.ఎల్.) మాస్ లైన్ జిల్లా నాయకుడిగా ఎదిగాడన్నారు. కేసీఆర్, మోడి ప్రభు త్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. ప్రజాస్వామిక హక్కులపై, నూతన ప్రజాస్వామ్య విప్లవానికై పరితపించాడన్నారు.మాస్ లైన్ సెక్రెటేరియట్ సభ్యులు కె. రమ మాట్లాడుతూ నిత్యం తన పని తాను చేసుకుంటూ, అహర్నిశలు కార్మికుల కోసం ఆలోచించడం అభినందనీ యమన్నారు. ఆ కోవలో కిరణ్ ఉన్నాడన్నారు. శ్రమ చేస్తూ శ్రమజీవుల గురించి ఆలోచిస్తూ, సంఘాన్ని నడుపుతూ, సంఘం నుండి ఒక్క రూపాయి తీసుకోకుండా పనిచేసిన కిరణ్ ఆదర్శనీయమన్నారు.ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సూర్యం మాట్లాడుతూ. నగరంలో ప్రారంభించిన ఆటో యూనియన్‌ను రాష్ట్ర వ్యాపిత సంఘంగా విస్తరింపచేయడంలో వి. కిరణ్‌ది ప్రధాన పాత్ర ఉందన్నారు. ధైర్యంగా, మొండిగా, పోరాటాలు చేసేవా డన్నారు.చిన్నవయస్సులోక్యాన్సర్‌వ్యాధితో మరణించడం బాధాకరమన్నారు. ఎం. హన్మేశ్, ఎస్.ఎల్. పద్మలు మాట్లాడుతూ. కామ్రేడ్ కిరణ్ ఆటో కార్మిక సమస్యలైన మీటర్ రేట్ల కోసం, చలాన్లకు వ్యతిరేకంగా, పోలీసు జులుంకు వ్యతిరేకంగా, మోడీ తెచ్చిన మోటారు వాహనాల చట్టానికి వ్యతిరేకంగా సంస్థ నాయకత్వంలో పోరాడారన్నారు. జేఏసీని ఏర్పాటు చేసి పోరాటం చేయడంలో కిరణ్‌ది కీలక పాత్ర అన్నారు. తెలంగాణా ఉద్యమంలో అలుపెరగకుండా పోరాడారన్నారు. ఐఎఫ్‌టీయూ జేఏసీ నాయకులు వెంకటేష్, శ్రీకాంత్,నల్లన్న, నారాయణ,లక్ష్మి, శ్రీనివాస్, షహనాజ్, అమరుడు వి. కిరణ్ సహచరి గంగక్క, పిల్లలు నరేష్, మహేశ్వరి, అల్లుడు నవీన్, లక్ష్మి కిరణ్ తమ్ముళ్ళు స్వామి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ ఇండియా(ఆర్టీఐ) సంస్థ నేతృత్వంలో పురస్కారాలు

- ప్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డ్స్-2024కు దరఖాస్తుల ఆహ్వానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

రౌండ్ టేబుల్ ఇండియా(ఆర్టీఐ) సంస్థ నేతృత్వంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ప్రైడ్ ఆఫ్ తెలంగాణ -సెలబ్రేటింగ్ ఎక్సలెన్స్ ఇన్ తెలంగాణ పేరుతో అవార్డ్సును అందిస్తోంది. ఈ సారీప్రైడ్ఆఫ్ తెలంగాణ అవార్డ్స్- 2024 కోసం దరఖాస్తులను ఆహానించారు. ఈ మేరకు శంషాబాద్‌లోని కవ్వగూడలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో జీఎస్ఐటీఎస్ చైర్మెన్ విద్యారెడ్డి, అమూల్యా , కలశ జువలరీస్ డీ.అభిషేక్, ఆర్టీఐ చెర్మెన్ తదితరులు వివరా లను వెల్లడించారు. వివిధ రంగాల వారిని ప్రొత్సాహించేం దుకు గత ఐదేండ్లుగా 'ప్రైడ్ ఆఫ్ తెలంగాణ' పురస్కారాలను అందిస్తున్నామని తెలిపారు. ము ఖ్యంగా సమాజం ప్రగతి, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కార్యక్ర మాన్ని నిర్వ హిస్తున్నామన్నారు. గతేడాది ఈ అవార్డ్స్ ద్వారా వచ్చిన ఆదాయంతో కవ్వగూడలోని మండల పరిషత్ ప్రాథమికో న్నత పాఠ శాలలోని ఒక భవనాన్ని ప్రారంభిం చామని తెలి పారు. ఈ సంవ త్సరం ఆర్ట్స్ అండ్ కల్చర్, విద్య, వినోదం, ఫుడ్ అండ్ బేవరేజ్, వైద్యం, ప్రభుత్వేతర సంస్థలు (ఎన్ జీఓ), రిటైల్, స్టార్ ఉమెన్, స్టార్ కిడ్స్, మౌలిక సదుపా యాలు(ఇన్ఫ్రాస్ట్రక్చర్), క్రీడలుతోపాటు తదితర 12 విభా గాలల్లో పురస్కారాలను అందజేస్తామని తెలిపారు. ప్రతి రంగం నుంచి ఇద్దరిని పురస్కారాలతో గౌరవిస్తామన్నారు. గతేడాది 1500 నామినేషన్లు వచ్చి యని, 75వేల పబ్లిక్ ఓట్లు వచ్చాయన్నారు. గతేడాది విశేష స్పందన వచ్చిందన్నారు. నామినేషన్లను 'డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ. ప్రైడ్‌తెలంగాణ. కామ్'ఆన్‌లైన్‌లో లేదా ఈ మేయిల్ ద్వారా తెలంగాణ వాసులు సమర్పించాలని కోరారు. 2024కుగాను ఈ నెల 7 నుంచి 21 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని వివరిం చారు. ఎంపికైన వారికి మే 26న అవార్డులను అందిస్తామన్నారు. ఈ సారీ అవార్డుల ప్రదానోత్సవానికి ఆర్టీసీ ఎండీ వీ.సీ సజ్జనార్, డైరెక్టర్ రత్నదీప్, సందీప్ అగర్వాల్, నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వైస్ చైర్మెన్ శ్రీవిద్యా రెడ్డి గుణంపల్లి, మాజీ క్రికెట్ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్, కిమ్స్-ఉషాలక్ష్మి ఆస్పత్రి వ్యవస్థాపకులు డా.పి.రఘురామ్, దర్శకులు అనిష్ కురువిల్లా తదితరులు పాల్గొంటారని తెలిపారు.

టీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఇట్టా ఉదయశ్రీరెడ్డి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రముఖ విద్యావేత్త ఇట్టా ఉదయశ్రీ రెడ్డిని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ (టీసీసీ) రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టా ఉదయశ్రీ రెడ్డి ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా కళాశాలలో కామర్స్ లెక్చరర్‌గా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీ సర్‌గా విధులు నిర్వహిస్తు న్నా రని, గత 20 ఏండ్లుగా పర్యా వరణ పరిరక్షణ, శాంతి, మత సామరస్యం, క్యాన్సర్, క్షయ, గుండె, చక్కెర వ్యాధి, హైపర్ టెన్షన్ వంటి వ్యాధుల నివా రణకు, జాతీయ సమై క్యత, విద్యార్థిని, మహిళా సంక్షేమ అభివద్ధి కోసం ఆమె నిరంతరం కషి చేస్తున్నారని ఆయన చెప్పారు.గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు, వివిధ సంస్థల ద్వారా ఎన్నో అవార్డులు, హైకోర్టు న్యాయ మూర్తుల ద్వారా ఎన్నో ప్రశంసలు అందుకున్నారన్నారు.గత 10 ఏండ్లుగా తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ ద్వారా చేపట్టే కార్యక్రమాల్లో ప్రజా సంక్షేమాభివద్ధికి నిరంతరం కషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

గౌరవ డాక్టరేట్ అందుకున్న దానవత్ బాలాజీ నాయక్



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ప్రముఖ కళాకారుడు దానవత్ బాలాజీ నాయక్ కళా రంగంలో కెనడాలో చేస్తున్న సేవలను గుర్తించి లండన్‌కు చెందిన యూనివర్సల్ టెక్నాలజికల్ ఓపెన్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను అందజేసింది. ఈ మేరకు యూనివర్సిటీ అధ్యక్షుడు డాక్టర్ ఎం. విజయ భాస్కర్, ఉపాధ్యక్షుడు డాక్టర్ డిఆర్ నటరాజ్, సెక్రటరీ బింగి నరేందర్ గౌడ్ సమక్షంలో డాక్టరేట్ అందుకు న్నట్టు బాలాజీ నాయక్ తెలిపారు. దానవత్ బాలాజీ నాయక్ ఇబ్రహీంపట్నంలోని విశ్వేశ్వరయ్య కళాశాలలో బీటెక్ విద్యను పూర్తి చేసి కెనడాలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. గత 10 సంవత్సరాల నుండి కెనడాలో నివసిస్తున్నారు. దాదాపు 17వేల మంది క్రియాశీల విద్యార్థులతో కెనడాలోని అంతర్జాతీయ విద్యార్థులకు సహాయం చేయడానికి ఫేస్ బుక్ పేజీని నడుపుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. గత 20 సంవత్సరాల నుండి నత్య రంగంలో రాణిస్తూ.. వివిధ దేశాలలో ప్రదర్శనలు ప్రదర్శించి తెలుగు సాంస్కతి సాంప్రదాయాలను చాటి చెప్పినట్టు వివరించారు. భారతదేశంతో పాటు విదేశాలలో వందలాది మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. తాను నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని కొత్త పేట తండాలో జన్మించానని.. విద్యాభ్యాసం అంతా హైదరాబాద్‌లోనే కొనసాగిందన్నారు. తన కెరీర్‌ను ప్రోత్సహించిన తల్లిదండ్రులు, గురువులు స్నేహితులకు ఈ సందర్భంగా ఆయన కతజ్ఞతలు తెలిపారు.

ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ల ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి డివిజన్ - 6 పరిధిలో ఉన్న పలు ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్లను ఎండీ సుదర్శన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎల్లారెడ్డి గూడ, ఎర్రగడ్డ, ఫతే నగర్, ఎస్. ఆర్. నగర్1, 2, బోరబండ ఫిల్లింగ్ స్టేషన్లను ఎండీ శుక్రవారం తనిఖీ చేసి పరిశీలించారు. ఎండీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ట్యాంకర్ బుకిం గ్స్, డెలివరీ రికార్డ్స్ పక్కాగా నమో దు చేయాలన్నారు. బుకింగ్ లాగ్ బుక్స్‌ను పరిశీలిం చారు. ట్యాంకర్ డెలివరీల్లో ఆలస్యం చేయరాదన్నారు. బుకింగ్స్ అయిన తర్వాత సాధ్య మైనంత త్వరగా డెలివరీ చేయాలని సూచించారు. పెండెన్సీ లేకుండా ఉండేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. వాణిజ్య వినియోగదారులకు రాత్రి సమయాల్లో ఎక్కువ ట్యాంకర్ డెలివరీలు చేస్తే... పెండెన్సీ లేకుండా చూడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం హరిశంకర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ మహోన్నతమైన వ్యక్తి

కార్పొరేటర్ పావని వినయ్ కుమార్



నవతెలంగాణ - ముషీరాబాద్

బాబు జగ్జీవన్ రావ్ మహోన్నతమైన వ్యక్తిని గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అన్నారు. గాంధీనగర్ డివిజన్ లోని కార్పొరేటర్ కార్యాలయంలో దళిత మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ఆయన చిత్ర పటానికి కార్పొరేటర్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. శ్రీకాంత్,సత్తి రెడ్డీ, ఉమేష్, దళితమొర్చ డివిజన్ అధ్యక్షుడు సత్యేందర్, నర్సింహ,ఆనంద్‌రావు, చిర్రా యాదగిరి, లక్ష్మణ్ యాదవ్,కుమార్ పాల్గొన్నారు.

ఎస్సీ షెడ్యూల్ శాఖ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఎస్సీ షెడ్యూల్ శాఖ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమర యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శుక్రవారం హైదరాబాద్ బషీర్ బాగ్‌లోని ఎల్బీ స్టేడియం ఎదురుగా ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహం ఎదుట ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, షెడ్యూల్ కులాల అభివద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్ శ్రీధర్, కాంగ్రెస్ నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి, పీసీసీ మాజీ అధ్యక్షులు వి.హనుమంతరావు, ఎమ్మెల్యే మందుల శ్యామేల్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.మాజీ మంత్రులు సి.కష్ణ యాదవ్, చంద్రశేఖర్, సిరిసిల్ల రాజయ్య, బీఆర్ఎస్ హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్, ఐఏఎస్ అధికారులు శ్రీధర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కష్ణమాదిగ, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ ప్రీతం, మిక్కి సంస్థ రాష్ట్ర అధ్యక్షులు విప్లవ గాంధీ, బాబు జగ్జీవన్ రామ్ నేషనల్ ఫౌండేషన్ రాష్ట్ర సభ్యులు డాక్టర్ టిఎన్.వంశతిలక్, కాంగ్రెస్ నేతలు ఇందిరా, దిడ్డి రాంబాబు, శ్రీకాంత్ గౌడ్, ఆర్.లక్ష్మణ్ యాదవ్, గొల్లపల్లి దయానందరావు, బీజేపీ నాయకులు చింతల రామచంద్రారెడ్డి, డా.ఎస్.గౌతమ్ రావు తదితరులు జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పించారు.



బాబు జగ్జీవన్ రామ్‌కు కలెక్టర్ ఘన నివాళి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్‌కు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం బాబుజగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్‌ల ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

బాబు జగ్జీవన్‌రావ్ 117వ జయంతి వేడుకలు కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రిలో ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేం ద్రనాథ్ బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి బాబు జగ్జీవన్ రావ్ చేసిన సేవలను కొనియా డారు. అర్ఎంఓ డాక్టర్ సాధన,డాక్టర్ మల్లికార్జున్, ఫార్మసీ సూపర్వైజర్ పాండు, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




బాబుజగ్జీవన్‌రావు జయంతి వేడుకల్లో మాజీ రాజ్యసభ సభ్యులు విహెచ్ హనుమంతరావు, మాజీ కార్పొ రేటర్లు గరిగంటి రమేష్, పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, పీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, తోలుపు నూరి కష్ణ గౌడ్, గడ్డంశ్రీధర్‌గౌడ్, చెంగలిసుధాకర్,తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-అంబర్‌పేట

నమ్మకం చాలా ముఖ్యం

ఐద్వా అదాలత్
సెల్: 9490098024

అనుమానం ఏ బంధంలోనైనా చిచ్చు రేపుతుంది. భార్యా భర్తల మధ్య అనుబంధం పదికాలాల పాటు పదిలంగా ఉండాలంటే నమ్మకం చాలా ముఖ్యం. ఒక్కసారి అనుమానం మొదలైందంటే పచ్చని కాపురంలో చిచ్చుపెడుతుంది. నమ్మకం లేని చోట అనుమానం బలంగా ఉంటుంది. కాబట్టి భార్యా,భర్తల బంధానికి పునాది నమ్మకం. ఆ పునాది ఎంత పటిష్టంగా ఉంటే ఆ భార్యాభర్తల బంధం అంత బలంగా ఉంటుంది. అనుమానం అనే చిన్న బీజం జీవితాలను నాశనం చేస్తుంది. అంతటి ప్రమాదమైన అనుమానాన్ని మొదట్లోనే తుంచి వేయాలి. లేదంటే మహావృక్షమై కుటుంబాలనే కబళించేస్తుంది. అలాంటి ఓ సమస్యే ఈ వారం ఐద్వా అదాలత్‌లో...



దీప్తికి సుమారు 40 ఏండ్లు ఉంటాయి. ఆమె భర్త అనీల్ ఒక మీడియా సంస్థలో ఉద్యోగి. అతనికి 45 ఏండ్లు ఉంటాయి. వారికి ముగ్గురు అబ్బాయిలు. పెద్దబ్బాయి 10, రెండో అబ్బాయి 8, చిన్న బాబు 6వ తరగతి చదువుతున్నారు. దీప్తి ఒక ప్రయివేటు కాలేజీలో ఉద్యోగం చేస్తుంది. కానీ ఆమె ఏటీఎం కార్డు అనిల్ దగ్గరే ఉంటుంది. బస్ చార్జీలకు అవసరం వరకే దీప్తి చేతికి ఇస్తాడు. అది కూడా ఆమె లెక్కలు చెప్పాలి. తాను సంపాదిస్తున్నా ఇష్టం వచ్చిన చీర కొనుక్కునే హక్కు కూడా ఆమెకు లేదు. ఎప్పుడైనా పండగలు, పుట్టినరోజు, పెండ్లి రోజుకి ఆమె డబ్బుతోనే చీర కొనిచ్చి తిడతాడు. ఆ తిట్లు భరించలేక ఆ చీర లేకపోయినా బాగుంటుంది అనిపించేది దీప్తికి.

దీప్తికి కనీసం ఫోన్ కూడా లేదు. 'నీకెందుకు ఫోన్. ఇంట్లో ఉంది కదా! కాలేజీలో ఎటూ ఫోన్ అవసరం ఉండదు' అంటాడు. కనీసం వాళ్ళ అమ్మ వాళ్ళతో మాట్లాడాలన్నా దీప్తికి చాలా ఇబ్బందిగా ఉండేది. ఇంట్లో ఉండే ఫోన్లో పిల్లలు క్లాసులు వింటారు. ఆమె తీసుకున్న రెండు నిమిషాలకే తిరిగి ఇవ్వమంటూ గోల చేస్తారు. దీప్తి అనిల్‌కు రెండో భార్య. మొదటి భార్య వదిలేసి వెళ్ళిపోతే తర్వాత ఈమెను పెండ్లి చేసుకున్నాడు. దీప్తిని అతను ఒక యంత్రంలా భావిస్తాడు. ఆమెను తన కుటుంబ సభ్యులతో కలవనియ్యడు, మాట్లాడనియ్యడు. కనీసం ఆమెకు ఆరోగ్యం బాగోలేక పోయినా పట్టించుకోడు. ఒకసారి దీప్తి ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటుంటే ఒంటరిగా వదిలేసి అనిల్ ఫంక్షన్‌కి వెళ్ళిపోయాడు. ఆమె ఫోన్ చేసినా స్పందించలేదు. ఇంటికి ఫోన్ చేస్తే వాళ్ళ చిన్న బాబు వచ్చి ఇంటికి తీసుకు వెళ్ళాడు.

పిల్లలందరూ అనిల్‌కే సపోర్ట్ చేస్తారు. తల్లిని అస్సలు గౌరవించరు. పెద్ద బాబు అయితే అనిల్‌తో కలిసి దీప్తిని కొడతాడు. అది కూడా ఆమె ఎవరికీ చెప్పుకోలేని చోట. పెద్ద బాబు ఆర్యకు 15 ఏండ్లు ఉంటాయి. అప్పుడే అతను స్నేహితులతో కలిసి మందు తాగడం, సిగరేట్లు తాగడం లాంటివి చేస్తుంటాడు. 'ఈ వయసులో ఎంటి ఈ పనులు' అని అడిగితే తల్లిని తిడతాడు, కొడతాడు.

> పిల్లలందరూ అనిల్‌కే సపోర్ట్ చేస్తారు. తల్లిని అస్సలు గౌరవించరు. పెద్ద బాబు అయితే అనిల్‌తో కలిసి దీప్తిని కొడతాడు. అది కూడా ఆమె ఎవరికీ చెప్పుకోలేని చోట. పెద్ద బాబు ఆర్యకు 15 ఏండ్లు ఉంటాయి. అప్పుడే అతను స్నేహితులతో కలిసి మందు తాగడం, సిగరేట్లు తాగడం లాంటివి చేస్తుంటాడు.



అనిల్ దగ్గరుండి మరీ కొడుకుని ప్రోత్సహిస్తాడు. ఒకసారి నెక్లెస్ రోడ్‌లో ఆర్యను పోలీసులు అరెస్టు చేశారు. అనిల్‌కు ఫోన్ చేస్తే అతను వెళ్ళాడు. 'మీ బాబు వయసెంత? అతనికి అప్పుడే బండి ఇచ్చి పంపించారు. పైగా బాగా తాగి ఉన్నాడు. మీరు మీడియాలో పని చేస్తున్నారు. పైగా ఇది మొదటి సారి కనుక వదిలేస్తున్నా. ఇలా ఇంకో సారి జరిగితే కేసు పెడతాం' అని పోలీసులు హెచ్చరించి పంపించారు.

ఇంత జరిగినా అనిల్ కొడుక్కు భయం చెప్పకుండా అలాగే వదిలేశాడు. ఆర్య భవిష్యత్ ఏం కావాలి? దీప్తి ఏం చెప్పినా 'ముందు నీ సంగతి చూసుకో, తర్వాత నాకు చెప్పు' అంటాడు. పైగా అనిల్ దీప్తి గురించి పిల్లలకు, చుట్టు పక్కల వారికి, బంధువులకు చెడ్డగా చెబుతుంటాడు. ఆమెకు ఎవరితోనే సంబంధం ఉందని ప్రచారం చేశాడు. అతను ఆమెను కలవడానికి రాత్రి పూట వస్తాడని పిల్లలకు చెప్పి కాపలా కాయమంటాడు. అలా ఆమెకు ఎలాంటి సపోర్ట్ లేకుండా చేశాడు. ఇక ఆమెకు పిల్లల ముందు ఎలాంటి విలువా లేకుండా పోయింది. ఆర్య ఏం చేసినా అనిల్ సపోర్ట్ చేస్తాడు. దాంతో తల్లి తప్పుడు మనిషిగా, తండ్రి మంచి వాడిగా కనిపిస్తున్నాడు. దీప్తిని అనుమానించడం, విపరీతంగా కొట్టడం ఇదే ఆ ఇంట్లో నిత్యం జరిగే పని. ఈ బాధలు భరించలేక దీప్తి ఒక సారి పోలీసులతో, మరో సారి తన కాలేజీ యాజమాన్యంతో కౌన్సెలింగ్ ఇప్పించింది. అయినా అతనిలో ఎలాంటి మార్పు రాలేదు. ఒక వైపు కొడుకు చెడు మార్గం పట్టాడు. ఇలాంటి పరిస్థితుల్లో దీప్తి తనకు న్యాయం చేయమంటూ ఐద్వా లీగల్ సెల్‌కు వచ్చింది.

> 'మీరు చెప్పింది నిజమే మేడమ్. నేను ఇంత దూరం ఆలోచించలేదు. ఆర్యను వెంటనే ఓ మంచి హాస్టల్లో చేర్పిస్తాను. దీప్తిని మంచిగా చూసుకుంటాను. లేని పోని అనుమానాలతో ఇన్ని రోజులు దీప్తిని బాధపెట్టాను. నేను ఇంత బాధపెట్టినా దీప్తి ఎప్పుడూ నాకు ఎదురు మాట్లాడలేదు. ఇవేవీ పట్టించుకోకుండా తనతో లెక్కలేకుండా ప్రవర్తించాను. ఇకపై నేను మారతాను. తనను ప్రేమగా చూసుకుంటాను'

మేము అనిల్‌ను పిలిచి మాట్లాడితే 'దీప్తి అమ్మ వాళ్ళు మంచి వాళ్ళు కాదు. అందుకే నేను అక్కడికి వెళ్ళను. దీప్తిని కూడా వాళ్ళ ఇంటికి వెళ్ళనీయను. వాళ్ళంతా క్యారెక్టర్ లేని వాళ్ళు. అందుకే దీప్తిపై నాకు అనుమానం. తన చెల్లి, అక్క కూతురు ఇద్దరూ ఇంట్లో నుండి వెళ్ళి పోయి పెండ్లి చేసుకున్నారు. అందుకే వాళ్ళంటే నాకు అసహ్యం. ఇక మా బాబు పెద్దవాడు అవుతున్నాడు. వాడికి ఆ మాత్రం స్వేచ్ఛ ఇవ్వక పోతే ఎలా? ఇప్పుడే కదా లైఫ్‌లో ఎంజాయ్ చేసేది. దానికి కూడా అడ్డు చెబుతుంది. దీప్తి అలా చేస్తుంది కాబట్టే ఆర్యకు ఆమంటే ఇష్టం లేదు. దాంతో తిడుతున్నాడు, కొడుతున్నాడు. తనకు అడ్డు చెప్పకపోతే ఆర్య అలా ఎందుకు చేస్తాడు. తప్పులన్నీ తన దగ్గర పెట్టుకొని ఇప్పుడు మాపైన కంప్లైయిట్ ఇవ్వడానికి మీ దగ్గరకు వచ్చింది' అంటూ చెప్పుకొచ్చాడు.

దానికి మేము 'ప్రేమించి పెండ్లి చేసుకోవడం తప్పెలా అవుతుంది. ఈ రోజుల్లో ఇది సాధారణమయ్యింది. పైగా ఇంత చిన్న వయసులో మీ అబ్బాయి తాగడం తప్పులేదు కాని అమ్మాయిలు ప్రేమించి పెండ్లి చేసుకుంటే చెడిపోయినట్టు భావిస్తున్నారు. పైగా మీరు బాధ్యత కలిగిన మీడియా సంస్థలో పని చేస్తున్నారు. అలాంటిది ఎంత ఉన్నతంగా ఆలోచించాలి. కానీ మీ ఆలోచనలు ఇంత కుచించుకుపోయి ఉన్నాయి. దీప్తి వాళ్ళ అమ్మ వాళ్ళ ఇంటికి మీకు ఇష్టం లేకపోతే మీరు వెళ్లకండి. ఆమెను వెళ్ళొద్దని చెప్పడం సరి కాదు. మీకు ఎలా ఓ కుటుంబం ఉందో ఆమెకు కూడా ఓ కుటుంబం ఉంది. మీ ఇష్టాలను ఆమెపై బలవంతంగా రుద్దడం సరైనది కాదు. కనీసం ఆమె వద్ద ఫోన్ కూడా లేకుండా చేశారు. ఆమె ఏటీఎం కార్డు మీ దగ్గరే పెట్టుకున్నారు. ఆమె సంపాదన కూడా ఆమె వాడుకునేందుకు హక్కు లేదు. తన ప్రతి అవసరానికి డబ్బు మీ వద్ద అడగాలి. మీరు ఇలా ప్రవర్తించడం అస్సలు మంచిది కాదు.

ఇక బాబు ఆర్య ప్రవర్తన మితిమీరిపోయింది. వయసుకు మించి చెడు అలవాట్లకు బానిసయ్యాడు. వయసు పెరిగే కొద్ది అతని పరిస్థితి ఏంటో మీరే ఆలోచించుకోండి. మత్తు పదార్థాలకు బానిసైతే ఏం చేస్తారు. దీప్తిని మీరు కొట్టడమే కాకుండా బాబుతో కూడా కొట్టిస్తున్నారు. పిల్లల ముందు ఆమెకు విలువ లేకుండా చేస్తున్నారు. రేపు వాళ్ళు పెద్ద వాళ్ళు అయితే మిమ్మల్ని కూడా లెక్క చేయరు. చేయి దాటి పోతారు. మీరే ఆలోచించుకోండి. మీ భార్యను గౌరవించి పిల్లలను మంచి పౌరులుగా తీర్చి దిద్దుతారో లేదా వాళ్ళ జీవితాలను నాశనం చేస్తారో మీ ఇష్టం' అని చెప్పాము.

దానికి అతను 'మీరు చెప్పింది నిజమే మేడమ్. నేను ఇంత దూరం ఆలోచించలేదు. ఆర్యను వెంటనే ఓ మంచి హాస్టల్లో చేర్పిస్తాను. దీప్తిని మంచిగా చూసుకుంటాను. లేని పోని అనుమానాలతో ఇన్ని రోజులు దీప్తిని బాధపెట్టాను. చాలా ఇబ్బందులకు గురిచేశాను. నేను ఇంత బాధపెట్టినా దీప్తి ఎప్పుడూ నాకు ఎదురు మాట్లాడలేదు. ఇవేవీ పట్టించుకోకుండా తనతో లెక్కలేకుండా ప్రవర్తించాను. ఇకపై నేను మారతాను. తనను ప్రేమగా చూసుకుంటాను' అని చెప్పి వెళ్ళిపోయాడు.

- వై వరలక్ష్మి
9948794051

ముల్లంగిని మిస్‌కాకుండా తింటే..



కాలేయ ఆరోగ్యానికి ముల్లంగి తింటే మంచిదా? కాదా అని చాలామంది సందేహిస్తుంటారు. కొంతమంది అసలు ఈ ముల్లంగిని తినడానికే ఇష్టపడరు. మరి ముల్లంగిని మిస్‌కాకుండా తింటే.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయని వైద్యులు చెబుతున్నారు.

కాలేయ ఆరోగ్యానికి ముల్లంగి ఎంతో సహాయపడుతుంది. ముల్లంగిలో ఉండే గ్లూకోసినోలేట్స్ వంటి సమ్మేళనాలు కాలేయ ప్రక్రియల్లో సహాయపడతాయి. ముల్లంగిలో యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. అలాగే విటమిన్ సి కూడా ఎక్కువగా ఉంటుంది. ముల్లంగి సూప్ లేదా జ్యూస్‌ని తాగితే.. కాలేయ కణాలను రక్షించడంలో సహాయపడుతుంది. కాలేయ కణాల పునరుత్పత్తిని పెంచుతుంది. ముల్లంగిలో కేలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి. కాలేయ ఆరోగ్యానికి బరువు చాలా కీలకం. ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి ముల్లంగి ఎంతగానో సహాయపడుతుంది. ముల్లంగిని ఆహారంలో భాగం చేసుకుంటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది.



రక్త ప్రవాహంలో టాక్సిన్స్ వడపోత ప్రక్రియలో ముల్లంగి సహాయపడుతుంది. ముల్లంగిలో ఫైబర్, విటమిన్లు, మినరల్స్ వంటి పోషకాలను అందిస్తుంది. ఇవి కాలేయ ఆరోగ్యానికి పరోక్షంగా తోడ్పాటునందిస్తాయని న్యూట్రీషియన్లు చెబుతున్నారు.

నీటి కోసం మూగజీవాల తండ్లాట

- నిరుపయోగంగా నీటి తొట్టిలు
- నిర్వహణను గాలికొదిలిన అధికారులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

వేసవిలో మూగజీవాలు నీటి కోసం తండ్లాడుతున్నాయి. ప్రభుత్వం జాతీయ ఉపాధిహామీ చట్టంలో జీవాల దాహార్తి తీర్చడానికి గిరిజన తండాలు, గ్రామాల్లో నీటి తొట్టెలు నిర్మించింది. సంబంధిత అధికారులు వీటి నిర్వహణ గాలికొదిలేయడంతో మూగజీవాలు తాగునీటి కోసం తండ్లాడుతున్నాయి. కొన్ని చోట్ల నీటితొట్లు శిథిలావస్థకు చేరగా, మరికొన్ని నిర్మాణాలు నాసిరకంగా ఉన్నాయి. దాంతో జీవాల దాహార్తి తీర్చడానికి జనం అవస్థలు పడుతున్నారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలో మొత్తం 15 గ్రామపంచాయతీల్లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం అమల్లోకి వచ్చినప్పటి నుంచి 2019 వరకు పల్లెల్లో మూగజీవాల సంఖ్యకు అనుగుణంగా సుమారుగా 16 వరకు నీటి తొట్లు నిర్మించారు. మండలంలో తాడిచెర్ల, మల్లారం, ఇప్పలపల్లి, వళ్లెంకుంట, నాచారం, రుద్రారం తదితర గ్రామాల్లో నీటి తొట్టెలు నిరుపయోగంగా మారి చెత్త, చెదారం, పిచ్చి మొక్కలతో శిథిలావస్థకు చేరాయి. దాంతో పశువులను బోరుబావులు, చెరువుల్లోకి తీసుకెళ్లి నీటిని తాగిస్తున్నారు. మానేరులో సైతం చుక్క నీరులేక ఎడారిగా మారింది.

ఎండిన వాగులు,వంకలు : మల్లయ్య, రైతు

గ్రామాల్లో వాగులు, వంకలు, కుంటలు పూర్తిగా ఎండిపోయాయి. పశువులు తాగేందుకు నీరు లేక ఇబ్బందులు పడుతున్నాయి. నీరు ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లి దాహం తీర్చుకుంటున్నాయి. గ్రామాల్లో ఉన్న నీటి తొట్టెలు మరమ్మతులు చేయాలి.

చెరువుల్లో నీటిని తాగిస్తున్నాం : కత్తయ్య, పశువుల కాపరి

గ్రామాల్లో నిర్మించిన పశువుల నీటి తొట్టెలు నిరుపయోగంగా మారడంతో పశువుల దాహార్తి తీర్చుకోవడం కోసం దూరంగా ఉన్న చెరువులు, వ్యవసాయ బోరుబావుల వద్దకు తీసుకెళ్లి తాగిస్తున్నాం. ఎండలు తీవ్రమైతే నీటి కొరతతో మరింతగా ఇబ్బందులు పడాల్సి ఉంటుంది.

అధికారుల దృష్టికి తీసుకెళ్తా : శ్యాం సుందర్, ఎంపీడీఓ

నీటి తొట్టెలు నిరుపయోగంగా ఉన్నమాట వాస్తవమే. సౌకర్యం లేక శిథిలావస్థకు చేరాయి. వాటికి మరమ్మతులు చేసి ఉపయోగించేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా.

సర్కారు అసమర్థత వల్లే కరువు

(మొదటిపేజీ తరువాయి)

మంచి నీళ్ల ట్యాంకర్లు, ఏ బిందల కొట్లాటలు, కాలిపోయిన మోటర్లు కనబడుతుండెనో ఇప్పుడు అవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. కచ్చితం గా కాంగ్రెస్ తెచ్చిన కరువే!' అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర సర్కారుపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. 'కేసీఆర్ పొలం బాట' కార్యక్రమంలో భాగం గా శుక్రవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటించిన ఆయన మొదట ముగ్దుంపూర్ గ్రామంలో ఎండిన వరి పొలాలను పరిశీలించారు. అక్కడి రైతుల బాధలు తెలుసుకున్నారు. అనంతరం సిరిసిల్ల జిల్లా బోయిన్‌పల్లి మండల కేంద్రంలో రైతులతో ముఖాముఖి అయ్యారు. శభాష్‌పల్లి నుంచి మధ్యమానేరు జలాశయాన్ని పరిశీలించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బాబూజగ్జీవన్‌రావు చిత్రపటానికి కేసీఆర్ పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ మాట్లాడారు. చనిపోయిన రైతు కుటుంబాలకు తలా రూ.25లక్షలు వెంటనే పరిహారం చెల్లించి.. పరామర్శించాలని ప్రభుత్వాన్ని కోరారు. పంట నష్టపరిహారం కింద ఎకరానికి రూ.25వేలు ఇవ్వాలన్నారు.

తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పక్క రాష్ట్రాల సీఎంలు ఫడ్నవీస్, జగన్ సహా ఆనాటి గవర్నర్ నరసింహన్‌తో కలిసి కాళేశ్వరం ప్రాజెక్టును ప్రారంభించామని గుర్తు చేశారు. అప్పుడు తాను కరీంనగర్‌లో ఓ స్పష్టమైన మాట చెప్పానని.. కాళేశ్వరంతో ఈ జిల్లాకు నీళ్ల ధోకా ఉండబోదని, నాలుగు జిల్లాల్లోనూ సజీవ జలధారలు ఉంటాయన్నానని గుర్తు చేశారు. మానేరు వాగు, అప్పర్ మానేరు డ్యాం మొదలుకుని అన్నారం బ్యారేజీ దగ్గర గోదావరి కలిసే వరకూ నిరంతరం నీళ్లతో కళకళలాడిన రోజులన్నీ కాంగ్రెస్ సర్కారు వచ్చిన కొద్ది రోజుల్లోనే మాయం అయ్యాయని అన్నారు. గోదావరి మీద నిర్మించిన బ్యారేజీలు, అసంపూర్తిగా ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తికావడం, ఎస్సారెస్పీకి నీళ్లు తక్కువైతే కాళేశ్వరం నుంచి నింపుకునే విధంగా పునరుజ్జీవం రావడంతో గోదావరి నది 200 కిలోమీటర్ల పొడవునా నిండుగా జలాలతో ఉండేదన్నారు. మరో జలధారలో శ్రీరాంసాగర్ పునరుజ్జీవ పథకంతో వరద కాలువనే రిజర్వాయర్‌గా మార్చి ఒకటిన్నర టీఎంసీల నీళ్లు సంవత్సరం పొడవునా నిండి ఉండేలా చేశామన్నారు. ఇప్పుడు ఆ వరద కాలువా నెర్రలుబారిందన్నారు. ఐదారేండ్లు ఈ సజీవ జలధారలను ఎలా అనుభవించారో యావత్ ప్రజానీకానికి తెలుసని, ఇప్పుడు ఆ జలధారలు ఎలా మాయం అయ్యాయో అర్థం చేసుకున్నారని చెప్పారు. ఎన్నికల తరువాత మేడిగడ్డ పరిస్థితిని ప్రజలకు అర్థమయ్యేలా చేసేందుకు 10వేల మంది రైతులతో కలిసి ముట్టడిస్తానని ప్రకటించారు. మిడ్ మానేరు కట్ట కొట్టుకుపోవడానికి కంపెనీ కారణం కాదా? అని ప్రశ్నించారు. ఈ రోజు ఆ మంత్రి అడ్డం పొడవు మాట్లాడుతున్నారని అన్నారు.కొన్ని జిల్లాలో ఏడు శాతం, మరికొన్ని జిల్లాల్లో 20శాతం, దాదాపు 20 నుంచి 25 జిల్లాల్లో అందులోనూ ఉత్తర తెలంగాణ ప్రాంతాల్లో సాధారణం కంటే రెట్టింపు వర్షపాతమే నమోదైందని వివరించారు. అధిక వర్షపాతం ఉన్న జిల్లాల్లోనే ఈ కరువు పరిస్థితులు ఎందుకు వచ్చాయని ప్రశ్నిస్తే వర్షపాతమే తక్కువ కురిసిందంటూ కొందరు అసమర్థ మంత్రులు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో నీటి నిర్వహణ సామర్థ్యం తెలువని వాళ్లే రాజ్యమేలుతున్నారని విమర్శించారు. రాళ్ల వానతో 1.50లక్షల ఎకరాలు చేతికిరాకుండా పోతే.. నీళ్లు అందించలేని అసమర్థతో 15లక్షల నుంచి 20లక్షల ఎకరాలు ఎండిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాను పర్యటించిన నాలుగైదు గ్రామాల్లో రైతులు వెలిబుచ్చిన బాధలన్నీ కన్నీటి గాథలేనని, తన పర్యటన లేని గ్రామాల్లో కూడా రైతులు అడ్డం తిరిగి ఎండిన తమ పొలాలు చూడాలని ప్రాధేయపడ్డారని అన్నారు. కొన్ని చోట్ల పైకి పచ్చగా కనిపించినా.. కింద పొలం నెర్రలు బారిందని చూడాలంటూ పొలంలోనికి తీసుకెళ్లి చూపించి రైతులు బోరున విలపిస్తున్నారని, ఇది ప్రతి చోటా ఉందని వివరించారు. అనేక అడ్డగోలు హామీలు ఇచ్చి మంచిగున్న వాళ్ల నోట్లో కాంగ్రెస్ మట్టి కొట్టిందన్నారు. వారిని ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు. తప్పించుకుందామనుకుంటే.. ప్రజలు మీ వీపులు విమానం మోత మోగిస్తారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ డ్రామాలు నడవబోవని హెచ్చరించారు. ముఖ్యమంత్రి గలీజుగా మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. 20 రోజుల కిందట నీళ్లు వదిలి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఏ ఒక్క హామీ నెరవేర్చకపోగా.. సిగ్గు లేకుండా ఇవాళ మళ్లీ నాలుగైదు హామీలు ఇచ్చామని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఎవరిని ఉద్ధరించడానికి హామీలు ఇచ్చారోగానీ, ఇవాళ పంటలు ఎండని, కరెంటు మోటార్లు కాలని జిల్లా లేదని, యావత్ రాష్ట్రమంతా పాత తెలంగాణగా మారిపోయిందన్నారు.బతుకమ్మ చీరలు, ఇతర ఆర్డర్లతో చేనేతలకు చేతినిండా తాము పని కల్పిస్తే ఇప్పుడున్న సర్కారు ఎలాంటి ఆర్డర్లూ ఇవ్వకపోగా వారికి బకాయి ఉన్న రూ.300కోట్లు నిలిపి వేసిందన్నారు. ఆ బకాయిలు ఇవ్వకపోతే రాష్ట్ర ఉన్నత న్యాయస్థానానికైనా వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని, రాష్ట్రమంతా రణరంగాన్ని తలపించేలా ఉద్యమిస్తామని హెచ్చరించారు. బీజేపీ గురించి మాట్లాడటానికి ఏమి ఉందని ప్రశ్నించారు. కేసీఆర్ వెంట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, గంగుల కమలాకర్, డాక్టర్ సంజయ్ సహా పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు ఉన్నారు.

ఎల్లో అలర్ట్

(మొదటిపేజీ తరువాయి)

చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సైతం హెల్త్ అడ్వైజరీ విడుదల చేసింది. రాష్ట్రంలో శని, ఆదివారాల్లో పలు జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశముందనీ, అదే సమయంలో గరిష్ట ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అదే సమయంలో తీవ్ర వేడితో పాటు తేమ వల్ల అసౌకర్యమైన వాతావరణం ఏర్పడే ప్రమాదముందని సూచించింది. అయితే, భానుడు భగభగతో అల్లాడిపోతున్న ప్రజానీకానికి ఉపశమనం కలిగించేలా మేఘసందేశం వాన కబురును పట్టుకొచ్చింది. ఈ నెల ఏడో తేదీ నుంచి 11వ తేదీ వరకు రాష్ట్రంలో అక్కడక్కడా తేలిక పాటి నుంచి మోస్తరు వానలు పడొచ్చనే చల్లని కబురును అందించింది. 7,8 తేదీల్లో ఆదిలాబాద్, కొమ్రంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో, 9న ఆదిలాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలకే పరిమితమయ్యే అవకాశముంది. అదీ అక్కడక్కడా పడే సూచనలున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీయడంతో పాటు ఉరుములు మెరుపులతో కూడిన వడగండ్లు కూడా పడే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో గరిష్ట ఉష్ణోగ్రతలు ఆ ఐదు రోజుల పాటు మూడు నుంచి నాలుగు డిగ్రీలు తగ్గే సూచనలున్నాయి. అయితే, మిగతా ప్రాంతాల్లో వడగాల్పులు వీయడంతో పాటు గాలిలో తేమశాతం బాగా తగ్గే సూచనలున్నాయి.

కొల్వాయి(జగిత్యాల)	43.5 డిగ్రీలు
మాడ్గులపల్లి (నల్లగొండ)	43.5 డిగ్రీలు
మఠంపల్లి(సూర్యాపేట)	43.5 డిగ్రీలు
గూడపూర్(నల్లగొండ)	43.5 డిగ్రీలు
మార్తాన్‌పేట(రాజన్నసిరిసిల్ల)	43.5 డిగ్రీలు
నెన్నేల్(మంచిర్యాల)	43.4 డిగ్రీలు
కనగల్ (నల్లగొండ)	43.4 డిగ్రీలు
భద్రాచలం(భద్రాద్రి కొత్తగూడెం)	43.4 డిగ్రీలు
ఘన్‌పూర్(మేడ్చల్ మల్కాజిగిరి)	43.4 డిగ్రీలు
కన్నాయిపల్లి(వనపర్తి)	43.4 డిగ్రీలు

ఆరోగ్యశాఖ సూచనలివే...

వాతావరణ శాఖ వడగాల్పుల హెచ్చరికల నేపథ్యంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 3గంటల ప్రాంతంలో పౌరులు బయటకు రావద్దని ఆరోగ్యశాఖ సూచించింది. ఎండల తీవ్రత అధికంగా ఉన్న తరుణంలో.. మద్యం, టీ, కాఫీతోపాటు చక్కెర స్థాయిలు అధికంగా ఉండే శీతల పానీయాలకు దూరంగా ఉండాలని కోరింది. అవి శరీరంలో ద్రవాలను కోల్పోయేలా చేస్తాయని, అందుకే ఎండపూట వాటిని తాగవద్దని తెలిపింది. ముందుజాగ్రత్త చర్యగా.. ప్రజారోగ్య కేంద్రాల్లో ప్రత్యేక పడకలు, ఐవీ ఫ్లూయిడ్స్, ఔషధాలు అందుబాటులో ఉంచామని పేర్కొంది.

నేడు కాంగ్రెస్ భారీ బహిరంగ సభ

- పది లక్షల మందితో తుక్కుగూడ జన జాతర
- ఐదుగ్యారంటీలతో దేశ ప్రజలకు భరోసా
- తెలుగులో మ్యానిఫెస్టో విడుదల
- హాజరుకానున్న ఖర్గే, రాహుల్, ప్రియాంకగాంధీ, రేవంత్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్


కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల శంఖారావం పూరించనుంది. పది లక్షల మందితో భారీ బహిరంగ సభ తలపెట్టింది. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో జన జాతరను తలపించేలా భారీ జన సమీకరణకు ఏర్పాట్లు చేసింది. ఈవేదిక నుంచి దేశ ప్రజలకు ఐదు గ్యారంటీలతో భరోసా ఇవ్వనుంది. శుక్రవారం ఢిల్లీలో ఇప్పటికే ఏఐసీసీ మ్యానిఫెస్టోను విడుదల చేసిన కాంగ్రెస్... శనివారం జనజాతర సభలో తెలుగు అనువాద మ్యానిఫెస్టోను విడుదల చేయనుంది. సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, ఆయా రాష్ట్రాల కాంగ్రెస్ ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు.

మూడు భారీ వేదికలు...ఏర్పాట్లు పూర్తి

కాంగ్రెస్ బహిరంగ సభ ఏర్పాట్లు పూర్తయ్యాయి. 70 ఎకరాల్లో రాజీవ్‌గాంధీ పేరుతో ప్రాంగణం, 50 ఎకరాల్లో పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేసింది. ఈ సభకు పది లక్షల జనాన్ని తరలించనున్నారు. మ్యానిఫెస్టోను రాహుల్‌గాంధీ విడుదల చేయనున్నారు. సభా ప్రాంగణంలో మూడు భారీ వేదికలు ఏర్పాటు చేసింది. మొదటి వేదికపై ఏఐసీసీ అగ్రనేతలతోపాటు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మెన్లు ఆశీనులు కానున్నారు. రెండో వేదికపై టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు కూర్చొనేలా ఏర్పాటు చేసింది. మూడో వేదిక కళాకారుల కోసం ఏర్పాటు చేశారు. వందలాది మంది కళాకారులతో ఆటా,పాటలతో ప్రజలను ఉత్తేజపరిచేందుకు రెడీ అవుతున్నది.

మోడీకి దీటైన సమాధానం

పదేండ్ల నరేంద్రమోడీ ప్రభుత్వ నియంతృత్వ, దుష్పరిపాలనకు తెరదించి దేశంలో ప్రజాస్వామ్య వాతావరణాన్ని పునరుద్ధరించేందుకు తుక్కుగూడ సభను పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ వేదిక నుంచే మోడీకి దీటైన సమాధానం ఇవ్వాలని భావిస్తున్నది. తాము అధికారంలోకి వస్తే ఏం చేయబోతున్నామో తెలియజేసే మ్యానిఫెస్టోను కాంగ్రెస్ విడుదల చేయనుంది. దీంతో తుక్కుగూడ సభపై తెలంగాణ ప్రజలతోపాటు దేశంలోని ప్రతి ఒక్కరిలోనూ, ఇతర రాజకీయ పార్టీల్లోనూ ఆసక్తి నెలకొంది. ఇండియా కూటమికి నేతృత్వం వహిస్తున్న కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసింది. జన జాతర వేదికగా తమ బలం చాటి చెప్పి దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో సమరోత్సాహం నింపేందుకు పార్టీ నేతలు అహర్నిశలు కృషి చేస్తున్నారు. దేశానికి ఎంతో కీలకమైన బహిరంగ సభపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే రెండు సార్లు ప్రత్యేకంగా సభ ప్రాంగణాన్ని పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. మంత్రులు,




ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నాయకులంతా సభ ఏర్పాట్లను పరిశీలించారు. పది లక్షలకు తగ్గకుండా ప్రజలు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లాలకు ఆదేశాలిచ్చారు.

ప్రజా పాలనే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపుదల వంటి గ్యారంటీలను అమలు చేస్తున్నది. వంద రోజుల్లోనే 30 వేల ఉద్యోగ నియామకాలను చేపట్టింది. 65 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతు బంధు జమతోపాటు ఇతర అనేక కార్యక్రమాలు చేపట్టింది. వీటన్నింటికీ తుక్కుగూడ వేదిక మీద నుంచి దేశ ప్రజలకు కాంగ్రెస్ అగ్ర నాయకత్వం తెలియజేయనుంది. రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తున్న పథకాలు, ఆరు గ్యారంటీల తరహాలోనే తాము కేంద్రంలోకి అధికారంలోకి వస్తే ఏం చేయనున్నామో కాంగ్రెస్ అగ్ర నాయకత్వం చాటి చెప్పనుంది. ఇదే తుక్కుగూడ వేదికగా గతేడాది సెప్టెంబరు 17న విజయభేరి నిర్వహించిన రోజు చెప్పిన ప్రతి మాటను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్నామనీ, అందుకే అదే తుక్కుగూడ వేదికగా జనజాతర సభలోనూ దేశ ప్రజలకు తాము ఏం చేయబోతున్నామో వెల్లడించనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

పోలింగ్ శాతాన్ని పెంచండి

(మొదటిపేజీ తరువాయి)



ఉన్నాయి. పోలింగ్ శాతం పెంపు విషయంలో దేశంలోని అన్ని ప్రాంతాలకూ ఒకే విధమైన వ్యూహం పని చేయదని, సంబంధిత నియోజకవర్గాలకు అనుగుణంగా రూపొందించాలని భారత ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ సూచించారు.ప్రజలే స్వయంగా ముందుకొచ్చి ఎన్నికల ప్రక్రియలో భాగమయ్యే వాతావరణాన్ని సృష్టించాల్సిన అవసరం ఉందని సీఈసీ చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాల కల్పన, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్, ఇన్‌ఫ్లుయెన్సర్లను భాగస్వామ్యం చేయడం వంటి చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల ఉదాసీనతపై రూపొందించిన ఓ బుక్‌లెట్‌ను కూడా విడుదల చేశారు. లాజిస్టికల్ కార్యకలాపాల క్రమబద్ధీకరణ, ఓటర్లలో అవగాహన పెంచేందుకు ఉద్దేశించిన సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్-ఎలక్టోరల్ పార్టిసిపేషన్' ప్రోగ్రామ్ తదితర అంశాలపై చర్చలు జరిపారు.



టైటిల్ పోరుకు తరుణ్

- ముగిసిన అన్మోల్, దేవికా పోరాటం
- కజకిస్తాన్ ఇంటర్నేషనల్ చాలెంజ్



అస్తానా (కజకిస్థాన్) : కజకిస్తాన్ ఇంటర్నేషనల్ చాలెంజ్‌లో భారత షటర్లు సత్తా చాటుతున్నారు. మెన్స్ సింగిల్స్ విభాగంలో హైదరాబాద్ షట్లర్ తరుణ్ మన్నెపల్లి టైటిల్ పోరుకు చేరుకున్నాడు. శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో 21-8, 21-7తో లి డుసి ఫట్ (వియత్నాం)పై తరుణ్ గెలుపొందాడు. మహిళల సింగిల్స్‌లో అనుపమ ఉపాధ్యాయ 24-22, 21-16తో జపాన్ షట్లర్ సొరనొ యోషికవాపై విజయంతో ఫైనల్లో ప్రవేశించింది. క్వార్టర్స్‌లో భారత యువ సంచలనం అన్మోల్ ఖర్బ్‌ను సొరనొ ఓడించింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో సంజయ్ శ్రీవాత్సవ, మనీషాల జోడీ 21-16, 10-21, 21-14తో కొసిల మమ్మేరి, తనైనాలను ఓడించి అంతిమ సమరానికి చేరుకుంది. అన్మోల్‌తో పాటు దేవికా పోరాటం సైతం క్వార్టర్స్‌లోనే ముగిసింది. హైదరాబాద్ షట్లర్ రుత్విక శివాని సైతం క్వార్టర్స్‌లో ఓటమిపాలైంది. మిక్స్‌డ్ డబుల్స్‌లో రుత్విక, రోహన్ క్వార్టర్స్‌లో 15-21, 15-21తో మలేషియా జోడీ చేతిలో నిరాశపరిచారు.

క్రాస్‌కంట్రీ క్రికెట్ విజేత సీఎఫ్‌సీ హైదరాబాద్

మెల్‌బోర్న్‌పై 2-0తో వన్డే సిరీస్ కైవసం

హైదరాబాద్ : క్రాస్‌కంట్రీ క్రికెట్ టోర్నమెంట్‌లో సీఎఫ్‌సీ (సెంటర్ ఫర్ క్రికెట్) ఎక్సలెన్స్ హైదరాబాద్ విజేతగా నిలిచింది. హైదరాబాద్ వేదికగా మెల్‌బోర్న్ క్రికెట్ జట్టుతో జరిగిన వన్డే సిరీస్‌ను సీఎఫ్‌సీ సొంతం చేసుకుంది. రెండు వన్డేల్లోనూ విజయం సాధించి 2-0తో సిరీస్ సాధించింది. శుక్రవారం జరిగిన రెండో వన్డేలో సీఎఫ్‌సీ 6 పరుగుల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన సీఎఫ్‌సీ 49.4 ఓవర్లలో 277 పరుగులకు ఆలౌటైంది. ఆర్యన్ (71), షానవాజ్ (54) రాణించారు. ఛేదనలో మెల్‌బోర్న్ జట్టు 48.3 ఓవర్లలో 263 పరుగులకు కుప్పకూలింది. మెల్‌బోర్న్ జట్టుపై నిలకడగా రాణించిన హైదరాబాద్ క్రికెటర్లను హెచ్‌సీఏ ఉపాధ్యక్షుడు



దల్జీత్ సింగ్, సహాయ కార్యదర్శి బసవరాజు, సీఎఫ్‌సీ అకాడమీ చీఫ్ కోచ్ జగదీశ్ రెడ్డిలు రూ. 5 లక్షల నగదు బహుమానంతో అభినందించారు. రోహిత్ రాయుడు, కార్తికేయ, సిరిచందన, అనురాగ్, యశస్వి, శృంజిత్ రెడ్డి తదితరులు నగదు ప్రోత్సాహకం అందుకున్న వారిలో ఉన్నారు. సీఎఫ్‌సీ వ్యవస్థాపక సభ్యులు భరణి విజేతలకు ట్రోఫీలను అందజేశారు.

సన్‌రైజర్స్ జోరు

- చెన్నైపై హైదరాబాద్ ఘన విజయం
- ఛేదనలో అభిషేక్, మార్‌క్రామ్ మెరుపులు

చెన్నై 165/5, హైదరాబాద్ 166/4



సొంతగడ్డపై సన్‌రైజర్స్ హైదరాబాద్ రెండో విజయం సాధించింది. పసుపు సముద్రాన్ని తలపించిన ఉప్పల్ స్టేడియంలో చెన్నై సూపర్‌కింగ్స్ అభిమానుల మద్దతు పొందినా.. సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో చతికిల పడింది. శివం దూబె (45), అజింక్య రహానె (35) రాణించటంతో తొలుత సూపర్‌కింగ్స్ 165/5 పరుగులు చేసింది. ఛేదనలో ఎడెన్ మార్‌క్రామ్ (50), అభిషేక్ శర్మ (37), ట్రావిశ్ హెడ్ (31) చెలరేగటంతో 18.1 ఓవర్లలోనే సన్‌రైజర్స్ లాంఛనం ముగించింది.

నవతెలంగాణ-హైదరాబాద్

ఉప్పల్ గడ్డ.. సన్‌రైజర్స్ అడ్డా. శుక్రవారం జరిగిన ఐపీఎల్ గ్రూప్ దశ మ్యాచ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 166 పరుగుల ఛేదనలో ఎడెన్ మార్‌క్రామ్ (50, 36 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), అభిషేక్ శర్మ (37, 12 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు), ట్రావిశ్ హెడ్ (31, 24 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) చెలరేగారు. మిడిల్ ఓవర్లలో చెన్నై సూపర్‌కింగ్స్ పోరాడినా.. హెన్రిచ్ క్లాసెన్ (10 నాటౌట్), నితీశ్ కుమార్ రెడ్డి (14 నాటౌట్) ఆడుతూ పాడుతూ లాంఛనం ముగించారు. 18.1 ఓవర్లలోనే సన్‌రైజర్స్ 166 పరుగులు చేసి సీజన్లో రెండో విజయం నమోదు చేసింది. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్‌కింగ్స్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 165 పరుగులు చేసింది. హైదరాబాద్ పేసర్లు భువనేశ్వర్ కుమార్,పాట్ కమిన్స్, జైదేవ్ ఉనద్కత్‌లు ఆకట్టుకునే ప్రదర్శన చేయటంతో చెన్నై సూపర్‌కింగ్స్ ఓ మోస్తరు స్కోరుకే పరిమితమైంది. శివం దూబె (45, 24 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లు), అజింక్య రహానె (35, 30 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), రవీంద్ర జడేజా (31 నాటౌట్, 23 బంతుల్లో 4 ఫోర్లు) రాణించారు.

దంచికొట్టారు : ఛేదనలో యువ ఓపెనర్ అభిషేక్ శర్మ (37) చెలరేగాడు. 12 బంతుల్లోనే సూపర్‌కింగ్స్‌ను వణికించాడు. పవర్‌ప్లేలో 3 ఫోర్లు, 4 సిక్సర్లు కొట్టిన అభిషేక్ శర్మ హైదరాబాద్‌కు అదిరే ఆరంభాన్ని అందించాడు. అభిషేక్ శర్మ సునామీ ఇన్నింగ్స్‌తో సన్‌రైజర్స్ ఛేదనలో ప్రతి దశలో ముందంజలోనే నిలిచింది. ట్రావిశ్ హెడ్ (31), ఎడెన్ మార్‌క్రామ్ (50) రెండో వికెట్‌కు కీలక భాగస్వామ్యం నమోదు చేశారు. వరుస వికెట్లతో సూపర్‌కింగ్స్ బౌలర్లు కాస్త ఆశలు రేపినా.. షాబాజ్ అహ్మద్ (18), హెన్రిచ్ క్లాసెన్ (10 నాటౌట్, 11 బంతుల్లో 1 ఫోర్), నితీశ్ కుమార్ రెడ్డి (14 నాటౌట్, 8 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) అదరగొట్టారు. దీపక్ చాహర్‌పై స్ట్రయిక్ సిక్సర్ కొట్టిన నితీశ్ కుమార్ లాంఛనం ముగించాడు. విధ్వంసకారుడు హెన్రిచ్ క్లాసెన్ ఒక్క సిక్సరైనా కొట్టకుండానే ఇన్నింగ్స్‌ను ముగించాడు. చెన్నై బౌలర్లలో మోయిన్ అలీ (2/23) రెండు వికెట్ల ప్రదర్శన చేశాడు.

దూబె మెరువగా : తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నైకి శివం దూబె (45) మెరుపు ఇన్నింగ్స్‌తో మంచి స్కోరు అందించాడు. సహచర బ్యాటర్లు వేగంగా ఆడేందుకు ఇబ్బంది పడిన పిచ్‌పై దూబె నాలుగు సిక్సర్లు, రెండు ఫోర్లతో చెలరేగాడు. రవీంద్ర జడేజా (31 నాటౌట్), అజింక్య రహానె (35) రాణించారు. చివర్లో ఎం.ఎస్ ధోని (1 నాటౌట్) క్రీజులోకి వచ్చి ఉప్పల్ ఊగిపోయేలా చేశాడు. బౌండరీలేమీ కొట్టకపోయినా మహిని క్రీజులో చూసిన అభిమానులు సంబురాలు చేసుకున్నారు. చెన్నై 20 ఓవర్లలో 5 వికెట్లకు 165 పరుగులు చేసింది. హైదరాబాద్ పేసర్లు సమిష్టి ప్రదర్శనతో చెన్నై బ్యాటర్లకు చెక్ పెట్టారు.



ఉప్పల్‌లో ఎల్లో సీ! : ఉప్పల్ స్టేడియం 'పసుపు సముద్రాన్ని' తలపించింది. ఐదేండ్ల తర్వాత హైదరాబాద్‌కు వచ్చిన మహిని చూసేందుకు అభిమానులు స్టేడియానికి పోటెత్తారు. ఉప్పల్ స్టేడియం పూర్తి సామర్థ్యం 33 వేలు కాగా.. శుక్రవారం మ్యాచ్‌కు ఏకంగా 35 వేల మంది హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సినీ నటులు చిరంజీవి, వెంకటేశ్, సినీ ప్రముఖులు మ్యాచ్‌కు హాజరయ్యారు. ఎం.ఎస్ ధోనికి హెచ్‌సీఏ ఆఫీస్ బేరర్లు చార్మినార్ మెమెంటో బహూకరించి సత్కరించారు.

సూర్యకుమార్ వచ్చేశాడు

ముంబయి : పొట్టి ఫార్మాట్‌లో సూపర్‌స్టార్, మిస్టర్ 360 ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ ఫిట్‌నెస్ సాధించాడు. ఇటీవల బెంగళూర్‌లోని జాతీయ క్రికెట్ అకాడమీలో జరిగిన ఫిట్‌నెస్ పరీక్షలో సూర్యకుమార్ యాదవ్ పాసయ్యాడు. దీంతో ఐపీఎల్ 17లో ఆడేందుకు సూర్యకుమార్ యాదవ్‌కు ఎన్‌సీఏ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ కారణంగా డిసెంబర్ నుంచి క్రికెట్‌కు దూరంగా ఉంటున్న సూర్యకుమార్ శుక్రవారం తన ఐపీఎల్ జట్టు ముంబయి ఇండియన్స్ శిబిరంలో చేరాడు. సూర్య వాంఖెడే స్టేడియంలో సహచర క్రికెటర్లతో కలిసి తనదైన ట్రేడ్ మార్క్ షాట్లు ఆడుతున్న వీడియోను ముంబయి ఇండియన్స్ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఆదివారం ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరుగబోయే మ్యాచ్‌లో సూర్యకుమార్ ఆడే అవకాశం ఉంది.



ఐఓఏలో అంతర్గత పోరు?

- సీఈవో నియామకంపై తీవ్ర వ్యతిరేకత



న్యూఢిల్లీ : 2024 పారిస్ ఒలింపిక్స్ ముంగిట భారత ఒలింపిక్ అసోసియేషన్ (ఐఓఏ)లో అంతర్గత కుమ్ములాటలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఐఓఏ అధ్యక్షురాలు పీటీ ఉష ఓవైపు, ఎగ్జిక్యూటివ్ కమిటీలో తొమ్మిది మంది సభ్యులు మరో వర్గంగా ఏర్పడటంతో ఒలింపిక్ సంఘంలో అంతర్గత పోరుకు తెరలేచింది. 'భారత ఒలింపిక్ సంఘంలో అనుమతి లేని వ్యక్తులు, ఉద్యోగం నుంచి తొలగింపబడిన వ్యక్తులు ఐఓఏ భవనంలోకి వచ్చి కార్యాలయాలను వినియోగిస్తున్నారు. ఇటువంటి చర్యలను ఐఓఏ తీవ్రంగా పరిగణిస్తుంది. ప్రయివేటు వ్యక్తుల చట్టవిరుద్ధ చొరబాటుగా దీన్ని చూడాల్సి ఉంటుంది. ఇక నుంచి ఐఓఏ భవనంలోకి ఎవరూ అనుమతి లేకుండా ప్రవేశించకూడదు' అని తొమ్మిది మంది ఎగ్జిక్యూటివ్ సభ్యుల సంతకాలతో శుక్రవారం ఓ సర్క్యూలర్ విడుదల చేశారు. ఈ విషయాన్ని ఐఓఏ అధ్యక్షురాలు ఉషకు సైతం తెలియజేసినట్టు సమాచారం.

ఇదీ అసలు కథ : ఈ ఏడాది జనవరి 6న ఐఓఏ సీఈవోగా రఘురామ్ అయ్యర్ నియమితులయ్యారు. అప్పటివరకు ప్రధాన కార్యదర్శి కళ్యాణ్ చౌబే సీఈఓగా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. ఆ నాటి ఐఓఏ సమావేశంలో ఉష సహా ఇతర ఎగ్జిక్యూటివ్ సభ్యులు సీఈవో నియామకంపై అంగీకారం తెలుపుతూ సంతకాలు చేశారు. కానీ సీఈఓగా అయ్యర్ వేతనం, ఇతర అలవెన్స్‌లపై నిర్ణయం మాత్రం ఉష ఏకపక్షంగా తీసుకున్నారని ప్రధాన ఆరోపణ. అసలే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఐఓఏ ఖజానా నుంచి సీఈవోకు ఏడాదికి సుమారు రూ.3 కోట్ల వేతనం చెల్లించాల్సి వస్తుంది. ప్రతి నెల రూ.20 లక్షలు, అదనంగా ఇతర అలవెన్సులు అందేలా ఉష నిర్ణయం తీసుకున్నారు. దీనిపై ఎగ్జిక్యూటివ్ సభ్యులు తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వ్యక్తం చేశారు. పీటీ ఉష అందుబాటులో లేని సమయంలో ఇతర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు సమావేశమై సీఈవోను, పిటి ఉష వ్యక్తిగత సహాయ కార్యదర్శిని తొలగిస్తూ ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు సీఈవోను ఉద్యోగం నుంచి తొలగించినా.. కార్యాలయానికి వస్తున్నారని తాజాగా మరో సర్క్యూలర్ జారీ చేశారు. ఐఓఏ ఆఫీస్ బేరర్లు అజయ్ పటేల్, రాజలక్ష్మి సింగ్ డియో, గగన్ నారంగ్, సహదేవ్ యాదవ్, డోలా బెనర్జీ, హర్పాల్ సింగ్, యోగేశ్వర్ దత్, అమితాబ్ శర్మ, భూపిందర్ సింగ్ బజ్వాలు తాజా సర్క్యూలర్‌లో సంతకాలు చేశారు. దిగ్గజ అథ్లెట్, ఐఓఏ బాస్ పిటీ ఉష ఈ అంశంపై స్పందించాల్సి ఉంది




'పుష్ప 2'లో రష్మిక మందన్న

అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో రాబోతున్న **'పుష్ప-2 ది రూల్'** సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. శుక్రవారం రష్మిక మందన్న పుట్టినరోజు సందర్భంగా పుష్ప -2లో శ్రీవల్లిగా ఆమె పాత్ర గెటప్‌ను రివీల్ చేస్తూ ఓ పవర్‌ఫుల్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈనెల 8న అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేస్తున్నట్టుగా మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఆగస్టు 15న ఈ చిత్రం విడుదల కానుంది.

రష్మిక.. భిన్న పాత్రలకు కేరాఫ్

రష్మిక మందన్న, హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా **'ది గర్ల్ ఫ్రెండ్'**. ఈ సినిమాను అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్న ఈ చిత్రానికి ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలు. 60 శాతం పూర్తయిన ఈ సినిమా ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్‌లో ఉంది.



'గర్ల్‌ఫ్రెండ్'లో రష్మిక మందన్న



మా టార్గెట్ రీచ్ అయ్యాం

విజయ్ దేవరకొండ హీరోగా నటించిన 'ఫ్యామిలీ స్టార్' సినిమా శుక్రవారం విడుదలై అన్ని చోట్ల నుంచీ సూపర్ హిట్ రెస్పాన్స్ అందుకుంటోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించారు.

నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ,'యూత్‌తోపాటు ఫ్యామిలీ ఆడియెన్స్ ఎక్కువగా థియేటర్స్‌కు వస్తున్నారు. మొత్తంగా మేము టార్గెట్ చేసిన ఫ్యామిలీ ఆడియెన్స్‌కు రీచ్ అయ్యింది' అని తెలిపారు.

'అన్ని వర్గాల ప్రేక్షకులు తమకు సినిమా నచ్చిందంటూ మెసేజ్‌లు పంపిస్తున్నారు. నేను ఏ ఫ్యామిలీ ఎమోషన్స్ అయితే బలంగా నమ్మి కథ రాశానో అవి ఫ్యామిలీ ఆడియెన్స్‌కు బాగా రీచ్ అయ్యాయి. ఇదొక ఆణిముత్యం లాంటి సినిమా. కుటుంబం బాగుండాలని ఓపికగా కష్టపడే ప్రతి ఒక్క ఫ్యామిలీ మెంబర్‌కు అది బ్రదర్ కావొచ్చు, మదర్ కావొచ్చు, ఫాదర్ కావొచ్చు..వారికి అంకితమిస్తూ ఫ్యామిలీ స్టార్ సినిమా రూపొందించాను. చూసిన వాళ్లు మళ్లీ చూడండి. ఇలాంటి మంచి సినిమాను సొసైటీలోకి తీసుకెళ్లాలని కోరుకుంటున్నా' అని దర్శకుడు పరశురామ్ పెట్ల చెప్పారు.

హీరోయిన్ మృణాల్ ఠాకూర్ మాట్లాడుతూ, 'ఆడియెన్స్‌తో కలిసి సినిమా చూశాను. వాళ్ల ఎమోషనల్‌గా ఫీలవుతున్నారు. క్లాప్స్ కొడుతున్నారు, నవ్వుతున్నారు. నేను చేసిన ఇందు, విజయ్ గోవర్ధన్ క్యారెక్టర్స్‌తో పాటు బామ్మ, వదిన, పిల్లల క్యారెక్టర్స్‌ను వారిలోని ఎమోషన్‌ను ఫీలవుతున్నారు' అని తెలిపారు.

స్ఫూర్తిదాయకంగా

అందుకోవా..పాట



రాజా రవీంద్ర ప్రధాన పాత్రలో సాయిజా క్రియేషన్స్ పతాకం పై చల్లపల్లి చలపతిరావు దివ్య ఆశీస్సులతో ఉమాదేవి, శరత్ చంద్ర నిర్మాతలుగా పద్మారావు అబ్బిశెట్టి (అలియాస్ పండు) దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రం 'సారంగదరియా'. ఎం.ఎబెనెజర్ పాల్ సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ సినిమా నుంచి శుక్రవారం మేకర్స్ 'అందుకోవా...' అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. హీరో నవీన్ చంద్ర చేతుల మీదుగా పాట విడుదలైంది. సాంగ్‌ను విడుదల చేసిన ఆయన చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలిపారు. ఈ పాటను లెజెండ్రీ సింగర్ కె.ఎస్.చిత్ర ఆలపించారు. ఇదొక ఇన్‌స్పిరేషనల్ సాంగ్. రాంబాబు గోశాల పాటను రాశారు.

ఈ సందర్భంగా నిర్మాతలు ఉమాదేవి, శరత్ చంద్ర చల్లపల్లి మాట్లాడుతూ, 'చిత్రగారు మా పాటను పాడటం మాకెంతో సంతోషంగా ఉంది. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేస్తాం' అని అన్నారు. 'ఒక మధ్యతరగతి ఫ్యామిలీలో జరిగిన కొన్ని ఘర్షణలతో కథ ఉంటుంది. చక్కటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. లవ్, ఫ్యామిలీ ఎమోషన్స్ ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉంటాయి' అని డైరెక్టర్ పద్మారావు అబ్బిశెట్టి (పండు) చెప్పారు.



'దేవకీ నందన వాసుదేవ'లో అశోక్ గల్లా

అశోక్ గల్లా డబుల్ ధమాకా



అశోక్ గల్లా, శ్రీ గౌరీ ప్రియ

'హీరో' చిత్రం తర్వాత అశోక్ గల్లా ప్రస్తుతం 'గుణ 369' ఫేమ్ అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో 'దేవకీ నందన వాసుదేవ' చిత్రంలో నటిస్తున్నారు. లలితాంబిక ప్రొడక్షన్స్‌లో ప్రొడక్షన్ నెం.1గా ఎన్ఆర్ఐ (ఫిలిం డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. శుక్రవారం అశోక్ గల్లా పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ 'ఏమయ్యిందే..' అంటూ సాగే ఫస్ట్ సింగిల్ ప్రోమోను విడుదల చేశారు.

యువ హీరో అశోక్ గల్లా తన తదుపరి చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో చేయబోతున్నారు. సితార పతాకంపై ప్రొడక్షన్ నెం.27గా ఈ చిత్రం ప్రేమ, హాస్యం మేళవింపుతో ఈ తరం మెచ్చే అందమైన కథతో రాబోతుంది. 'మ్యాడ్' మూవీ ఫేమ్ శ్రీ గౌరీ ప్రియ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తోంది. ఉద్భవ్ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

నవచిత్రం

స్నేహం విలువ చాటే కృష్ణమ్మ



సత్యదేవ్

హీరో సత్యదేవ్ తాజాగా నటిస్తున్న చిత్రం 'కృష్ణమ్మ'. రా అండ్ రస్టిక్ బ్యాక్‌డ్రాప్ యాక్షన్ మూవీగా ఈ మూవీ తెరకెక్కుతోంది. వి.వి.గోపాలకృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. అరుణాచల క్రియేషన్స్ పతాకంపై కొరటాల శివ సమర్పిస్తున్న సినిమా ఇది. కృష్ణ కొమ్మలపాటి నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని మే 3న గ్రాండ్ లెవల్లో రిలీజ్ చేస్తున్నారు.

ఈ సందర్భంగా నిర్మాత కృష్ణ కొమ్మలపాటి మాట్లాడుతూ, 'రా అండ్ రస్టిక్ బ్యాక్‌డ్రాప్ యాక్షన్ మూవీగా తెరకెక్కించిన సినిమా ఇది. టైటిల్ కృష్ణమ్మ అని ఎందుకు పెట్టామో, సినిమా చూసినప్పుడు ప్రతి ఒక్కరికీ అర్థమవుతుంది. నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను సెలక్ట్ చేసుకుంటూ, ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు పొందిన సత్యదేవ్ కచ్చితంగా ఈ సినిమాతో మరో రేంజ్‌కి చేరుకుంటారు. ఇటీవల విడుదల చేసిన టీజర్‌కి, పాటలకి చాలా మంచి స్పందన వస్తోంది. కాలభైరవ తన మ్యూజిక్‌తో మ్యాజిక్ చేస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి వేసవి కానుకగా మే 3న చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని అన్నారు.

'స్నేహానికి ఉన్న విలువను ఈ చిత్రంలో చూపిస్తున్నాం. టైటిల్ సాంగ్‌లోనే హీరోకి, అతని స్నేహితుల మధ్య ఉండే అనుబంధాన్ని చూపించాం. ఇంటెన్స్ థ్రిల్లర్ కథతో ఈ చిత్రం రూపొందుతోంది. సినిమా చాలా బాగా వచ్చింది. ఈ సమ్మర్‌కి ఓ బెస్ట్ సినిమా చూశామనే భావన ప్రేక్షకులకు తప్పక కలుగుతుంది' అని దర్శకుడు వి.వి.గోపాలకృష్ణ చెప్పారు.

ఈ సినిమాలో సత్యదేవ్‌కి జోడీగా అతీరారాజ్ నటించారు. లక్ష్మణ్, కృష్ణ, అర్చన, రఘుకుంచె, నందగోపాల్ కీలక పాత్రల్లో నటించారు.

ఈ చిత్రానికి సమర్పణ - కొరటాల శివ, నిర్మాత - కృష్ణ కొమ్మలపాటి, రచన, దర్శకత్వం - వి.వి.గోపాలకృష్ణ, సంగీతం - కాల భైరవ, సినిమాటోగ్రఫీ - సన్నీ కూరపాటి, ఎడిటర్ - తమ్మిరాజు, ఆర్ట్ - రామ్ కుమార్, పాటలు - అనంత శ్రీరాం, ఫైట్స్ - పృథ్వీ శేఖర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - రవి సూర్నెడ్డి.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.



రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్

- పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి
- మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలి : మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

నవతెలంగాణ-పాపన్నపేట / హైదరాబాద్‌బ్యూరో


కాంగ్రెస్ పార్టీ రైతులను నమ్మించి మోసం చేసిందని, ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం కొత్తపల్లిలో శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. వరి ధాన్యంకు బోనస్ ఇవ్వని కాంగ్రెస్‌ను నిలదీయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల హామీ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని బాండ్ పేపర్ మీద రాసి.. మాట తప్పిన కాంగ్రెస్‌ను బొంద పెట్టాలన్నారు. ఈ ఆరు గ్యారంటీలకు అసెంబ్లీలో చట్టబద్ధత తెస్తామని మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్న రెగోడ్ మండలంలో రైతులకు బ్యాంక్ రుణాలపై అధికారులు నోటీసులిచ్చారని, రూ.2 లక్షల రుణమాఫీ చేయకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడుపాయల అభివృద్ధికి కేసీఆర్ మంజూరు చేసిన రూ.100 కోట్లు రద్దు చేసిన కాంగ్రెస్‌కు పతనం ఖాయమని దుయ్యబట్టారు.

మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మంచి మనసున్న వ్యక్తి అని, ఆయన్ను గెలిపించాలని హరీశ్‌రావు కోరారు. వెంకట్ రామిరెడ్డి రూ.100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేసి అందరికి ఉపయోగకర పనులు చేస్తున్నారని వెల్లడించారు. దుబ్బాక ప్రజలు రఘునందన్‌ను బండకేసి కొట్టారని, బీజేపీ.. మనకు ఒక్క మంచి పనైనా చేసిందా అని ప్రశ్నించారు. అనంతరం బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజాసేవ కోసమే ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచానని, ఆశీర్వదించి అక్కున చేర్చుకోవాలని పార్టీ శ్రేణులను కోరారు. మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి భయపడేది లేదని, ఎన్ని కేసులైనా ఎదుర్కొని పార్టీ కార్యకర్తలను కడుపులో పెట్టి చూసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి శ్రీనివాస్ యాదవ్, నాగేష్ ముదిరాజ్, జిల్లా నాయకులు సోములు, మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కుమ్మరి జగన్నాథం, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ది మోసాల మ్యానిఫెస్టో : రాహుల్‌గాంధీకి బహిరంగలేఖ

మ్యానిఫెస్టో పేరుతో కాంగ్రెస్‌పార్టీ మరోసారి ప్రజల్ని మోసం చేసేందుకు సిద్ధమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారంనాడాయన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ఉద్దేశించి బహిరంగ లేఖ రాసారు. రాష్ట్ర ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ ఇప్పటి వరకు అమలు కాలేదనీ, ఆరు గ్యారెంటీలు పత్తా లేకుండా పోయాయని ఆ లేఖలో ప్రస్తావించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని, వారికే ఎంపీ టికెట్ ఇచ్చి, పార్టీ మారిన వెంటనే పదవి పోయేలా చట్టం తీసుకొస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ హామీల బాధ్యత మాదేనని మీ సోదరి ప్రియాంకగాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే ప్రకటిస్తూ, ట్వీట్లు కూడా చేశారనీ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణస్వీకారంనాడే ఆరు హామీలకు చట్టబద్ధత కల్పించే పత్రంపై మీ సమక్షంలోనే సంతకాలు కూడా చేశారని గుర్తుచేశారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లో 210 మంది రైతులు మరణించారనీ, రుణమాఫీ జరగకపోతే రైతుల ఆత్మహత్యలు మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాష్ట్రంలో రైతుల కష్టాలకు కారకులైన మీరు, మీ పార్టీ తరఫున వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రూ.4 వేల పెన్షన్, నిరుద్యోగ భృతి, ఆటో కార్మికులకు ఆర్థిక సాయం వంటి పలు అంశాలను ఆ లేఖలో ప్రస్తావించారు.



నీటి కొరత లేకుండా చర్యలు

- పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తానియా

నవతెలంగాణ-కొండపాక

వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టినట్టు రాష్ట్ర పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తానియా తెలిపారు. సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి, కొండపాక మండలాల్లోని తాగునీటి లభ్యత కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడకూడదని, రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా తాగునీటి సరఫరా చేయడానికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా సిద్ధంగా ఉందన్నారు. ఇంటెక్ పంపింగ్, వాటర్ గ్రిడ్ ప్లాన్ అన్నీ ఉన్నాయని తెలిపారు. ఇంట్రావిల్లేజ్ స్కీమ్ ద్వారా ఏర్పాటు చేసిన వాటర్ పైప్‌లైన్‌లను ఒక నెల ముందు నుంచే ప్రత్యేక డ్రైవ్ ద్వారా పరిశీలించి అవసరమైన మరమ్మత్తులను చేపట్టినట్టు వెల్లడించారు. వీటితో పాటు ప్రత్యామ్నాయంగా ఆర్‌డబ్ల్యూఎస్ డిపార్ట్‌మెంట్ ద్వారా బోర్లు, చేతిపంపులను రిపేర్ చేయించినట్టు తెలిపారు. తాగునీటి తీవ్రత ఎక్కువగా ఉంటే.. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు కలెక్టర్లను ఆదేశించామన్నారు. జులై వరకు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టినట్టు స్పష్టం చేశారు. కుకునూరుపల్లి మండలంలోని మంగోల్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో ఫిల్టర్ హౌస్, ల్యాబ్, 75 మిలియన్ లీటర్ల క్లియర్ వాటర్ రిజర్వాయర్, కొండపాక హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ను పరిశీలించారు. పరిశీలించిన వారిలో.. ఆర్‌డబ్ల్యూఎస్ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, సీఈ విజయ్ ప్రకాష్, పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ అధికారులు ఉన్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో నల్లగొండ ఖాకీలు

- అదుపులోకి తీసుకున్న హైదరాబాద్ పోలీసులు
- వారికి సహకరించిన మరికొంత మంది..

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ఫోన్ ట్యాపింగ్ కేసులో నల్లగొండ జిల్లా కేంద్రంలో ఇద్దరు కానిస్టేబుల్స్‌ని శుక్రవారం హైదరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరు మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో నాయకుల ఫోన్లను ట్యాప్ చేశారని వారిపై అభియోగం. ఈ కానిస్టేబుళ్లు నల్లగొండ జిల్లా కేంద్రంలో సర్వర్ రూమ్ ఏర్పాటు చేయగా.. అప్పట్లో మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ఓ ఎమ్మెల్యే ఎప్పటికప్పుడూ అబ్జర్వ్ చేసినట్టు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ కేసులో మరి కొంతమంది పోలీసులు వారికి సహకరించినట్టు ఆధారాలు ఉన్నట్టు తెలుస్తోంది. అదుపులోకి తీసుకున్న పోలీసులను హైదరాబాద్‌కు తరలించారు.

నిరాశలో నిరుద్యోగి






- యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తక్కువే
- కేంద్రంలోని మోడీ సర్కారుపై యువత ఆగ్రహం
- లోక్‌సభ ఎన్నికల్లో ఇది కాషాయపార్టీకి పెద్ద దెబ్బే
- విశ్లేషకులు, మేధావుల అంచనా

న్యూఢిల్లీ : మోడీ పదేండ్ల పాలనలో నిరుద్యోగం తీవ్రమైంది. యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. 2014 ఎన్నికలకు ముందు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పన అనే హామీతో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ.. తన ప్రభుత్వంలో దానిని మాత్రం నిలబెట్టుకోలేకపోయాడు. ఈ విషయంలో యువతలో మోడీపై ఇప్పటికీ ఆగ్రహమే ఉన్నది. అయితే, ప్రతి ఎన్నికలకు ముందు హిందూత్వం, జాతీయ భావం, పాక్-చైనా.. ఇలా పలు భావోద్వేగ అంశాలను ముందుకు తీసుకొచ్చి యువతను రెచ్చగొట్టి మోడీ ప్రభుత్వం రాజకీయంగా లబ్ది పొందుతున్నదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

దేశంలో కోట్లాది మంది యువత ఇప్పటికీ తీవ్ర నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నది. చాలా మందికి వారు చదువుకు తగిన ఉద్యోగాలు దక్కటం లేదు. మరికొందరైతే, ఉన్నత విద్యనభ్యసించినా కూడా తక్కువ స్థాయి ప్రభుత్వ ఉద్యోగం కోసం పోటీ పడుతుండటం గమనార్హం. భారత్‌లోని చాలా మంది యువకులు ఇదే పరిస్థితిలో ఉన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతున్నదనీ, ప్రపంచలోనే ఐదో ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టిన ఘనత తమదేనని మోడీ పలు సందర్భాల్లో చెప్తుంటారు. కానీ ప్రతి సంవత్సరం లేబర్ మార్కెట్‌లోకి ప్రవేశించే లక్షల మంది భారతీయ యువకులకు తగినంత ఉద్యోగాలు కల్పించటంలో మాత్రం విఫలమవుతున్నదని విశ్లేషకులు చెప్తున్నారు.

గ్రాడ్యుయేట్లలో నిరుద్యోగం

భారత్‌లోని కాలేజీ గ్రాడ్యుయేట్‌లకు విద్య పూర్తయిన తర్వాత ఉద్యోగాలు లభించటం లేదు. నైపుణ్యాలు, అంచనాల భారీ అసమతుల్యత కూడా ఉన్నదని విశ్లేషకులు చెప్తున్నారు. వ్యవసాయం, నిర్మాణం వంటి రంగాలలో ఉద్యోగాలున్నా.. ఇవి కొత్తగా విద్యావంతులైన శ్రామికశక్తి డిమాండ్‌లకు అనుగుణంగా లేవని అంటున్నారు. ఇన్‌స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్‌మెంట్ (ఐహెచ్‌డీ), ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్‌ఓ) ఇటీవల విడుదల చేసిన ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ 2024 కూడా దేశంలోని ఉపాధి పరిస్థితుల గురించి భయంకరమైన వాస్తవాన్ని వెల్లడించింది. నిరుద్యోగ శ్రామికశక్తిలో భారత యువత దాదాపు 83 శాతం మందిని కలిగి ఉన్నారని వివరించింది. మొత్తం నిరుద్యోగ భారతీయులలో మాధ్యమిక లేదా ఉన్నత విద్య ఉన్న యువకుల వాటా 2000లో 35.2 శాతం నుంచి 2022 నాటికి 65.7 శాతానికి, అంటే దాదాపు రెండింతలు పెరిగిందని నివేదిక పేర్కొన్నది. భారత్‌లో యువత నిరుద్యోగ రేటు ఇప్పుడు ప్రపంచ స్థాయిల కంటే ఎక్కువగా ఉన్నాయని నివేదిక ఎత్తిచూపింది. "భారత ఆర్థిక వ్యవస్థ కొత్త విద్యావంతులైన యువ శ్రామిక శక్తిలో ప్రవేశించిన వారికి వ్యవసాయేతర రంగాలలో తగినంత వేతనంతో కూడిన ఉద్యోగాలను సృష్టించలేకపోయింది. ఇది అధిక, పెరుగుతున్న నిరుద్యోగ రేటును ప్రతిబింబిస్తున్నది" అని ఐఎల్‌ఓ నివేదిక వివరించింది.



ఏప్రిల్ 19 నుంచి ఏడు దశల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు భారత్ సన్నద్ధమవుతున్నది. ఈ తరుణంలో యువత నిరుద్యోగ అంశం మోడీ ప్రభుత్వానికి పెద్ద సమస్యనే తీసుకొస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. "మోడీ పరిపాలన ఆర్థిక వ్యవస్థను తన ప్రచారంలో ప్రధాన అంశంగా మార్చుకుంది. కానీ, యువతకు ఉపాధి కల్పనను మాత్రం ప్రభుత్వం పట్టించుకోలేదు. నిరుద్యోగం అనేది బహుమితీయ సమస్య. వివిధ అంశాలలో విధానపరమైన చర్య అవసరం. ఇది తప్పనిసరిగా ఆర్థిక అంశం. కానీ దీనికి చాలా సామాజిక, రాజకీయ కోణాలు కూడా ఉన్నాయి"అని ఆర్థికవేత్త అరుణ్ కుమార్ తెలిపారు. "గత మూడు దశాబ్దాలుగా విద్యావ్యాప్తితో, భారతీయ శ్రామికశక్తి ఎక్కువ విద్యావంతులు అయినప్పటికీ వారికి ఉద్యోగాలు పెరగలేదు. అందుకే చదువుకున్న యువతకు నిరుద్యోగం పెద్ద సమస్యగా మారింది' అని ఆయన అన్నారు.

ఉద్యోగాల సంక్షోభం ముఖ్యంగా మహిళలను ప్రభావితం చేస్తున్నది. ఐఎల్‌ఓ నివేదిక ప్రకారం చదువుకున్న నిరుద్యోగ యువతలో, పురుషుల కంటే (62.2 శాతం) మహిళలు ఎక్కువ వాటా (76.7 శాతం) కలిగి ఉన్నారు. ప్రపంచంలోనే అత్యల్ప మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్య రేట్లలో భారతదేశం కూడా ఒకటి. ఇది కేవలం 25 శాతమే కావటం గమనార్హం. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ సీనియర్ ఆర్థికవేత్త లేఖా చక్రవర్తి మాట్లాడుతూ.. భారతదేశంలో విద్యావంతులలో ముఖ్యంగా మహిళల్లో నిరుద్యోగం ఒక ముఖ్యమైన సమస్య అని అన్నారు.

> మోడీ పరిపాలనే ఈ సమస్యకు కారణమని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. "మోడీ సర్కారు దయనీయమైన ఉదాసీనతతో మన యువత తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. భారత్‌లో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్నదని పలు నివేదికలు చెప్తున్నాయి" అని ప్రధాన ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు.

బీజేపీ నుంచి ఈ దేశాన్ని కాపాడండి



- ఇప్పటికీ ఆరని మణిపూర్ మంటలు
- గాడి తప్పిన పరిపాలన
- దేశంలో కాంగ్రెస్‌దే అధికారం
- తుక్కుగూడ జనజాతర సభకు తరలిరండి : కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షీ

నవతెలంగాణ-కందుకూరు

దేశాన్ని బీజేపీ నుంచి రక్షించాలంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షీ పిలుపునిచ్చారు. కుల, మతాల మధ్య చిచ్చు రగిలించి ఈ దేశ ప్రజలను విచ్ఛిన్నం చేస్తున్నారని, దానికి ఉదాహరణే మణిపూర్‌లో రేపిన మంటలని, అవి ఇప్పటికీ ఆరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో శనివారం నిర్వహించే జనజాతర సభ ఏర్పాట్లను మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్‌తో కలిసి శుక్రవారం ఆమె పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయవ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు. వ్యవసాయ నల్ల చట్టాలు తీసుకొచ్చి 750 మంది రైతులను పొట్టన పెట్టుకున్నారని విమర్శించారు. దేశంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే, ప్రభుత్వ రంగ సంస్థలను తక్కెడలో పెట్టి అమ్ముతారని ఆరోపించారు. దేశంలో పాలన గడి తప్పిందని, దాన్ని సరైన దారిలో పెట్టాలంటే బీజేపీని అధికారంలోకి రాకుండా ప్రజలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో కచ్చితంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు తుక్కుగూడలో సభ జరుపుకున్నామని, కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు. అదే సెంటిమెంట్‌తో ప్రధానమైన భారీ బహిరంగ సభను మళ్లీ ఇక్కడే ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ హాజరవుతారని అన్నారు. దేశం కోసం, ప్రజల రక్షణ కోసం, న్యాయ వ్యవస్థను కాపాడటం కోసం, దేశ ప్రజల కోసం ఈ సభా స్థలం నుండే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేస్తుందన్నారు. నేడు జరగబోయే జన జాతర బహిరంగ సభకు రాష్ట్ర ప్రజలంతా మద్దతు తెలిపి లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



'పాలేరు'కు తీసుకెళ్తున్నట్టే ఇక్కడా వదలండి..

- తాగునీటి సమస్య పరిష్కరించాలి : ఐలాపురం చెరువులో మహిళలతో కలిసి జూలకంటి నిరసన

నవతెలంగాణ- మిర్యాలగూడ

సాగర్‌నీటితో చెరువులు, కుంటలు నింపి తాగు నీటి సమస్యను పరిష్కరించాలని.. తాగునీటి కోసం నాగార్జున సాగర్ ఎడమ కాల్వ ద్వారా పాలేరు రిజర్వాయర్‌కు తీసుకెళ్తున్నారని.. నల్లగొండ జిల్లాలోనూ తాగునీటి సమస్య పరిష్కారానికి సాగర్ మెయిన్ కెనాల్ ద్వారా నీరు విడుదల చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని ఐలాపురం గ్రామం గిరిజన మహిళలతో కలిసి ఖాళీ బిందెలతో ఎండిపోయిన చెరువులో కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జూలకంటి మాట్లాడుతూ.. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భజలాలు పూర్తిగా ఎండిపోయాయని దాని ఫలితంగా సాగు, తాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని చెప్పారు. ప్రస్తుతం భూగర్భ జలాలు అడుగంటిపోయాయని వాపోయారు. ఐలాపురం గిరిజన ప్రజలు రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి సాగర్ మెయిన్ కెనాల్ ద్వారా తాగునీటిని తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి కోసం నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ద్వారా పాలేరు రిజర్వాయర్‌కు తీసుకెళ్తున్నారని.. జిల్లాలోనూ తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు సాగర్ మెయిన్ కెనాల్ ద్వారా చుట్టుపక్కల చెరువులు, కుంటలు నింపాలని డిమాండ్ చేశారు. ఎడమ కాలువ పరిధిలో ఉన్న లిఫ్టుల ద్వారా చెరువులు, కుంటలకు నీరు మళ్లించినట్టయితే భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. తద్వారా మంచినీటి ఎద్దడిని నివారించొచ్చన్నారు. వెంటనే ప్రభుత్వం, అధికారులు స్పందించి సాగర్ నీటితో చెరువులు, కుంటలు నింపి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వీరెపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవినాయక్, పగిడోజు రామ్మూర్తి, నాగేశ్వర్‌నాయక్, శ్రీనునాయక్, వెంకటేశ్వర్లు, జగన్ నాయక్, బాణావత్ నాగమ్మ, సునీత, లక్ష్మీ, ఈరి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌డ్యామ్ మరమ్మతులకు అనుమతి ఇవ్వండి

సీఆర్‌పీఎఫ్‌కు కేఆర్‌ఎంబీ ఆదేశం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

నాగార్జునసాగర్ డ్యామ్‌కు మరమ్మతులు చేసేందుకు కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్‌ఎంబీ) తెలంగాణ ప్రభుత్వానికి అనుమతి ఇచ్చింది. ఈ మేరకు కేంద్ర రిజర్వు పోలీస్ దళం (సీఆర్‌పీఎఫ్)కు ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో ఆ మేరకు సహకరించాలని సీఆర్‌పీఎఫ్‌కు సూచించింది. సాగర్‌డ్యామ్ 26వ రేడియల్ క్రస్ట్ గేట్ల ఏర్పాటు, ఎరెక్షన్, టెస్టింగ్, కొత్త కంట్రోల్ ప్యానెళ్ల ఏర్పాటు, కేబుల్, ఎలక్ట్రిక్ వస్తువుల సరఫరా తదితర పనుల చేసేందుకు తెలంగాణ ప్రభుత్వ అధికారులను అనుమతించాలని సీఆర్‌పీఎఫ్‌కు చెందిన ఇద్దరు కమాండెంట్లకు కేఆర్‌ఎంబీ ఆదేశాలు ఇచ్చింది.

ఇక అంబేద్కర్ అభయహస్తం

- ఎన్నికల తర్వాత పథకం అమలు
- రూ.12 లక్షల ఆర్థిక సహాయం
- కలెక్టర్లు, ఇన్‌చార్జి మంత్రులకు బాధ్యత
- ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించి అమలు చేసే ఛాన్స్
- 38 వేల మందికి దళిత బంధు ఇచ్చిన గత ప్రభుత్వం

> తెలంగాణ కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల వేళ ప్రకటించిన మ్యానిఫెస్టోలో భాగంగా రెండో డిక్లరేషన్ కింద 'అంబేద్కర్ అభయహస్తం' పేరిట ఎస్సీ, ఎస్టీలకు రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని పీసీసీ ధ్యక్షులు, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో కొన్ని పథకాల్ని అమలు చేశారు. అలాగే దళిత, గిరిజనుల సంక్షేమం కోసం అంబేద్కర్ అభయహస్తం పేరిట కొత్త పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన వెంటనే రాష్ట్రంలో అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని అమలు చేయనున్నట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వం దళితుల్ని ఆకర్షించేందుకు దళిత బంధు పేరిట రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించిన విషయం తెలిసిందే.



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సమగ్ర కుటుంబ సర్వే లెక్కల ప్రకారం రాష్ట్రంలో 63,60,158 మంది ఎస్సీలు, 36,02,288 మంది గిరిజనులున్నారు. రాష్ట్ర జనాభాలో 17.50 శాతం ఎస్సీలు, 9.91 శాతం ఎస్టీలు.. మొత్తం కలిపి 27.41 శాతం ఉన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో దళితులు, గిరిజనుల సంక్షేమం కోసం పెద్దపీట వేసిందని చెప్పాలి. అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం అంబేద్కర్ అభయహస్తం పేరిట ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించింది. అన్ని రకాల కాంట్రాక్టుల్లోనూ ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, పారిశ్రామిక వేత్తలకు ఇచ్చే ప్రోత్సాహకాలను ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకూ వర్తింపచేస్తామని రేవంత్‌రెడ్డి తన రెండో డిక్లరేషన్‌లో ప్రకటించారు.



అంబేద్కర్ అభయహస్తం

దళిత బంధు స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం 'అంబేద్కర్ అభయహస్తం' పథకం పేరును ఎన్నికల ముందే ప్రకటించారు. కాగా, పార్లమెంట్ ఎన్నికలు రావడంతో కొత్త పథకాలకు బ్రేక్ పడింది. కోడ్ ముగిసిన వెంటనే ఎస్సీ, ఎస్టీల కోసం అంబేద్కర్ అభయహస్తం పథకానికి శ్రీకారం చుట్టే అవకాశముంది. ఇప్పటికే పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను రూపొందిస్తున్నారు. పథకాన్ని ఏ విధంగా అమలు చేయాలనే విషయంలోనూ ఒక అంచనాకు వచ్చినట్టు చెబుతున్నారు. కోడ్ ముగియగానే అన్ని పార్టీల ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సలహాలు, సూచనలు తీసుకోనున్నారు. అధికారిక ప్రకటన ఇవ్వడంతో పాటు పూర్తి స్థాయి బడ్జెట్‌ను కూడా కేటాయించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఒక్కో కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సహాయాన్ని.. బ్యాంకు లింకేజీ, ఇతర ష్యూరిటీల్లేకుండా నేరుగా లబ్దిదారునికే అందించే అవకాశముంది. వంద శాతం సబ్సిడీ వర్తిస్తుంది. లబ్దిదారుల ఎంపిక, పథకం అమలు, యూనిట్ల గ్రౌండింగ్‌కు సంబంధించిన మార్గదర్శకాల్ని తయారు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో పథకాన్ని అమలు చేస్తారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రుల్ని సైతం అంబేద్కర్ అభయహస్తం పథకం అమల్లో భాగస్వాముల్ని చేసే అవకాశముందంటున్నారు.

దళిత బంధు లోపాలు పునరావృతం కాకుండా జాగ్రతలు

గత ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పథకంలో దొర్లిన లోపాలు.. పునరావృతం కాకుండా కాంగ్రెస్ జాగ్రత్తలు తీసుకుంటుంది. 2021 ఆగస్టు 16న దళిత బంధు పథకాన్ని ప్రారంభించి తొలి దశలో నియోజక వర్గానికి 100 కుటుంబాలకు దళితబంధు ఇచ్చారు. రెండో దశలో అసెంబ్లీ ఎన్నికల ముందు నియోజకవర్గానికి 1100 మంది చొప్పున లబ్దిదారుల్ని ఎంపిక చేశారు. కోడ్ రావడంలో ఆగిపోయింది. హుజూరాబాద్ ఉప ఎన్నికల వేళ పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని నియోజకవర్గంలోని మొత్తం 20,929 దళిత కుటుంబాలకు దళిత బంధు కింద రూ.10 లక్షల చొప్పున ఇచ్చారు. ఎన్నికల కోసం తప్ప సదుద్దేశంతో పథకాన్ని అమలు చేయలేదన్న అపవాదు వచ్చింది. లబ్దిదారుల ఎంపికలో అధికార పార్టీ ఎమ్మెల్యే ఫైనల్ చేసిన లిస్టులను కలెక్టర్లు ఆమోదించారు. యూనిట్ల ఎంపిక సరిగ్గాలేక మధ్యలోనే ఇచ్చిన యూనిట్లను అమ్ముకున్నారన్న ఫిర్యాదులొచ్చాయి. అనర్హులైన లబ్దిదారులకిచ్చి వారి నుంచి రెండు, మూడు లక్షలు అధికార పార్టీ ఎమ్మెల్యేలు, వాళ్ల అనుచరులు వసూలు చేశారని వార్తలు వచ్చాయి. ఈ విషయాన్ని అప్పటి సీఎం కేసీఆర్ ప్రకటించారు. కొంతమంది ఎమ్మెల్యేలు హెచ్చరించినట్టు మీడియాలో వార్తలూ వచ్చాయి. దాంతో అభయహస్తం పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోంది. ఒక కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సాయం ఇవ్వడం ద్వారా ఉపాధి పొందుతూ మరింత అభివృద్ధి చెందే విధంగా మానిటరింగ్ చేయాలని, భావిస్తోంది. నిరుపేదలకే ప్రాధాన్యత ఇస్తారని అంటున్నారు.

ఎస్సీ, ఎస్టీల్లో ఆశలు

ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా సాంస్కృతికంగా వెనుకబడిన దళిత, గిరిజనుల సంక్షేమానికి పాటు పడతామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అంబేద్కర్ అభయహస్తం అమలు చేయాలని ఎస్సీ, ఎస్టీలు కోరుతున్నారు. ఇందిరాగాంధీ గరీబీ హటావో అన్న నినాదం మొదలు.. ఇప్పటివరకు.. అనేక ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని చెబుతూ వచ్చాయి. కానీ ఇప్పటికీ వారు అభివృద్ధికి నోచుకోలేదు. ప్రయివేటీకరణ ఫలితంగా రిజర్వేషన్లు దెబ్బతిని ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లేకుండా పోయాయి.

బీసీ, మైనార్టీలకేది భరోసా

ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని పెట్టనున్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ, మైనార్టీలకు కూడా అమలు చేసి భరోసా ఇవ్వాలని బీసీ సంఘాలు కోరుతున్నాయి. గత ప్రభుత్వం కూడా ఎన్నికల ముందు దళిత బంధుతో పాటు బీసీ, మైనార్టీలకు కూడా బంధు పథకం కింద లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిచేందుకు లబ్దిదారుల్ని ఎంపిక చేసింది. ఈ ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని బీసీ, మైనార్టీలకు వర్తింప చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్ డిమాండ్ చేశారు.



రంజాన్ మాసం చివరి శుక్రవారం నమాజ్ చేస్తున్న చిన్నారులు

బిజినెస్

ఎనిమిది శాతం వృద్ధి లెక్క మాది కాదు

- స్పష్టం చేసిన ఐఎంఎఫ్
- కృష్ణమూర్తి సుబ్రమణియన్‌కు షాక్

వాషింగ్టన్ : భారత వృద్ధి అంచనాలను అమాంతం పెంచి మోడి ప్రభుత్వానికి స్వామి భక్తిని చాటాలని భావించిన ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణమూర్తి సుబ్రమణియన్‌కు సొంత సంస్థ భారీ షాక్ ఇచ్చింది. భారత్ 8 శాతం వృద్ధి సాధించనుందన్న కృష్ణమూర్తి వ్యాఖ్యలతో తమ ఏజెన్సీకి ఏమాత్రం సంబంధం లేదని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) స్పష్టం చేసింది. ఐఎంఎఫ్ వెలువరించిన అంచనాలకు భిన్నంగా భారత్ 8 శాతం వృద్ధి సాధిస్తుందన్న కృష్ణమూర్తి వ్యాఖ్యలపై మీడియా అడిగిన ప్రశ్నలకు ఐఎంఎఫ్ అధికార ప్రతినిధి జూలీ కొజాక్ ఈమేరకు సమాధానం ఇచ్చారు. అవి ఆయన చేసిన సొంత వ్యాఖ్యలని అన్నారు. భారత వృద్ధి అంచనాలను మరికొన్ని వారాల్లో వెల్లడించనున్నామన్నారు. కృష్ణమూర్తి అంచనాలతో తమకు సంబంధం లేదన్నారు. గత 10 ఏండ్లుగా కేంద్రం అవలంబించిన విధానాలు రెట్టింపు చేసి, సంస్కరణలను వేగవంతం చేస్తే 2047 వరకు భారత్ సగటున ఏడాదికి 8 శాతం వృద్ధిని సాధించగలదని కృష్ణమూర్తి ఇటీవల ఢిల్లీలో పేర్కొన్నారు. మరోవైపు ఈ ఏడాది జనవరిలో భారత వృద్ధి 6.5 శాతంగా ఉండొచ్చని ఐఎంఎఫ్ అంచనా వేసింది. దీనికి భిన్నంగా కృష్ణమూర్తి వ్యాఖ్యానించడం గమనార్హం.

సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ ఎలక్ట్రా ఇవి భాగస్వామ్యం

హైదరాబాద్ : వేగవంతమైన ఛార్జింగ్ ఇంటర్‌అపరబిలిటీ సొల్యూషన్స్ రూపొందించడానికి వినూత్న ఇవి చార్జింగ్ టెక్నాలజీ కోసం ఎలక్ట్రా ఇవితో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ తెలిపింది. ఉమ్మడిగా యాజమాన్యంలో ఇవి చార్జర్ టెక్నాలజీ సహకారం అందించుకోనున్నట్లు పేర్కొంది. సుస్థిరత కోసం దార్శనికతను పంచుకునే ఎలక్ట్రా ఇవి కంపెనీతో భాగస్వామ్యం అయినందుకు సంతోషంగా ఉందని సర్వోటెక్ పవర్ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ అరుణ్ హండా పేర్కొన్నారు. ఉమ్మడి యాజమాన్యంలో ఈ సహకారం అసాధారణమైన సాంకేతిక నైపుణ్యాన్ని, ఆవిష్కరణలకు దోహదం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

మెరికా ఎన్ఎస్ఎస్ స్పేస్ పోటీల్లో గ్లోబల్ లీడర్‌గా నారాయణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అమెరికాకు చెందిన నాసా ప్రోత్సహించిన నేషనల్ స్పేస్ సొసైటీ (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్పేస్ సెటిల్‌మెంట్ పోటీల్లో 34 ప్రాజెక్టులతో గ్లోబల్ లీడర్‌గా నారాయణ విద్యాసంస్థ అవతరించింది. ఈ మేరకు నారాయణ విద్యాసంస్థల గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్లు పి సింధూరనారాయణ, శరణి నారాయణ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సైన్స్ ప్రాజెక్టుల్లో ప్రపంచ నెంబర్‌వన్ స్థానంలో రెండు సెలక్షన్లు నారాయణ విద్యార్థులు దక్కించుకున్నారని తెలిపారు. భారతదేశంలో ఇతర ఏ విద్యాసంస్థ ఇలాంటి అరుదైన రికార్డును సాధించలేదని పేర్కొన్నారు. ప్రపంచ రెండో స్థానంలో ఐదు, మూడో స్థానంలో ఏడు సెలక్షన్లతోపాటు 20 హానరబుల్ బహుమతులను నారాయణ విద్యార్థులు కైవసం చేసుకున్నారని వివరించారు. 34 ప్రాజెక్టుల్లో విజయకేతనం ఎగురవేశారని తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ నారాయణ విద్యార్థుల విజయప్రస్థానం అప్రతిహతంగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. పోటీ పరీక్షల కోసం ప్రత్యేకంగా ప్రోగ్రామ్‌లను అమలు చేస్తున్నామని తెలిపారు. ఇందుకోసం సీవో స్పార్క్, ఒలింపియాడ్, ఈ-టెక్నో, మెడిస్పార్క్ వంటి ప్రోగ్రామ్‌లతో శిక్షణ అందిస్తున్నామని వివరించారు. వాటికోసం అత్యున్నతస్థాయి సమాచారంతో పుస్తకాలను రూపొందించామని పేర్కొన్నారు. నాసా వంటి ప్రతిష్టాత్మక సంస్థ నిర్వహించే పోటీలకు సృజనాత్మకతతో కూడిన నూతన ఆవిష్కరణలను చేయాల్సి ఉంటుందని తెలిపారు. దీనికోసం ఎంతగానో శ్రమించాలని పేర్కొన్నారు. తరగతి గదిలో బోధించేటపుడు విద్యార్థుల్లో ఆసక్తి రేకెత్తించేలా నూతన ఆవిష్కరణలవైపు ప్రేరేపించేలా జాగ్రత్తలు తీసుకుంటామని వివరించారు. సీబీఎస్ఈతో కూడిన ఇంటిగ్రేటెడ్ కరిక్యులమ్‌ను ప్రవేశపెట్టి విద్యనందిస్తున్నామని తెలిపారు.

ఇసి నోటీసుల లీక్‌పై మంత్రి అతిషీ ఆగ్రహం

- ఇ-మెయిల్ రాకమునుపే షేర్ చేసిన బిజెపి
- ఇదేమైనా బిజెపి అనుబంధ సంస్థనా అంటూ



న్యూఢిల్లీ : కేంద్ర ఎన్నికల సంఘం (ఇసి) తనకు జారీ చేసిన షోకాజ్ నోటీసులు మీడియాలో వైరల్ అవ్వడంపై ఢిల్లీ మంత్రి, ఆప్ నేత అతిషి ఘాటుగా స్పందించారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఇసి తనకు ఇ మెయిల్ ద్వారా నోటీసులు పంపడానికి గంట ముందే ఈ నోటీసులను బిజెపి మీడియాలో లీక్ చేసిందని అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం స్వతంత్ర రాజ్యాంగ సంస్థనా లేకపోతే బిజెపి అనుబంధ సంస్థనా అని నిలదీస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి అభ్యంతరకర హోర్డింగులు, పోస్టర్లపై తమ పార్టీ ఇసికి అనేక సార్లు లేఖలు రాసిందని, కానీ బిజెపిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఎన్నికలకు ముందు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసిన, కాంగ్రెస్ పార్టీ ఖాతాలను ఫ్రీజ్ చేసిన జాతీయ దర్యాప్తు సంస్థలకు ఎందుకు నోటీసులు జారీ చేయలేదని ప్రశ్నించారు. ఈ నోటీసులకు తాను సమధానిస్తానని అన్నారు. దేశంలో ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిపించేందుకు ఇసి తటస్థంగా, పక్షపాతరహితంగా ఉండాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్టీలో చేరకుంటే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాడులు తప్పవని, అరెస్టులు కూడా ఉంటాయని బిజెపి నేతలు తమను బెదిరించారని మంగళవారం అతిషి సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై ఇసి నోటీసులు జారీ చేసినట్లు సమాచారం.

కాంగ్రెస్‌లోకి బీజేపీ నేత కూన శ్రీశైలం గౌడ్

- కండువా కప్పిన దీపాదాస్ మున్షీ



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్‌మున్షీ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ఉన్నారు. ఆ తర్వాత గాంధీ గ్లోబల్ ట్రస్టు చైర్మెన్ గున్న రాజేందర్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు.

రాష్ట్రంలో 16 పార్లమెంట్ నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యం

ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



రాష్ట్రంలో 16 పార్లమెంట్ నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా ఎన్ఎస్‌యూఐ పని చేస్తున్నదని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యార్థులు, నిరుద్యోగులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం 30వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తు చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నియోజకవర్గాల టూర్ షెడ్యూల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ తుక్కుగూడలో జరిగే జనజాతర బహిరంగ సభకు విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. నిరుద్యోగుల విజ్ఞప్తిమేరకు మరోసారి టెట్ పరీక్షను నిర్వహిస్తామన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత వచ్చే ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ షాడో సీఎంగా వ్యవహరించారనీ, ఫోన్ ట్యాపింగ్‌కు ఆయనదే పూర్తి బాధ్యత అని అన్నారు. ఐపీఎల్ మ్యాచ్ టికెట్లు బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్న విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళతానని చెప్పారు.

హస్తం మాదిగల నేస్తం

కాంగ్రెస్‌లో చేరిన దండోరా ఉద్యమ కారులు

'హస్తం మాదిగల నేస్తం' అంటూ ఉమ్మడి పది జిల్లాల నుంచి దండోరా



ఉద్యమకారులు కాంగ్రెస్‌లో చేరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సీఎం రేవంత్ నివాసంలో పార్టీ సీనియర్ నేత దేవని సతీష్ మాదిగ, చింత స్వామి ఆధ్వర్యంలో దాదాపు 100 మంది మాదిగ సామాజిక తరగతికి చెందిన నాయకులకు రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి, మల్లు రవి, ఏ చంద్రశేఖర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సీఎం రేవంత్‌తో కలిసి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా సతీష్ మాదిగ, చింత స్వామి మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా మాదిగల మద్దతు కాంగ్రెస్ పార్టీకి కూడగట్టి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తామన్నారు.

ఇజ్రాయిల్, అమెరికాకు ముప్పు తప్పదు

- టెహ్రాన్‌లో భారీ ప్రదర్శనలు



టెహ్రాన్ : సిరియా రాజధాని డమాస్కస్‌లో ఇరాన్ కాన్సులేట్ కార్యాలయంపై దాడికి పాల్పడి సీనియర్ కమాండర్లతో సహా పలువురు సైనిక సలహాదారుల మృతికి కారణమైన ఘటనకు తప్పకుండా ఇజ్రాయిల్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ జనరల్ హుస్సేన్ సలామీ ప్రతిన చేశారు. ఆ దాడిలో మృతి చెందినవారి అంత్యక్రియల సందర్భంగా వేలాదిమంది టెహరాన్ వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. 'ఇజ్రాయిల్‌కు ముప్పు తప్పదు', అమెరికాకు ముప్పు తప్పదు' అని నినాదాలు చేశారు. టెహరాన్‌తో పాటూ పలు నగరాల్లో భారీ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ దాడిలో రివల్యూషనరీ గార్డ్స్‌కి చెందినవారు ఏడుగురితో సహా మొత్తం 13 మంది చనిపోయారు. టెహరాన్‌లో ప్రదర్శకులందరూ టెహరాన్ వర్సిటీ వరకు ప్రదర్శన నిర్వహించారు. అక్కడ సలామీ ప్రసంగించారు. ఇజ్రాయిల్ జరిపిన ఈ దాడికి ప్రతీకారం తీర్చుకోకుండా వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు.

కచ్చితంగా ఈ దాడికి బదులిస్తామన్నారు. నెతన్యాహు ప్రభుత్వం కుప్పకూలడం ఖాయమన్నారు. అమెరికాను ప్రపంచం యావత్తూ ముఖ్యంగా ముస్లిం దేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయన్నారు. 1979 ఇస్లామిక్ రివల్యూషన్ జరిగినప్పటి నుండి రంజాన్ పవిత్ర మాసం చివరి శుక్రవారం నాడు జెరూసలేం డే పేరుతో పాలస్తీనియన్లకు మద్దతుగా ప్రదర్శనలు నిర్వహించడం సాంప్రదాయంగా వస్తోంది. ఈసారి మిలటరీ జనరల్స్ అంత్యక్రియలు కూడా ఇదే రోజుజరగడంతో పాలస్తీనాకు మద్దతుగా బ్రహ్మాండమైన ప్రదర్శనలు జరిగాయి. ఇరాన్ జనరల్స్ మృతదేహాలను తీసుకుని వెళుతున్న ట్రక్కు వెనక వేలాదిగా ఇరానియన్లు ప్రదర్శన నిర్వహించారు.

హేమంత్ సోరెన్‌పై ఇడి చార్జిషీటు

న్యూఢిల్లీ : జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌పై శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) చార్జిషీటు దాఖలు చేసింది. భూకుంభకోణంలో సోరెన్ రూ.600 కోట్ల మేర అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు చార్జిషీటులో పేర్కొంది. ల్యాండ్ మాఫియాలో సోరెన్ భాగమని, మాఫియాలో వచ్చిన అక్రమ ఆదాయాన్ని కలిగివున్నారని ఆరోపించింది. హేమంత్ సోరెన్‌కు చెందిన 8.86 ఎకరాల భూమికి సంబంధించి కీలక సమాచారం కలిగిన 44 పేజీల ఫైల్‌ను విచారణ సమయంలో ప్రతాప్ కార్యాలయంలో గుర్తించామని తెలిపింది. ప్రతాప్ సోరెన్‌ను బాస్ అని పిలిచేవారని చార్జిషీట్ పేర్కొంది.

రాంచీలోని బార్గెన్ ప్రాంతంలో సోరెన్‌కు 8.86 ఎకరకాల అక్రమ భూమి, బిఎండబ్ల్యు కారు ఉన్నాయని వెల్లడించింది. సోరెన్‌తో పాటు రెవెన్యూ అధికారి భాను ప్రతాప్ ప్రసాద్, మరో ఇద్దరు ఉద్యోగులను నిందితులని తెలిపింది. 33 మంది సాక్షుల రికార్డులను సేకరించామని, వేలాది పేజీల పత్రాలను స్వాధీనం చేసుకున్నామని ఇడి చార్జిషీటులో తెలిపింది. హేమంత్ సోరెన్, రాంచీ మాజీ డిసి, ఐఎఎస్ అధికారి చవి రంజన్ సహా 16 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపింది.

బార్, బెంచ్ బంధాన్ని బలోపేతం చేస్తాం

- జస్టిస్ సుజోయ్ పాల్, జస్టిస్ మౌషుమి భట్టాచార్య

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బార్, బెంచ్ బంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రయత్నిస్తామని జస్టిస్ సుజోయ్ పాల్, జస్టిస్ మౌషుమి భట్టాచార్య పేర్కొన్నారు. న్యాయవాదులంతా స్నేహపూర్వకంగా పనిచేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కోల్‌కత్తా హైకోర్ట్ నుంచి ఇద్దరు న్యాయమూర్తులు ఇటీవల బదిలీపై తెలంగాణ హైకోర్ట్‌కు వచ్చి ఇటీవల బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హైకోర్టు బార్ అసోసియేషన్(హెచ్‌సీఏఏ) ఆధ్వర్యంలో శుక్రవారం అభినందన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీఏఏ అధ్యక్షులు అయ్యాడపు రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షురాలు ఏ.దీప్తి, ప్రధాన కార్యదర్శులు ఉప్పల శాంతిభూషణ్, జిల్లెల సంజీవ్, జాయింట్ సెక్రటరీ నవీన్‌కుమార్ వాసిరెడ్డి, ట్రెజరర్ శ్రావ్య అభిలాష్, అడిషనల్ సొలిసిటర్ జనరల్(ఏఎస్‌జీ) నరసింహ శర్మ, డిప్యూటీ సొలిసిటర్ జనరల్(డీఎస్‌జీ) గాడి ప్రవీణ్‌కుమార్, ఏజీ తేరా రజనీకాంత్‌రెడ్డి, జీపీలు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడికి ఊరట

లుక్‌అవుట్ నోటీసులు సస్పెండ్ చేసిన హైకోర్ట్

బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు సాహిల్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ఆయనకు పోలీసులు జారీ చేసిన లుక్‌అవుట్ నోటీసుల(ఎల్‌ఓసీ)ను కోర్టు సస్పెండ్ చేసింది. అయితే ఈ నెల 19లోగా విచారణాధికారి ముందు లొంగిపోవాలని ఆదేశించింది. అప్పటివరకు అతడిపై అరెస్టు సహా ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది గత డిసెంబర్‌లో ప్రగతిభవన్ ఎదురుగా ఉన్న బారికేడ్లను ఢీకొట్టిన కేసులో సాహిల్‌పై పంజాగుట్ట పోలీసులు హిట్ అండ్ రన్ కేసు నమోదు చేశారు. ఏ1గా ఉన్న అతడు అప్పటి నుంచి పరారీలోనే ఉన్నాడు. దుబాయ్ పారిపోయి ఉంటాడనే అనుమానాల నేపథ్యంలో అధికారులు సాహిల్‌పై లుక్‌ఔట్ నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో తనపై అధికారులు జారీ చేసిన ఎల్‌ఓసీని రద్దు చేయాలని కోరుతూ సాహిల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. దీనిపై న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ గురువారం విచారణ చేపట్టారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. ఎల్‌ఓసీని సస్పెండ్ చేస్తూ, విచారణను 19కి వాయిదా వేశారు.

కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా రేపు సామూహిక నిరాహారదీక్ష

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా ఆదివారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద సామూహిక నిరాహారదీక్ష చేపట్టనున్నట్టు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో దీక్షకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ భయానక రాజకీయ అణచివేతలకు తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. దళిత ఉద్యమ నేత, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా ఆయనకు సుధాకర్ నివాళులు అర్పించారు.

నేడు బీజేపీ ఆవిర్భావ దినోత్సవం

- పోలింగ్‌బూత్‌ల వారీగా టిఫిన్ బైఠక్ కార్యక్రమం
- 38 సెంటర్లలో ముఖ్య నేతల హాజరు : జి.ప్రేమేందర్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో పోలింగ్ బూత్‌ల వారీగా కూడళ్లలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం నిర్వహించనున్నామనీ, ప్రతి కార్యకర్త కూడా ఇంటి నుంచి టిఫిన్ బాక్సులు తెచ్చుకుని ఒకే దగ్గర తినాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. టిఫిన్ బైఠక్ కార్యక్రమంలో పార్టీకి చెందిన 38 మంది ముఖ్యులు పలు సెంటర్లలో పాల్గొంటారని తెలిపారు. ఫిర్ ఏక్‌బార్ నరేంద్రమోడీ సర్కార్, ప్రతి బూత్‌లోనూ గతం కంటే అదనంగా 370 ఓట్లు సాధించడం, 50 శాతానికి పైగా ఓటుశాతం బీజేపీకి పడేలా చేయడం లాంటి మూడు కీలక లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామన్నారు. మోడీకి ప్రజల నుంచి అపూర్వ మద్దతు లభిస్తోందన్నారు. భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6న ఆవిర్భవించిందనీ, 44 ఏండ్ల కిందట కొద్దిమందితో ఏర్పడిన పార్టీ ఇప్పుడు ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలున్న స్థాయికి ఎదిగిందని చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ నిట్టనిలువునా మునిగిపోతున్న పార్టీ అనీ, కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఆగ్రహం పెరిగిందని అన్నారు. రాష్ట్రంలో 17 సీట్లే లక్ష్యంగా ప్రజల ముందుకు వెళ్తామని చెప్పారు. రైతులకిచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కాంగ్రెస్ ఆఫీసుల్లో నోట్ల ముద్రణ యంత్రాలు పెడ్తారేమో?

- డిక్లరేషన్లు, గ్యారంటీలతో కాంగ్రెస్ మోసం : కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

డిక్లరేషన్లు, గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తున్నదనీ, వాటి అమలు కోసం ఆ పార్టీ తమ ఆఫీసుల్లో నోట్ల ముద్రణ యంత్రాలు పెడ్తుందేమోనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కిషన్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ..దేశానికి జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమనీ, ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో ప్రజాస్వామ్యం కోసం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. దమ్ము ధైర్యముంటే ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అవి అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ కు లేదని స్పష్టం చేశారు.

ఏ మొహం పెట్టుకొని తుక్కుగూడ సభ : కిషన్‌రెడ్డి

రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సీఎంగా ఉన్నా రాహుల్‌గాంధీ ప్రధాని కాలేడనీ, ఎన్నికల తర్వాత ఆయన అసలు దేశంలో ఉంటాడో..విడిచిపోతాడో తెలియదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. రుణ మాఫీ చేయడానికి డిసెంబర్ 9 ఇంకా రాలేదా? ఏ మొహం పెట్టుకొని రేపు తుక్కు గూడ లో సభ పెట్టుకున్నారు? అని ప్రశ్నించారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి సమక్షంలో ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్ ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అసెంబ్లీ ఎన్నికల ముందు అనేక హామీలిచ్చి కాంగ్రెస్ మోసం చేసిందనీ, ఇప్పుడు మరికొన్ని హామీలిచ్చిందని విమర్శించారు. తెలంగాణలో 17 సీట్లు గెలిచి రాహుల్ ప్రధాని అయితేనే అన్ని గ్యారంటీలు అమలవుతాయని రేవంత్‌రెడ్డి అంటున్నారనీ, ఆయన మాటల్ని చూస్తుంటే కాంగ్రెస్ గ్యారంటీ లు అమలు కావని అర్థం అవుమవుతున్నదని దెప్పిపొడిచారు. ఓ పక్క పంటలు ఎండిపోతుంటే బహిరంగ సభలు పెట్టుకుంటారా? అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ దేశ వ్యాప్తంగా 40సీట్లు కూడా గెలవదన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్నాటకలో 90 శాతం సీట్లను, హిమాచల్ ప్రదేశ్‌లో నాలుగింటికి నాలుగు సీట్లను తాము గెలుస్తామని నొక్కి చెప్పారు.

ఒడిశా పాఠశాలల్లోనూ వాటర్ బెల్

భువనేశ్వర్ : కేరళ, ఆంధ్రప్రదేశ్ తరహాలోనే ఒడిశా ప్రభుత్వం కూడా పాఠశాలల్లో 'వాటర్ బెల్' ను మోగించాలని నిర్ణయించింది. ఎండ తీవ్రత అధికమవుతోన్న వేళ విద్యార్థులు, ఉపాధ్యాయులకు నీళ్లు తాగేందుకు బ్రేక్ ఇవ్వాలని ఆ రాష్ట్ర విద్యాశాఖ నిర్ణయించింది. ఇప్పటికే జిల్లా స్థాయి అధికారులకు విద్యాశాఖ కమిషనర్, కార్యదర్శి అశ్వతి ఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. గత బుధవారం ఇచ్చిన ఈ ఆదేశాల ప్రకారం పాఠశాల సమయంలో మూడు సార్లు 'వాటర్ బెల్స్' మోగించాలని, విద్యార్థులు, ఉపాధ్యాయులను నీరు తాగాలని సూచించారు. ప్రతి రోజూ ఉదయం 8.30, 10, 11 గంటలకు 'వాటర్ బెల్'ను మోగిస్తారు. ఎండ తీవ్రత పెరుగుతోన్న క్రమంలో ... విద్యార్థులకు నీటి సౌకర్యం కల్పించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. ఒడిశాలో ఏప్రిల్ 2 నుంచి ఒక్క పూట బడులు కొనసాగుతున్నాయి.

సహాయం కోసం గాజా సరిహద్దు క్రాసింగ్‌ను తిరిగి తెరవనున్న ఇజ్రాయెల్

జెరూసలెం : అక్టోబరు 7 హమాస్ దాడి తర్వాత మూసివేయబడిన ఎరెజ్ చెక్‌పాయింట్ ద్వారా ఉత్తర గాజాలోకి మానవతా సహాయ డెలివరీలను అనుమతించడానికి ఇజ్రాయెల్ అంగీకరించింది. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ సహాయక సిబ్బందిని చంపడంపై అంతర్జాతీయ సమాజం ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో, పాలస్తీనా ఎన్‌క్లేవ్ గాజాలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఉన్నాయని ఐక్యరాజ్య సమితి ప్రకటించిన నేపథ్యంలో ఇజ్రాయిల్ ఈ నిర్ణయం తీసుకుంది. " పోర్ట్ ఆఫ్ అష్దోద్, ఎరెజ్ చెక్‌పాయింట్ ద్వారా మానవతా సహాయాన్ని తాత్కాలికంగా పంపిణీ చేయడానికి ఇజ్రాయెల్ అనుమతిస్తుంది" అని ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం శుక్రవారం తెల్లవారుజామున తెలిపింది. "ఈ పెరిగిన సహాయం మానవతా సంక్షోభాన్ని నివారిస్తుందని, పోరాటం కొనసాగింపుకు, యుద్ధ లక్ష్యాలను సాధించడానికి ఇది అవసరమని" అని నెతన్యాహు కార్యాలయం తెలిపింది. దాదాపు ఆరు నెలల క్రితం ఇజ్రాయెల్ గాజాపై పూర్తి దిగ్బంధనాన్ని ప్రకటించినప్పుడు ఎరెజ్ క్రాసింగ్ను మూసివేశారు.

అప్పటి నుండి గాజాకు దక్షిణ భాగంలో ఈజిప్ట్ సరిహద్దులో రద్దీగా ఉండే రఫా చెక్‌పాయింట్ ద్వారా సహాయం అందించబడుతోంది. అప్పుడప్పుడు విమానాలు సహాయక సామాగ్రిని ఎయిర్‌డ్రాప్ చేస్తున్నాయి. 11 లక్షల మంది



అంటే గాజా జనాభాలో సగం మంది ఆహారం కొరతను అనుభవిస్తున్నారని గత నెలలో ఐక్యరాజ్య సమితి హెచ్చరించిన తరువాత వస్తున్న సహాయం అవసరమైన దానిలో నామ మాత్రంగానే ఉందని సహాయక బృందాలు చెబుతున్నాయి. మూడు దశల డ్రోన్ స్ట్రైక్‌లో రిలీఫ్ గ్రూప్ వరల్డ్ సెంట్రల్ కిచెన్ కు చెందిన ఏడుగురు విదేశీ వాలంటీర్లను ఇజ్రాయిలీ సైన్యం చంపిన తర్వాత ఇజ్రాయెల్‌పై అంతర్జాతీయంగా ఒత్తిడి పెరిగింది. హత్యలు "తప్పుగా గుర్తించడం" యొక్క ఫలితమని పేర్కొంటూ, సంఘటనపై దర్యాప్తు చేస్తామని ఇజ్రాయెల్ మిలిటరీ హామీ ఇచ్చింది.

"పౌరుల భద్రతకు, మానవతా సంక్షోభ నివారణకు, సహాయక కార్మికుల భద్రతకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడానికి కావలసిన నిర్దిష్ట చర్యలను ఇజ్రాయెల్ అమలు చేయాలని" అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ గురువారంనాడు నెతన్యాహు ని డిమాండ్ చేసినట్టు వైట్ హౌస్ ప్రకటించింది.

హమాస్ యోధులను నిర్మూలించాల్సిన అవసరం ఉందనే పేరుతో రఫా నగరంపై దాడులు చేసే ప్రణాళికలను ఆపాలని చేస్తున్న పిలుపులను నెతన్యాహు తిరస్కరించాడు. దేశం యొక్క "అస్తిత్వం ప్రమాదంలో ఉంది" కాబట్టి ఇజ్రాయిలీ సైన్యానికి రఫాలోకి వెళ్లడం తప్ప "వేరే మార్గం లేదు" అని గత వారం జెరూసలేంలో జరిగిన ఒక కార్యక్రమంలో నెతన్యాహు మాట్లాడినట్టు సిఎన్ఎన్ పేర్కొంది. అక్టోబరు 7న ఇజ్రాయెల్ నగరాలపై పాలస్తీనియన్ మిలిటెంట్లు ఆకస్మిక దాడి చేసి దాదాపు 1,100 మందిని చంపి, 200 మందికి పైగా ఇజ్రాయిలీలను బందీలుగా పట్టుకున్న తర్వాత ఇజ్రాయెల్ హమాస్‌పై యుద్ధం ప్రకటించింది. స్థానిక అధికారుల ప్రకారం, గాజాలో ఇజ్రాయెల్ సైన్యం చేసిన దాడులలో ఇప్పటికే 35,000 మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారు.

ప్రపంచాన్ని మూడవ ప్రపంచ యుద్ధంవైపు నెడుతున్న అమెరికా

అమెరికన్ కాంగ్రెస్ మహిళా ప్రతినిధి

మాస్కో : ఉక్రెయిన్ కు వెన్నుదన్నుగావుండి రష్యాపై ప్రాక్సీ యుద్ధం చేయడం ద్వారా మూడవ ప్రపంచ యుద్ధానికి దారితీసే ప్రపంచ సంఘర్షణను అమెరికా ప్రేరేపిస్తోందని రిపబ్లికన్ కాంగ్రెస్ మహిళ మార్జోరీ టేలర్ గ్రీన్ హెచ్చరించింది. "విదేశీ యుద్ధానికి నిధులు సమకూర్చడం" అమెరికా జాతీయ భద్రతకు సంబంధించిన విషయం కాదని, 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి వాషింగ్టన్ ఉక్రెయిన్‌కు 113 బిలియన్ డాలర్ల విలువైన వివిధ రకాల సహాయాన్ని అందించిందని జార్జియాకు ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రీన్ గురువారం జర్నలిస్ట్ టక్కర్ కార్ల్‌సన్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పింది."నాటో కూటమిలో సభ్యత్వంలేని ఉక్రెయిన్‌లో రష్యాతో ప్రాక్సీ యుద్ధం చేయడం అమెరికా జాతీయ భద్రతా ప్రయోజనాలను రక్షించడం కాదు, అది యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాను రక్షించకపోగా, వాస్తవానికి మమ్మల్ని మూడవ ప్రపంచ యుద్ధానికి మరింతగా చేరువ చేస్తుంది" అని గ్రీన్ నొక్కిచెప్పింది.



కాంగ్రెస్‌లో నిలిచిపోయిన 60 బిలియన్ల సహాయ ప్యాకేజీ ఆమోదాన్ని వేగవంతం చేయాలని ఉక్రెయిన్ అమెరికాను కోరుతోంది. అయితే అమెరికాకు విపరీతమైన ఋణ భారం ఉంది. అమెరికా జాతీయ రుణం డిసెంబరులో $ 34 ట్రిలియన్లకు చేరుకుంది. వచ్చే పదేళ్లలో వడ్డీ ఖర్చులకే $12 ట్రిలియన్లకు పైగా ఖర్చు చేయబడుతుందని ఫిబ్రవరిలో కాంగ్రెస్ బడ్జెట్ కార్యాలయం (CBO) అంచనా వేసింది.

అమెరికన్ ఇంటెలిజెన్స్ సిబ్బంది ఉక్రెయిన్ సైన్యాన్ని గైడ్ చేస్తున్నారని గ్రీన్ అన్నది. "ప్రతిరోజూ ఒక యుద్ధానికి నిధులు ఇవ్వడం, దాని కోసం చెల్లించడం, దానిని కొనసాగించడం, సలహా ఇవ్వడం ... అణ్వాయుధ రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్‌లో సిఐఏ యుద్ధాన్ని నడపటం అమెరికాను మూడవ ప్రపంచ యుద్ధానికి చేరువ చేయటంతప్ప మరొకటి కాదని అమెరికన్ కాంగ్రెస్ లోని ప్రతినిధుల సభకు రెండవసారి ఎన్నికైన మార్జోరీ టేలర్ గ్రీన్ హెచ్చరించింది.